ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
హైదరాబాద్ fb.com/vaartha
PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
3-5-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 92 పేజీలు : 10+4 వెల : 6.50

నేడు ఢిల్లీ వెళ్లనున్న సిఎం కెసిఆర్ 2లో
షెడ్యూల్ మేరకే తెలంగాణ ఎన్నికలు 7లో



## రాహుల్‌కు గుజరాత్ హైకోర్టు షాక్

### పరువునష్టం కేసులో తాత్కాలిక స్టేకు తిరస్కృతి

**న్యూఢిల్లీ, మే 2:** రాహుల్‌గాంధీకి క్రిమినల్ పరువునష్టంకేసులో గుజరాత్ హైకోర్టు షాక్ ఇచ్చింది. మోడీ ఇంటిపేరుతో చేసిన వ్యాఖ్యలపై నమోదయిన పరువునష్టంకేసులో రెండేళ్ల జైలుశిక్ష తీర్పుపై స్టేవిధించాలని కోరుతూ దాఖలుచేసిన పిటిషన్‌ను విచారించిన హైకోర్టు తాత్కాలిక స్టే ఇచ్చేందుకు నిరాకరించింది. సూరత్‌లోని దిగువకోర్టు రాహుల్‌పై పూర్ణేష్‌మోడీ ≫2



## ఎన్‌సిపి అధ్యక్ష పదవికి పవార్ గుడ్‌బై

### కార్యకర్తల ఒత్తిడితో పునఃపరిశీలనకు ఓకే

**ముంబయి, మే 2:** ఎన్‌సిపి అధ్యక్ష పదవికి శరద్ పవార్ రాజీనామా చేశారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. తాను పార్టీ అధ్యక్ష పదవి నుంచి వైదొలగాలని నిర్ణయించుకున్నానని పవార్ స్పష్టం చేశారు. దాంతో, ఆ పార్టీ కార్యకర్తలు పవార్‌కు మద్దతుగా పెద్దపెట్టున నినాదాలు చేశారు. పవార్ రాజీనామా పట్ల ఎన్‌సిపి కార్యకర్తల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. ≫2




మంగళవారం హైదరాబాద్‌లో అధికారులతో సమీక్ష చేస్తున్న ఉన్నతవిద్యామండలి చైర్మన్

## అదనంగా 29 పరీక్ష కేంద్రాలు

### ఎంసెట్ పరీక్షలపై ఉన్నతవిద్యా మండలి చైర్మన్ లింబాద్రి వివరణ

### 10 నుంచి నిర్వహణ.. జూన్ దాకా వివిధ ప్రవేశ పరీక్షలు

**హైదరాబాద్, మే 2, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ఉన్నత విద్యలో ప్రవేశాల కోసం నిర్వహించే కామన్ ఎంట్రన్స్ పరీక్షలను మే 10 నుంచి జూన్ 1 వరకు నిర్వహించనున్నట్టు తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి తెలిపారు. అందులో భాగంగా ఎక్కువ మంది విద్యార్థులు రాసే ఎంసెట్‌కు సంబంధించి గత ఏడాది కంటే ఈ ఏడాది ఎక్కువ మంది దరఖాస్తు చేసిన నేపథ్యంలో అదనంగా 29 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఒక్క నిమిషం లేటైనా పరీక్షా కేంద్రంలోనికి అనుమతించబోమని స్పష్టం చేశారు. పరీక్షను ఉదయం సెషన్ 9 గంటల నుంచి 12 గంటల వరకు.. మధ్యాహ్నం సెషన్‌ను 3గంటల నుంచి 6గంటల వరకు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ ≫2

# ఒక్క గింజనూ వదలం

### తడిసిన ధాన్యాన్ని సైతం అదే ధరతో కొంటాం

### ఆందోళన వద్దని రైతన్నలకు భరోసా

### ఇక వరికోతలు మార్చిలోగా చేసుకోండి

### అలసత్వం వహించే అధికారులపై చర్యలు

### వరిధాన్యం కొనుగోళ్లు, అకాల వర్షాలపై సిఎం కెసిఆర్ సమీక్ష



మంగళవారం కొత్త సచివాలయంలో ధాన్యం కొనుగోళ్లు, అకాల వర్షాలపై సమీక్ష చేస్తున్న సిఎం కెసిఆర్. చిత్రంలో మంత్రులు, అధికారులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మే2:** అకాలంగా కురుస్తున్న వర్షాల వల్ల చేతికొచ్చిన వరిపంట తడిసిపోతున్న నేపథ్యంలో రైతన్నలు ఎటువంటి ఆందోళన చెందవద్దని,తడిసిన ధాన్యాన్ని కూడా గింజలేకుంటా సేకరిస్తామని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు రైతు కుటుంబాలకు భరోసానిచ్చారు. మామూలు వరిధాన్యానికి చెల్లించిన ధరనే తడిసిన ధాన్యానికి కూడా రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తుందని సిఎం స్పష్టం చేశారు. వ్యవసాయాన్ని కాపాడుతూ రైతుల కష్టాల్లో భాగస్వామ్యం పంచుకోవడమే తెలంగాణ ప్రభుత్వలక్ష్యమని సిఎం కెసిఆర్ పునరుద్ఘాటించారు. గతానికి భిన్నంగా ఆకాల వానలు ఎడతెరిపి లేకుండా కురుస్తున్న నేపథ్యంలో భవిష్యత్తులో యాసంగి వరి కోతలు మార్చి నెలలోపే జరిగే విధంగా ఎటువంటి విధానాలను అవలంబించాలో అధ్యయనం చేయాలని, ఈ దిశగా రాష్ట్ర రైతాంగాన్ని చైతన్యం చేసేందుకు తగిన చర్యలు చేపట్టాలని సిఎం కెసిఆర్ వ్యవసాయ శాఖను ఆదేశించారు. కాగా, అకాల వర్షాలు కొనసాగుతున్న నేపథ్యంలో వరికోతలను మరో మూడు, నాలుగు రోజులు వాయిదా వేసుకోవడం మంచిదని రైతులకు సిఎం కెసిఆర్ సూచించారు. మంగళవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో.. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో యాసంగి వరి ధాన్యం కొనుగోళ్లు జరుగుతున్న తీరు ఎడతెరిపి లేకుండా కురుస్తున్న అకాల వర్షాల నేపథ్యంలో తడిసిన వరిధాన్యం సేకరణ, భవిష్యత్తులో యాసంగి వరి ముందస్తుగా కోతలకు వచ్చేలా చర్యలు, ఇందుకు వ్యవసాయ శాఖ అనుసరించాల్సిన కార్యాచరణ తదితర అంశాలపై సిఎం కెసిఆర్ ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎం కెసిఆర్ మాట్లాడుతూ.. 'తెలంగాణవ్యవసాయ అభివృద్ధికి,రైతు కుటుంబాల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం అనుసరిస్తున్న ≫7



### 8 సహకార బ్యాంకుల లైసెన్స్ రద్దు

**హైదరాబాద్, మే 2, ప్రభాతవార్త:** పనితీరు బాగాలేని, మూలధనం తక్కువగా ఉన్న బ్యాంకులపై రిజర్వ్ బ్యాంక్ కొరడా ఝుళిపిస్తోంది. నిబంధనలు, మార్గదర్శకాలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న సహకార బ్యాంకుల లైసెన్సును పూర్తిగా రద్దు చేయడం లేదా కఠిన ఆంక్షలు విధిస్తోంది. ఈ విధంగానే ప్రస్తుత 2023 ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకూ 8 సహకార బ్యాంకుల లైసెన్స్‌లను రద్దు చేసింది. రిజర్వు బ్యాంకు లైసెన్సులు రద్దు చేసిన వాటిల్లో దక్కన్ అర్బన్ కో ఆపరేటివ్ బ్యాంక్, మిలాత్ కో ఆపరేటివ్ బ్యాంక్, ముధోల్ కో ఆపరేటివ్ బ్యాంక్, సేవా వికాస్ కో ఆపరేటివ్ బ్యాంక్, శ్రీ ఆనంద్ కో ఆపరేటివ్ బ్యాంక్ ఉన్నాయి. వీటితో పాటు, ఈ జాబితాలో రూపీ కో ఆపరేటివ్ బ్యాంక్, బాబాజీ దాతే మహిళా అర్బన్ బ్యాంక్, లక్ష్మీ కో ఆపరేటివ్ బ్యాంక్ కూడా ఉన్నాయి. కాగా సహకార బ్యాంకుల పనితీరు, మూలధనం, ఆర్థిక ≫2

## భయపడొద్దు.. అండగా ఉంటాం

### అకాల వర్షాలతో నష్టపోయిన రైతులకు మంత్రి హామీ

### సిరిసిల్ల జిల్లాలో భారీగా పంట నష్టం: మున్సిపల్ మంత్రి కెటిఆర్



మంగళవారం సిరిసిల్ల జిల్లాతో తడిసిన ధాన్యాన్ని పరిశీలిస్తున్న మంత్రి కెటిఆర్

**సిరిసిల్ల బ్యూరో, మే 2, ప్రభాతవార్త:** రైతులు ఎవరు కూడ అధైర్యపడొద్దని...రైతుకు భరోసానిచ్చే రైతు ప్రభుత్వం కెసిఆర్‌దని.. రాష్ట్రంలోని రైతులందరికి ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర మున్సిపల్, ఐటి మంత్రి కల్వకుంట్ల తారకరామ రావు తెలిపారు. మంగళవారం రాజన్న సిరిసిల్ల జిల్లాలో వడగండ్ల వర్షంతో నష్టపోయిన రైతులను మంత్రి కెటిఆర్ పరామర్శించారు. రైతులతో మాట్లాడుతూ కెసిఆర్ మీకు అండగా ఉంటారని భరోసా ఇచ్చారు. అనంతరం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర సచివాలయం ప్రారంబోత్సవం రోజున కెసిఆర్ పేదలు, రైతులు, కార్మికులకు సంబందించిన ప్రయోజనాలపై నిర్ణయాలు తీసుకోవడం జరిగిందన్నారు. ఇటీవల రాష్ట్రంలోని రైతులు అకాల వర్షాలు, వడగండ్ల వానలతో నష్టం జరిగినపుడు ముఖ్యమంత్రి కెసిఆర్ ఐదు జిల్లాల్లో తిరిగి రైతులకు ఒక భరోసా కల్పించారని గుర్తు చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లాతో పాటు ఇతర జిల్లాలో కూడ పంటలు చేతికొచ్చే సమయంలో రైతుల నోట్లో మట్టికొట్టినట్లు వడగండ్ల వర్షంతో 33 శాతం కంటే ఎక్కువగా దాన్యం రాలిపోయిందన్నారు. రాష్ట్రంలో నీటి వనరులు పుష్కలంగా ఉండడంతో ఒక గుంట భూమి కూడ పడావు లేకుండ సాగు చేశారని మంత్రి తెలిపారు. దీంతో ఇబ్బడి ముబ్బడిగా వచ్చిన దాన్యం పోసుకోవడానికి జాగ లేకపోవడంతో రోడ్లపై కుప్పలుగా ఆరబోస్తున్నారని తెలిపారు. ముస్తాబాద్ మండలంలో ఒకరైతు 4 పుట్ల దాన్యాన్ని రోడ్డుపై ఆరబోయగా వర్షానికి దాన్యం మొత్తం కొట్టుకుపోయిందన్నారు. బిఆర్‌ఎస్ అంటేనే బారత రాష్ట్ర సమితి అని రైతుకు ఒక భరోసా నిచ్చే పార్టీఅని కెసిఆర్ స్వయంగా రైతు కావడంతో గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న రైతుల సమస్యలు తెలుసునని మంత్రి పెర్కొన్నారు. రైతులకు రైతుబందు, రైతుభీమా, ఉచిత కరంట్, జలవనరుల పెంపు జరిగాయంటే కెసిఆర్ సంకల్పమన్నారు. రైతుబందు కోసం 65 వేల కోట్లు, 40 లక్షల మందికి రైతుభీమా ఇచ్చిన కెసిఆర్ తప్పకుండ రైతులకు అండగా ఉంటారని ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఇటీవల ప్రకటించిన విదంగానే తక్షణ సాయం కింద నష్టపోయిన రైతులకు ఎకరానికి 10 వేల చొప్పున పరిహారం చెల్లిస్తామని తెలిపారు. వడగండ్ల వానకు రంగు మారిన, తడిసిన దాన్యాన్ని కొనుగోలు చేస్తామని తెలిపారు. పౌర సరఫరాల ≫2

## నన్ను ఆహ్వానించలేదు

### కొత్త సచివాలయ ప్రారంభోత్సవంపై గవర్నర్ తమిళిసై అసంతృప్తి



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మే2:** డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ సెక్రటేరియట్ భవనం ప్రారంభోత్సవానికి గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ హాజరుకాకపోవడంపై పలు ఊహాగానాలు మొదలయ్యాయి. నూతన సచివాలయ భవన ప్రారంభోత్సవానికి గవర్నర్‌కు ప్రభుత్వం నుంచి ఆహ్వానం అందిందని, ఆహ్వానం అందించినప్పటికీ గవర్నర్ హాజరు కాలేదన్న నిరాధారమైన తప్పుడు ఆరోపణలను రాజ్‌భవన్ తీవ్రంగా ఖండించింది. రాష్ట్రంలో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలకు గవర్నర్ తమిళిసైకి ఆహ్వానం రాలేదని రాజ్‌భవన్ పేర్కొంది. తాజాగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన నూతన సచివాలయానికి గవర్నర్‌కు పిలుపు రాలేదని రాజ్‌భవన్ వెల్లడించింది.కొత్త సచివాలయ భవన ప్రారంభోత్సవానికి గవర్నర్ తమిళిసైను ఆహ్వానిస్తూ ఎలాంటి ఆహ్వానం పంపలేదని రాజ్‌భవన్ కార్యాలయం మంగళవారం ఓ ప్రకటనలో స్పష్టం చేసింది. సచివాలయ ప్రారంభోత్సవానికి ఆహ్వానించినప్పటికీ గవర్నర్ రాలేదన్న ఆరోపణలను రాజ్‌భవన్ తోసిపుచ్చింది. గవర్నర్‌కు ఆహ్వానం పంపామని చెప్పడం తప్పని, గవర్నర్‌పై చేసిన ఆరోపణలు సత్యదూరం,ఆధార రహితమని పేర్కొంది. కేవలం ఆహ్వానం లేనందు వల్లే సచివాలయ ప్రారంభానికి గవర్నర్ రాలేదని, ఇదే కచ్చితమైన కారణమని రాజ్‌భవన్ తెలిపింది. ఇలానే గతంలో మరో ఘటన జరిగింది. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ లాంటి మహోన్నత వ్యక్తి విగ్రహావిష్కరణకు... రాష్ట్ర గవర్నర్‌గా తనకు ఆహ్వానం ఇవ్వలేకపోవడం ఆశ్చర్యంగా ఉందని గవర్నర్ తమిళిసై సౌందర రాజన్ అన్నారు. విగ్రహావిష్కరణకు తనకు ఎలాంటి ఆహ్వానం అందలేదని పేర్కొన్నారు. ఒకవేళ రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఆహ్వానం వచ్చి ఉంటే కచ్చితంగా వెళ్లే ఆలోచనతో ఉన్నానని గవర్నర్ స్పష్టం చేశారు. ఆహ్వానం రానందున రాజ్‌భవన్‌లోనే అంబేడ్కర్‌కు నివాళులు అర్పించాల్సి వచ్చిందన్నారు.



### ఇక నిమ్స్‌కు కొత్త రూపు

### 2000 పడకల నూతన భవనానికి త్వరలో శంకుస్థాపన: మంత్రి హరీష్

**హైదరాబాద్, మే 2, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ప్రతిష్టాత్మకమైన నిమ్స్ ఆసుపత్రి విస్తరణలో భాగంగా నిర్మించబోతున్న 2000 పడకల నూతన భవన నిర్మాణానికి ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావు చేతుల మీదుగా త్వరలో భూమిపూజ నిర్వహించబోతున్నట్టు వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు అధికారులకు తెలిపారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను త్వరగా పూర్తి చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. నూతనంగా ప్రారంభించబడిన బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో మంత్రి మొదటిసారి మంగళవారం వైద్య, ఆరోగ్య శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ≫2

## మేం వస్తే 2 వేలు పెంచుతాం

### పారిశుద్ధ్య కార్మికులకు బండి సంజయ్ హామీ

### శానిటేషన్ సిబ్బందికి సర్కార్ ఇచ్చే గౌరవం అంతేనా? అని ప్రశ్న

### ఆరోగ్య భద్రతనూ కల్పిస్తామన్న బిజెపి రాష్ట్రచీఫ్



**హైదరాబాద్, మే 2 ప్రభాతవార్త:** స్వచ్ఛ్ భారత్ మిషన్‌లో భాగంగా కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న శానిటేషన్, స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డులు తెలంగాణకు అధికంగా రావడానికి ప్రధాన కారణం పారిశుధ్య కార్మికులే ప్రధాన కారణం అని బిజెపి రాష్ట్రఅధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ అన్నారు. ఈ మేరకు మంగళవారం ఒకప్రకటన విడుదల చేశారు. గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలు, నగర పాలక సంస్థల్లో పారిశుధ్య కార్మికుల పని వెలకట్టలేనిది, ఆరోగ్యాన్ని, వయస్సును పట్టించుకోకుండా రాష్ట్రాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు అహర్నిషలు పనిచేస్తున్నారన్నారు. కరోనా కాలంలో ప్రతి ఒక్కరు ఇంటికే పరిమితమై, పారిశుధ్య కార్మికులు మాత్రం ప్రాణాలను పణంగా పెట్టి పనిచేశారన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో వారి పాత్ర మరువలేనిదన్నారు. పారిశుధ్య కార్మికుల్లో అత్యధిక శాతం దళిత, గిరిజన వెనుకబడిన వర్గాలే ఉన్నారన్నారు. అత్యంత పేదరికంలో ఉన్న వీరికి రాష్ట్ర ప్రభుత్వం వేతనం వెయ్యి రూపాయలు పెంచడం ఏమాత్రం సరికాదన్నారు. ఇది కంటి తుడుపు చర్య మాత్రమే అన్నారు. కెసిఆర్ పాలనలో పారిశుధ్య కార్మికులకు సక్రమంగా వేతనాలు చెల్లించడం లేదని, ఉద్యోగ భద్రత ఊసేలేదన్నారు. వారికి అనారోగ్య తలెత్తితే పట్టించుకునే యాంత్రాంగం లేదన్నారు. ఇలాంటి వారిపట్ల కెసిఆర్ ప్రభుత్వం శ్రద్ధ చూపకపోగా, ఎన్నికలొస్తున్నాయని వెయ్యి రూపాయలు పెంచి ప్రేమను ఒలకబోస్తుందన్నారు. పారిశుధ్య కార్మికులెవరూ బాధపడవద్దని, ఆరు నెలలు ఓపిక పట్టండి, రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన వెంటనే పారిశుధ్య కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పిస్తాం, అదనంగా మరో రెండువేల రూపాయల వేతనం పెంచుతామని, దసరా, ఉగాది పర్వదినాల సమయంలో ప్రత్యేక బోనస్ అందిస్తామన్నారు.

తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇంటర్మీడియట్ పరీక్షల్లో భాగంగా మంగళవారం తెలుగు మీడియం విద్యార్థులకు ఎకనామిక్స్ ప్రశ్నాపత్రాన్ని ఇంగ్లీషు మీడియంలో అందజేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఓపెన్ సొసైటీ ద్వారా పరీక్షలు నిర్వహించే విద్యార్థులంతా కూలినాలి చేసుకునే వారు అన్నారు. ≫2




### లిక్కర్‌స్కాంలో ఎంపీలు రాఘవ్‌ఛద్దా, సంజయ్‌సింగ్ పేర్లు

### అనుబంధ ఛార్జిషీటు దాఖలుచేసిన ఇడి

**న్యూఢిల్లీ, మే 2:** లిక్కర్‌కుంభకోణం కేసులో తాజాగా మరో ఆప్ నాయకుడు పార్లమెంటుసభ్యుడు రాఘవ్‌ఛద్దాపేరును ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ తన అనుబంధ ఛార్జిషీటులో చేర్చింది. ఇప్పటికే ఆప్ నాయకులు సంజయ్‌సింగ్‌పేరును కూడా ఇందులోచేర్చిన ఇడి అనుబంధ ఛార్జిషీటులో ఈ కుంభకోణంలో వీరిని కూడా విచారించాల్సిన అవసరం ఉందని తేల్చింది. ఇద్దరు నాయకులు రాజ్యసభ సభ్యులుకావడం గమనార్హం. ఛార్జిషీటులో కేవలం వారిపేర్లను మాత్రమే ఉదహరించారు. అయితే వారిని నిందితులుగా మాత్రం చూపించలేదు. ఢిల్లీలోని రౌస్ అవెన్యూకోర్టులో అనుబంధ ఛార్జిషీటును మంగళవారం దాఖలుచేసారు. ≫2



మంగళవారం మాల్దీవులలో అధ్యక్షుడు ఇబ్రహీం మహమ్మద్ సోలికి గస్తీనౌకలను అందజేసిన కార్యక్రమంలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్

# అండగా ఉంటాం

≫ మంత్రి గంగుల కమలాకర్‌తో మాట్లాడగా రాష్ట్రంలో ఇప్పటి వరకు 7.50 మెట్రిక్ లక్షల టన్నుల దాన్యాన్ని కొనుగోలు చేసినట్లు తెలిపారని చెప్పారు. గత ఏడాది ఇదే సమయానికి కేవలం 4 లక్షల టన్నుల దాన్యాన్ని కొనుగోలు చేశామని కెటిఆర్ తెలిపారు. నష్టపోయిన రైతులకు త్వరలో పరిహారం అందేలా డబ్బులు విడుదల చేస్తామని తెలిపారు. ప్రదానమంత్రి నరేంద్రమోడి మొన్నటి వరకు ఉచితాలు దేశానికి మంచిది కాదని అన్నారని కర్ణాకట ఎన్నికల్లో ఆయన పార్టీ మూడు సిలిండర్లు, పాలు ఉచితంగా ఇస్తామని మెనిఫేస్టోలో ప్రకటించారని తెలిపారు.

దేశానికి ప్రధానమంత్రా....కర్ణాటక రాష్ట్రానికి ప్రదానమంత్రా అని కెటిఆర్ ప్రశ్నించారు. దేశంలోని అన్ని రాష్ట్రాలకు ఉచితంగా సిలిండర్లు ఎందుకు ఇవ్వరని, వారంత ప్రజలు కాదా అని ప్రశ్నించారు. పాలు, పెరుగుపై జిఎస్టీ వేసి అదానీ కొనే ఎయిర్‌పోర్ట్‌కు మాత్రం జిఎస్టీ వేయకపోవడంపై అంతర్యం ఏంటని ఆరోపించారు. బిజెపి పార్టీకి, ప్రధానమంత్రికి కర్ణాటక ప్రజలు బుద్ధి చెబుతారని తెలిపారు. సచివాలయంలోకి రేవంత్‌రెడ్డిని పోనివ్వకపోవడంపై మంత్రి కెటిఆర్ స్పందిస్తూ సచివాలయం అనేది సచివుల కోసం ఉన్న ఆలయం అంటూ చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, మున్సిపల్ చైర్మన్ జిందం కళా చక్రపాణి, పవర్‌లూం కార్పోరేషన్ చైర్మన్ గూడూరి ప్రవీణ్, బిఆర్ఎస్ జిల్లా అద్యక్షులు తోట ఆగయ్య, పట్టణ అద్యక్షులు జిందం చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

# మేం వస్తే 2 వేలు పెంచుతాం

≫ వారందకీ తెలుగులో ఇవ్వాల్సిన ప్రశ్నాపత్రాలు ఇంగ్లీషులో ఇవ్వడమే కాకుండా చేసిన తప్పును సరిదిద్దుకోకుండా పరీక్షా సమయం ముగిసే వరకు వారిని కూర్చోబెట్టుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పటికే టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీకేజీతో 30లక్షల మంది నిరుద్యోగులతో చెలగాటమాడుతున్న ప్రభుత్వానికి ఓపెన్ స్కూల్ సొసైటీ పరీక్షలు కూడా నిర్వహించడం చేతకాకపోవడం సిగ్గుచేటు అన్నారు.

**కార్పోరేటర్ల అరెస్టును ఖండించిన బండి సంజయ్**

జలమండలి వద్ద ప్రజాస్వామ్య బద్ధంగా ఆందోళన చేస్తున్న బిజెపి కార్పోరేటర్లను అరెస్టు చేయడాన్ని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ ఖండించారు. నాలాల్లో, నీటి గుంతల్లో పడి పిల్లలు చనిపోతున్న స్పందించడం లేదన్నారు.

జుబ్లిహిల్స్ ప్రాంతంలో నీటి గుంతలో పడి వివేక్ అనే చిన్నారి చనిపోవడం అత్యంత బాధకరం అన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యానికి పసిపిల్లలు బలౌతుంటే పురపాలక శాఖ మంత్రి ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. అకాల వర్షాలతో భాగ్యనగరం ఆగమవుతుంటే జిహెచ్ఎంసి, జలమండలి తీసుకుంటున్న చర్యలు ఏమిటలన్నారు. మరోవైపు వడగండ్ల వానలతో రైతులు తీవ్ర నష్టపోతున్నారన్నారు.

# నేడు ఢిల్లీ వెళ్లనున్న సిఎం కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే2:** బిఆర్ఎస్ అధినేత, సిఎం కల్వకుంట్ల చంద్రశేఖరరావు బుధవారం ఢిల్లీకి వెళ్లనున్నారు. ముఖ్య మంత్రి ముందుగా నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం మంగళవారం ఢిల్లీకి వెళ్లి అక్కడ వసంత్ విహార్‌లో నిర్మించిన బిఆర్ఎస్ పార్టీ కేంద్ర కార్యాలయ పనులను పరిశీలించాల్సి ఉంది. అయితే 2వ తేదీ పర్యటన 3వ తేదీకి వాయిదా పడింది. ఢిల్లీలో మే 4న బిఆర్ఎస్ కార్యాలయాన్ని ప్రారంభిస్తామని సిఎం ఇప్పటికే ప్రకటించారు. ఇకపై జాతీయస్థాయిలో బిఆర్ఎస్ కార్యకలాపాలన్నీ ఇక్కడి నుంచే జరగనున్నాయి. బిఆర్ఎస్ కార్యాలయం ప్రారంభోత్సవం తర్వాత కెసిఆర్ తిరిగి హైదరాబాద్‌కు రావచ్చునని తెలుస్తోంది. టిఆర్ఎస్ నుంచి బిఆర్ఎస్‌గా మారిన అనంతరం పార్టీ కార్యకలాపాలకు జాతీయ స్థాయిలో కార్యాలయం ఉండాలనే ఉద్దేశంతో ఢిల్లీలో శాశ్వత కార్యాలయాన్ని నిర్మించారు. ప్రస్తుతం ఢిల్లీలోని సర్దార్ పటేల్ మార్గ్‌లోని అద్దె భవనంలో బిఆర్ఎస్ తాత్కాలిక కార్యాలయం ఉంది. ఇక బిఆర్ఎస్ కార్యాలయం ప్రారంభోత్సవం సందర్భంగా కెసిఆర్ రాజశ్యామల యాగం చేయనున్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో తెలంగాణ మంత్రులు, బిఆర్ఎస్ ఎంపీలు,ఎమ్మెల్యేలు సహా 200మంది పార్టీ నేతలు హాజరుకాన్నట్లుగా సంబంధిత వర్గాలు తెలిపాయి. ఒక, బిఆర్ఎస్ పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవానికి బిజెపిని వ్యతిరేకించే రాజకీయ పార్టీల నాయకులను ఆహ్వానించనున్నట్లుగా సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి.

## 'స్థానిక' ఎన్నికల్లో పోటీపై 'మహా' నేతలతో కెసిఆర్ సమావేశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే2:** మహారాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ నేతలతో ఆ పార్టీ అధినేత,తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు మంగళవారం సమావేశమయ్యారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలపై చర్చించారు. ఈనెల 8,9 తేదీలలో మహారాష్ట్ర పార్టీ నేతలకు శిక్షణా శిబిరాలు ఉంటాయని తెలిపారు. మే 10వ తేదీ నుంచి జూన్ 10వ తేదీ వరకు మహారాష్ట్రలో పార్టీ సంస్థాగత నిర్మాణం పూర్తి కావాలని నేతలకు సూచించారు. 288 నియోజకవర్గాల్లో పార్టీ విస్తరణపై నేతలు దృష్టి పెట్టేలా చర్యలు తీసుకుంటున్నారు.

SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:02/05/23

DAY - SINGAM SERIES Dr No:185
1st Prize Rs.100000/- 332887
2nd Prize Rs.7000/- 10769
3rd Prize Rs.3500/-
08927 09660 23983 27838 33762
46582 49426 52931 63691 84678
4th Prize Rs.200/-
0245 1850 2220 2265 2344 2653 3797
4270 4332 4773
5th Prize Rs.100/-
0182 1355 2086 2178 2376 4945 5175
6299 7254 7284
6th Prize Rs.50/-
0032 1792 3478 5496 6878 8092 9279
0142 1977 3530 5518 6888 8115 9419
0192 2139 3618 5590 7026 8167 9552
0299 2153 3681 5670 7041 8196 9594
0413 2222 3783 5690 7120 8234 9657
0454 2232 3997 5771 7141 8368 9795
0657 2295 4001 5975 7143 8586 9810
0747 2464 4076 6074 7379 8654 9921
1025 2527 4331 6187 7399 8705 9926
1026 2591 4432 6287 7402 8722 9970
1038 3003 4547 6292 7443 8832
1064 3203 5035 6396 7731 8836
1173 3295 5075 6498 7767 8986
1304 3393 5236 6551 7858 9021
1548 3414 5276 6775 7991 9067

DAY - KUIL SERIES Dr No:185
1st Prize Rs.100000/- 482969
2nd Prize Rs.7000/- 89513
3rd Prize Rs.3500/-
04547 09387 10182 10568 31087
46025 57857 62995 65586 95388
4th Prize Rs.200/-
0020 1451 2428 3659 4221 4769 6827
6932 8301 9140
5th Prize Rs.100/-
0753 0782 1314 3548 4067 5102 5745
8114 8387 9671
6th Prize Rs.50/-
0037 0918 2395 4604 6108 7627 9340
0096 1078 2641 4645 6141 7710 9383
0168 1091 2660 4678 6178 7951 9418
0179 1096 2767 4831 6262 7982 9473
0248 1165 2806 4980 6267 7999 9783
0255 1300 2825 5065 6383 8018 9854
0419 1419 2906 5103 6413 8311 9868
0538 1711 3159 5182 6539 8365 9919
0647 1764 3210 5249 6604 8835 9954
0688 1844 3926 5502 6617 8920 9964
0716 1921 3986 5579 6675 8959
0759 2069 3988 5609 6717 9124
0797 2102 4199 5673 7247 9156
0868 2318 4234 5730 7348 9201
0899 2355 4367 5856 7593 9252

ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:02/05/23

DAY - ROSA SERIES Dr No:185
1st Prize Rs.100000/- 261824
2nd Prize Rs.7000/- 10586
3rd Prize Rs.3500/-
00010 01737 07546 09615 47247
48485 51325 66795 73139 98291
4th Prize Rs.200/-
1110 1899 2669 2677 3724 4999 5165
5170 8915 9427
5th Prize Rs.100/-
0407 1689 3097 4412 5987 7096 8897
8960 9457 9605
6th Prize Rs.50/-
0310 1826 3454 5111 6251 7782 9045
0432 2176 3676 5247 6336 7790 9128
0445 2248 3714 5326 6420 8051 9129
0644 2262 3715 5354 6454 8063 9238
0738 2317 3881 5477 6491 8095 9250
0766 2321 3933 5504 6724 8099 9515
0931 2333 3941 5814 6987 8112 9554
1040 2404 4273 5872 7009 8218 9631
1227 2461 4302 5896 7012 8283 9830
1255 2473 4308 5969 7217 8425 9903
1365 2477 4572 6048 7409 8539
1409 2539 4602 6066 7430 8561
1533 2760 4767 6156 7482 8614
1631 2942 5074 6192 7594 8797
1788 3318 5103 6195 7707 8879

DAY - DEAR SERIES Dr No:185
1st Prize Rs.100000/- 815368
2nd Prize Rs.7000/- 97142
3rd Prize Rs.3500/-
03387 16853 31074 31492 54699
71465 77700 78562 87367 94861
4th Prize Rs.200/-
1106 1934 3502 3553 4180 5490 5739
6866 7675 9323
5th Prize Rs.100/-
0014 1203 1265 3835 6017 7273 8398
8618 9015 9951
6th Prize Rs.50/-
0039 0992 3087 4621 6261 7510 9049
0048 1200 3314 4691 6352 7571 9084
0065 1621 3516 5075 6532 7704 9179
0091 1689 3583 5152 6571 7872 9321
0222 2008 3608 5219 6613 8166 9449
0418 2092 3633 5223 6964 8294 9478
0567 2233 3790 5448 7079 8389 9768
0607 2247 3854 5471 7091 8585 9810
0632 2268 3961 5529 7093 8649 9925
0728 2292 4001 5569 7104 8662 9982
0753 2474 4052 5694 7225 8848
0755 2513 4389 5760 7256 8851
0788 2636 4444 5761 7287 8990
0839 2765 4554 5793 7347 9009
0863 2770 4573 5813 7456 9039

THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:02/05/23

DAY - THANGAM SERIES Dr No:185
1st Prize Rs.100000/- 156931
2nd Prize Rs.7000/- 89107
3rd Prize Rs.3500/-
05060 27691 52374 60375 70237
71253 81332 83725 93763 99529
4th Prize Rs.200/-
2148 2555 2747 3985 4980 5967 6636
6641 6718 9666
5th Prize Rs.100/-
3430 3465 3841 4508 6735 7348 7471
8720 9387 9920
6th Prize Rs.50/-
0098 1983 3715 4658 6677 7400 8888
0152 1992 3827 4715 6708 7581 8928
0190 2161 3874 4751 6819 7840 9033
0201 2208 3884 4854 6913 8010 9166
0302 2255 4004 4976 6978 8033 9442
0387 2287 4035 5072 7028 8168 9477
0457 2328 4038 5398 7064 8285 9589
0642 2539 4113 5597 7080 8305 9695
0842 2917 4141 5769 7091 8377 9828
0846 2969 4183 5819 7139 8404 9848
0870 3294 4206 5840 7145 8522
1455 3360 4339 6355 7278 8597
1612 3407 4425 6570 7328 8768
1848 3623 4497 6577 7356 8838
1926 3628 4561 6672 7372 8840

DAY - VAIRAM SERIES Dr No:44
1st Prize Rs.50000/- 725853
2nd Prize Rs.7000/- 60190
3rd Prize Rs.3500/-
03415 14027 26139 34711 41269
48710 56334 65490 90471 92899
4th Prize Rs.200/-
1360 1558 1630 1953 2595 5674 7469
7786 8759 8843
5th Prize Rs.100/-
0725 2588 5415 5530 5707 8206 8366
8396 9321 9633
6th Prize Rs.50/-
0005 1314 2656 4330 5798 7426 9234
0096 1507 2678 4344 5954 7471 9341
0215 1518 2756 4533 5965 7524 9390
0242 1544 3243 4666 5989 7577 9402
0399 1624 3569 4726 6064 7933 9505
0558 1678 3591 4891 6075 8391 9512
0703 1879 3616 4914 6084 8506 9564
0732 1888 3859 4964 6101 8689 9576
0769 1921 3866 4978 6135 8794 9706
0869 1949 3922 5161 6678 8852 9796
0961 2127 4100 5172 6706 8857
0975 2341 4138 5292 6778 8982
1025 2369 4151 5322 6848 9087
1150 2403 4227 5575 7214 9099
1302 2467 4300 5624 7339 9202

NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:02/05/23

DAY - NALLANERAM SERIES Dr No:185
1st Prize Rs.50000/- 517393
2nd Prize Rs.7000/- 81212
3rd Prize Rs.3500/-
01100 04566 05075 08377 19705
24885 56020 80186 90386 96723
4th Prize Rs.200/-
0786 0926 1869 1990 4089 4552 5453
5483 7740 7833
5th Prize Rs.100/-
2025 2049 2631 5033 5908 7383 8251
9424 9542 9864
6th Prize Rs.50/-
0016 1219 2275 3940 6349 7735 9062
0031 1228 2281 4290 6370 7752 9085
0099 1334 2429 4424 6578 7779 9277
0109 1366 2483 4488 6600 7847 9336
0122 1481 2537 4547 6612 7898 9432
0286 1604 2824 4651 6656 7992 9454
0358 1611 2842 4729 6718 8180 9550
0392 1718 2923 4827 6735 8203 9870
0584 1733 3354 5012 6784 8285 9905
0673 1801 3369 5204 6827 8467 9926
0821 1874 3475 5487 6843 8525
0852 1900 3491 5649 6866 8538
0947 2007 3766 5676 7151 8729
0967 2010 3797 6187 7282 8946
1034 2236 3824 6208 7294 9045

DAY - MANI SERIES Dr No:44
1st Prize Rs.50000/- 454982
2nd Prize Rs.7000/- 50242
3rd Prize Rs.3500/-
03062 03486 16715 34246 37727
65319 84681 85674 96819 97277
4th Prize Rs.200/-
0428 0525 1594 2521 3287 3382 4189
5162 5460 6952
5th Prize Rs.100/-
0148 0974 2455 2599 3112 4670 4941
5830 6955 7362
6th Prize Rs.50/-
0338 1986 3615 4680 5965 7372 8548
0417 2095 3754 4710 6011 7503 8551
0572 2226 3796 4734 6042 7641 8598
0649 2293 3829 4768 6483 7651 8609
0675 2327 3859 4819 6496 7716 8647
0886 2586 3931 4838 6534 7865 8821
1407 2649 3997 5158 6597 7940 8962
1428 2726 4060 5324 6714 8188 8996
1459 2879 4140 5430 6724 8238 9228
1492 2892 4175 5672 6800 8306 9234
1515 2894 4177 5703 6911 8364
1671 3072 4200 5727 6930 8386
1679 3087 4319 5816 6938 8466
1802 3246 4375 5863 7105 8485
1818 3492 4676 5878 7303 8537

KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:02/05/23

DAY - KUMARAN SERIES Dr No:185
1st Prize Rs.50000/- 132734
2nd Prize Rs.7000/- 25521
3rd Prize Rs.3500/-
03565 09515 43827 49149 71375
72733 78048 81873 94723 95391
4th Prize Rs.200/-
0698 1204 1484 1995 4097 5644 6971
7111 7451 9021
5th Prize Rs.100/-
1129 3607 3682 4575 5855 7032 7394
7735 8384 9145
6th Prize Rs.50/-
0136 1854 3591 5191 6408 7493 8979
0212 1928 3592 5219 6517 7829 8994
0346 2081 3644 5240 6670 7959 9057
0354 2099 3672 5255 6673 8109 9293
0385 2172 4180 5311 6914 8173 9460
0396 2351 4383 5359 6920 8204 9643
0564 2373 4479 5413 6939 8217 9764
0655 2430 4655 5419 7006 8386 9844
0868 2451 4663 5503 7086 8563 9868
0933 2968 4774 5544 7088 8599 9901
0994 2994 4900 5847 7199 8610
1057 3263 4984 5858 7209 8707
1452 3422 5055 5902 7289 8845
1592 3502 5070 5952 7311 8900
1699 3549 5133 6257 7358 8968

DAY - VISHNU SERIES Dr No:185
1st Prize Rs.50000/- 962336
2nd Prize Rs.7000/- 36293
3rd Prize Rs.3500/-
25518 36442 41981 42068 48903
77063 81063 83146 90131 98144
4th Prize Rs.200/-
0447 0677 0883 4165 4618 5555 6580
6889 8260 8540
5th Prize Rs.100/-
0983 1660 2258 2511 3608 5701 8529
9747 9954 9991
6th Prize Rs.50/-
0031 1437 2991 4822 6102 7111 8606
0089 1519 3101 4858 6113 7134 8611
0288 1858 3128 4883 6119 7279 8654
0323 2093 3270 4980 6226 7329 8813
0417 2200 3674 5071 6240 7374 8818
0582 2277 3680 5144 6298 7649 8977
0619 2406 3706 5156 6317 7777 8993
0649 2510 3885 5259 6379 7828 9326
0758 2586 4082 5327 6408 7833 9450
0811 2685 4293 5401 6487 8186 9700
0913 2687 4348 5580 6565 8202
1109 2768 4529 5840 6647 8204
1186 2818 4541 5921 6790 8282
1253 2935 4585 5976 6966 8427
1266 2937 4795 6089 6981 8452

SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:02/05/23

SWARNALAXMI SERIES Dr No:185
1st Prize Rs.50000/- 929890
2nd Prize Rs.7000/- 64302
3rd Prize Rs.3500/-
18505 29413 31307 42208 53510
64908 75748 86611 86827 97107
4th Prize Rs.200/-
0077 0100 2569 3138 3540 3576 4483
7170 8226 9719
5th Prize Rs.100/-
0309 1557 1580 1676 2956 5894 6557
6972 7161 8838
6th Prize Rs.50/-
0046 1073 2449 4287 5165 6384 8842
0335 1127 2552 4296 5208 6463 8957
0382 1162 2585 4312 5242 6476 8999
0419 1252 2680 4433 5302 6640 9326
0440 1321 2702 4445 5346 6786 9407
0504 1346 2782 4544 5541 7054 9474
0521 1423 2843 4587 5556 7469 9760
0637 1446 2960 4685 5663 7516 9773
0641 1849 2981 4862 5723 8033 9780
0644 1916 3082 4883 5755 8241 9982
0705 2033 3141 4916 5799 8353
0772 2084 3378 4923 5807 8417
0823 2221 3407 4937 5850 8491
0997 2259 3661 4967 6198 8550
1021 2441 3957 5062 6378 8722

DAY - LION SERIES Dr No:44
1st Prize Rs.50000/- 139626
2nd Prize Rs.7000/- 85132
3rd Prize Rs.3500/-
17610 28106 28408 39274 41444
52917 63671 74352 96286 96842
4th Prize Rs.200/-
1508 2280 4185 5277 5562 6375 6814
6992 7228 8585
5th Prize Rs.100/-
0694 2053 4439 4823 5203 5924 7632
7955 8074 9346
6th Prize Rs.50/-
0138 1948 4134 5354 6983 8216 9359
0184 2023 4265 5628 7026 8234 9412
0205 2174 4359 5928 7033 8240 9427
0234 2179 4379 5962 7056 8327 9562
0462 2357 4432 6150 7181 8431 9570
0533 2467 4512 6249 7287 8462 9644
0646 2540 4709 6296 7303 8465 9663
0671 2732 4743 6316 7346 8509 9761
0782 3095 4832 6391 7354 8548 9915
0864 3140 4884 6430 7570 8628 9969
0926 3171 4968 6471 7666 8682
1046 3281 5094 6773 7746 8895
1050 3316 5107 6811 7920 8985
1109 3775 5218 6883 8028 9195
1476 4008 5250 6922 8152 9217

# రాహుల్‌కు గుజరాత్ హైకోర్టు షాక్

≫ అనే బిజెపినేత దాఖలుచేసిన క్రిమినల్‌పరువునష్టంకేసులో రెండేళ్ల జైలుశిక్ష విధించిన సంగతి తెలిసిందే. దీనిపై జిల్లాకోర్టు, ఆపై హైకోర్టులో అప్పీలు దాఖలుచేసిన రాహుల్ గాంధీకి హైకోర్టు తాత్కాలిక స్టే మంజూరుకు నిరాకరించింది. గాంధీ తరపున వాదించిన సీనియర్ న్యాయవాది అభిషేక్ మనుసింఘ్వి మాట్లాడుతూ అత్యవసర విచారణజరిపి తుది ఉత్తర్వులు జారీచేయాలని లేదా తాత్కాలిక స్టే ఉత్తర్వులు అయినా మంజూరుచేయాలనికోరారు. అయితే జస్టిస్ హేమంత్‌ప్రచ్ఛక్ తన ఉత్తర్వుల్లో ఈపరిస్థితుల్లో ఎలాంటి తాత్కాలిక ఉత్తర్వులు జారీచేయలేమన్నారు. రికార్డులు, ప్రొసీడింగ్స్ పరిశీలన తర్వాత మాత్రమే తుది ఉత్తర్వులు జారీచేస్తామనిచెపుతూ వేసవి సెలవుల అనంతరం విచారణచేస్తామని, మే 8 నుంచి జూన్‌మూడో తేదీలోపు విచారణ జరుపుతామని వెల్లడించారు. వాయనాడు పార్లమెంటరీ నియోజవకర్గంఎంపిగా ప్రాతినిధ్యం వహిస్తున్న రాహుల్‌గాంధీ కోలార్‌లోని ఎన్నికల ప్రచారసభలో మాట్లాడుతూ దొంగలందరూ మోడీ ఇంటిపేరుతోనే ఉంటారేమో నాకు అర్థం కావడంలేదని చేసిన వ్యాఖ్యలపై పూర్ణేష్‌మోడీ అనే గుజరాత్ నేత సూరత్‌కోర్టులో దాఖలుచేసారు. ఐపిసి 499, 500 సెక్షన్ల ప్రకారం క్రిమినల్‌పరువునష్టం కింద కేసులో రెండేళ్ల జైలుశిక్ష పడింది. రెండేళ్ల జైలుశిక్ష తీర్పుతో ఆయన పార్లమెంటు సభ్యుడిగా అనర్హత పొందారు. అలాగే రాహుల్ గాంధీ ఢిల్లీలోని తన అధికారిక నివాసాన్ని కూడా ఖాళీచేసారు. అంతకుముందు విచారణలో గాంధీ తరపు న్యాయవాది రెండేళ్ల జైలుశిక్ష అనేది బెయిలబుల్ కేసు అని వాదించారు. పిటిషనర్ వాదనలు తీవ్రస్థాయి నేరం ఉన్నవి కావని, నైతిక విలువలను దిగజార్చేదిగా ఎంతమాత్రం లేదని, స్టే ఉత్తర్వులు ఇవ్వకపోవడం వల్లనే గాంధీపై అనర్హత వేటు వేసారని వాదించారు. దిగువకోర్టు శిక్షతీర్పుపై జిల్లాకోర్టులో అప్పీలుచేసిన రాహుల్ తరపు న్యాయవాది వాదనలు విన్న జిల్లాకోర్టు బెయిల్ మంజూరుచేస్తూ శిక్షపై స్టే మంజూరుకు తిరస్కరించింది.గత బుధవారం రోజు ఈ బెంచ్‌పై పిటిషన్ విచారణకు రావడంతో గుజరాత్ హైకోర్టు జస్టిస్ గీతాగోపి ఈ కేసు విచారణనుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించారు. అత్యవసర విచారణకోసం ఆమె బెంచ్‌ముందుకురాగా ఆమె విచారణనుంచి తప్పుకున్నారు. ఆ తర్వాత ఈ కేసును జస్టిస్ ప్రచ్ఛక్‌కు బదలీచేసారు.

# అదనంగా 29 పరీక్ష కేంద్రాలు

≫ ఏడాది ఎంసెట్ పరీక్షా కేంద్రాల్లో అబ్జర్వర్స్‌ను నియమిస్తున్నట్టు తెలిపారు. ప్రతి కేంద్రంలోనూ వీరిని నియమించనున్నట్టు చెప్పారు. ఇందుకు సంబంధించిన వివరాలను ఆయన జేఎన్‌టీయూ వీసీ ప్రొఫెసర్ కట్టా నరసింహారెడ్డి, ఎంసెట్ కన్వీనర్ ప్రొఫెసర్ డీన్ కుమార్, కో కన్వీనర్ ప్రొఫెసర్ విజయ్‌కుమార్‌రెడ్డి, ఉన్నత విద్యా మండలి కార్యదర్శి డాక్టర్ ఎన్ శ్రీనివాసరావు ఇతర సెట్స్ అధికారులతో కలిసి ఆయన మంగళవారం మీడియకు వివరించారు. ఎంసెట్-2023కి రెండు తెలుగు రాష్ట్రాల నుంచి 3,20,587 దరఖాస్తులు వచ్చినట్టు తెలిపారు. అందులో తెలంగాణ నుంచి 2,48,392 దరఖాస్తులు రాగా.. ఏపీ నుంచి 72,195 దరఖాస్తులు వచ్చినట్టు తెలిపారు. ఏప్రిల్ 30 నుంచే విద్యార్థులు వారి హాల్ టికెట్స్‌ను డౌన్‌లోడ్ చేసుకోవడానికి అకాశం కల్పించామన్నారు. ఇప్పటి వరకు సుమారు 2 లక్షల మందికిపైగా విద్యార్థులు తమ హాల్ టికెట్స్‌ను డౌన్‌లోడ్ చేసుకున్నారని తెలిపారు. ఎంసెట్-2023కి గత ఏడాది కంటే ఎక్కువ దరఖాస్తులు రావడంతో.. ఈ ఏడాది అదనంగా పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. గత ఏడాది అపరాధ రుసుంతో కలిపి దరఖాస్తు గడువు ముగిసే నాటికి 2,66,714 మంది దరఖాస్తు చేసుకోగా.. ఈ ఏడాది 3,20,587 మంది దరఖాస్తు చేసుకున్నారు. గత ఏడాది కంటే అదనంగా 53,873 మంది అదనంగా దరఖాస్తు చేసుకున్నారు. గత ఏడాది ఇంజనీరింగ్‌కు 108 కేంద్రాలను, అగ్రికల్చర్‌కు 86 కేంద్రాలను ఏర్పాటు చేయగా.. ఈ ఏడాది ఇంజనీరింగ్‌కు 137 పరీక్షా కేంద్రాలను.. అగ్రికల్చర్‌కు 113 కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఒక్కో సెషన్‌కు 26,800 మంది పరీక్షకు హాజరు కానున్నారు. ఎంసెట్-2023లో అగ్రికల్చర్, ఫార్మసీ పరీక్షలను మే 10, 11 తేదిల్లో నిర్వహించనుండగా.. ఇంజనీరింగ్ పరీక్షలను మే 12 నుంచి 14 వరకు రెండు సెషన్‌లలో నిర్వహంచనున్నారు. తెలంగాణలో 16 జోన్స్‌లో.. ఏపీలో 5 జోన్స్‌లో పరీక్షలను నిర్వహించనున్నారు. మే 18న ఎడ్ సెట్ పరీక్షను నిర్వహించనున్నారు. ఇప్పటి వరకు 29,390 దరఖాస్తులు వచ్చాయి. మే 20న ఈసెట్ పరీక్షను నిర్వహించనున్నారు. ఈ సెట్‌కు ఇప్పటి వరకు 21,586 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఈ ఏడాది ఈ సెట్ పరీక్షను ఒకే సెషన్‌లో నిర్వహించాలని నిర్ణయించారు. మే 25న లాసెట్, పీజీ లాసెట్‌ను ఒకే రోజు మూడు సెషన్‌లలో నిర్వహించనున్నారు. లాసెట్, పీజీలాసెట్‌కు 41,439 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఐసెట్ పరీక్షను మే 26, 27 తేదిల్లో నిర్వహించనుండగా.. ఇప్పటి వరకు 43,242 మంది దరఖాస్తు చేసుకున్నారు. పీజీ ఈసెట్ పరీక్షను మే 29 నుంచి జూన్ 1 వరకు నిర్వహించనున్నారు. ఈ పరీక్షకు 13,636 మంది దరఖాస్తు చేసుకున్నారు. ప్రైవేటు యూనివర్సిటీల బిల్లు ప్రాసెస్‌లో ఉందని.. అనుమతి లేని ప్రైవేటు యూనివర్సిటీలోలన అడ్మిషన్లకు సంబంధించి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి తెలిపారు. జేఎన్‌టీయూ వీసీ ప్రొఫెసర్ కట్టా నరసింహారెడ్డి మాట్లాడుతూ ఈ ఏడాది కొత్తగా బయోటెక్నాలజీ కోర్సును ప్రవేశ పెడుతున్నట్టు తెలిపారు. కొత్త కోర్సుల కోసం ప్రైవేటు కాలేజీల దరఖాస్తులు ఏఐసీటీఈ పరిశీలనలో ఉన్నాయని తెలిపారు. కాలేజీల తనిఖీలు మరో 4, 5 రోజుల్లో పూర్తి అవుతాయని తెలిపారు.



మంగళవారం కర్ణాటకలోని మాండ్య జిల్లా ఎన్నికల ప్రచార సభలో ఏఐసిసి జనరల్ సెక్రటరీ ప్రియాంక గాంధీని ఘనంగా సన్మానించిన దృశ్యం

# ఎంపీలు రాఘవ్‌ఛద్దా, సంజయ్‌సింగ్ పేర్లు

≫ ఈకేసుకు సంబంధించి ఢిల్లీ డిప్యూటి ముఖ్యమంత్రి మనీష్ సిసోడియా నివాసంలో జరిగిన సమావేశంలోకూడా రాఘవ్‌ఛద్దా, సంజయ్‌సింగ్‌లు పాల్గొన్నట్లు పేర్కొన్నారు. వ్యాపారవేత్త దినేశ్ అరోరానుంచి సాక్ష్యం నమోదుచేసిన ఇడి తర్వాత కేసులో అప్రూవర్‌గా మారి పలువురి పేర్లను వెల్లడించాడు. ముందు దినేష్ సంజయ్‌సింగ్‌ను కలిసి సంప్రదించారని, ఆ తర్వాత మనీష్ సిసోడియాను ఒక పార్టీలో కలుసుకున్నట్లు తెలిపారు. తన సొంత రెస్టారెంట్‌లోనే మనీష్ సిసోడియాను కలిసినట్లు తెలిపారు. సంజయ్‌సింగ్ విజ్ఞప్తిమేరకు అనేకమంది రెస్టారెంట్ ఓనర్లు 82 లక్షలరూపాయలమేర చెక్కులు ఇచ్చారని వాటిని సిసోడియాకు ఇచ్చామని, పార్టీ ఫండ్‌రూపంలోమాత్రమే ఇచ్చినట్లుఇడికి చెప్పినట్లు వాంగ్మూలం నమోదుచేసింది.

# ఇక నిమ్స్‌కు కొత్త రూపు

≫ సమావేశంలో వైద్య, ఆరోగ్య శాఖ కార్యదర్శి ఎస్ఏఎం రిజ్వీ, ఆరోగ్యశ్రీ సీఈవో విశాలాచ్చి, డీఎంఈ రమేష్‌రెడ్డి, డీహెచ్ శ్రీనివాసరావు, తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్, టీఎస్ఎంఎస్ఐడీసీ ఎండీ చంద్రశేఖరరెడ్డి, సీఎం ఓఎస్డీ డాక్టర్ గంగాధర్, నిమ్స్ ఇంఛార్జ్ డైరక్టర్ బీరప్ప, గాంధీ సూపరింటెండెంట్ రాజారావు, ఎంఎన్‌జే కేన్సర్ ఆసుపత్రి డైరక్టర్ జయలత తదితరులు పాల్గొన్నారు. పెరుగుతున్న జనాభా అవసరాల నేపథ్యంలో హైదరాబాద్ నలువైపులా 1000 పడకల టిమ్స్ ఆసుపత్రుల నిర్మాణంతోపాటు నిమ్స్ విస్తరణకు సీఎం కేసీఆర్ శ్రీకారం చుట్టినట్టు మంత్రి హరీష్ రావు స్పష్టం చేశారు. 8 అంతస్తుల్లో నిర్మించే నూతన నిమ్స్ నిర్మాణం అందుబాటులోకి వస్తే 1500గా ఉన్న పడకల సంఖ్య కాస్త 3500కు పెరుగుతుందన్నారు. ఇటీవల భూమిపూజ చేసుకున్న సూపర్ స్పెషాలిటీ ఎంసీహెచ్ పూర్తయితే తద్వారా మరో 200 పడకలు అందుబాటులోకి వస్తాయన్నారు. ఒక్క నిమ్స్‌లోనే 3700 పడకలు అందుబాటులోకి వస్తాయన్నారు. దీంతోపాటు గాంధీ ఆసుపత్రిలో నిర్మిస్తున్న 200 పడకల సూపర్‌స్పెషాలిటీ ఎంసీహెచ్ పనులను నెలాఖరులోగా పూర్తి చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఇది ప్రారంభిస్తే దేశంలోనే తొలి సూపర్ స్పెషాలిటీ ఎంసీహెచ్ తెలంగాణలో నెలకొని ఉన్నట్టు అవుతుందన్నారు. రాష్ట్ర ప్రజల అవసరాల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం కరోనా నిరోధక వ్యాక్సిన్‌ను సరఫరా చేయకున్నా, రాష్ట్ర ప్రభుత్వం సమీకరించి పీహెచ్‌సీ, బస్తీ దవఖానాలు, సీహెచ్‌సీల్లో అందుబాటులో ఉంచినట్టు మంత్రి తెలిపారు. వైద్య, ఆరోగ్య శాఖలోని వివిధ విభాగాల్లో భర్తీ చేసే 5204 స్టాఫ్ నర్స్ పోస్టులభర్తీప్రక్రియను ఆన్‌లైన్‌విధానం(సీబీటీ)లో నిర్వహించాలని అధికారులను మంత్రి హరీష్ ఆదేశించారు. నియామక ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ఇప్పటి వరకు 40,936 మంది దరఖాస్తు చేసుకోగా.. పరీక్ష నిర్వహణ కోసం హైదరాబాద్‌తోపాటు వరంగల్, ఖమ్మం, నిజామాబాద్‌లో సెంటర్లను ఏర్పాటు చేసినట్టు అధికారులు మంత్రికి తెలిపారు. 1442 అసిస్టెంట్ ప్రొఫెసర్ల ఫలితాలను విడుదల చేసేదానికంటే ముందుగానే అసిస్టెంట్ ప్రొఫెసర్ల బదలీల ప్రక్రియను పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. రెండు వారాల్లోగా ఈ ప్రక్రియను పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని మంత్రి హరీష్ రావు అధికారులను ఆదేశించారు. అందరికంటే ముందు.. అందరి తరువాత వెళ్లే డైరక్టర్లు, సూపరింటెండెంట్లు ఆదర్శప్రాయులని మంత్రి అన్నారు. ప్రతి రోజూ రెండు గంటలపాటు ఆసుపత్రుల్లో రౌండ్స్‌వేస్తూ అన్ని విభాగాలను సందర్శిస్తే మెజారిటీ సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. ఆరోగ్య రంగంలో దేశంలోనే తెలంగాణ నంబర్ 1గా నిలిపేందుకు సీఎం కేసీఆర్ రూ. 12వేల కోట్లకు పైగా బడ్జెట్ కేటాయించినట్టు తెలిపారు.

## వారం - వర్జ్యం

3-5-2023 బుధవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం,
వైశాఖ మాసం, శుక్ల పక్షం, కార్తి భరణి
త్రయోదశి రా.10-33; హస్త రా.07-56
వర్జ్యం తె.04-16 ల
రా.కా. మ.12-00 ల 1-30
యమగండం ఉ.7-30 ల 9-00 వ
దుర్ముహూర్తం ఉ.11-36 ల 12-24 వ

## వార్తాఫలం

**మేషం:** ఉన్నతాధికారం లభిస్తుంది. సంతానాభివృద్ధి సంతృప్తికరంగా ఉంటుంది.

**వృషభం:** ఉద్యోగులకు, వ్యాపారులకు ఆర్థికంగా బాగుంటుంది.

**మిథునం:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. శుభ కార్య చర్చలు ఫలిస్తాయి.

**కర్కాటకం:** కుటుంబంలో కలతలకు ఆస్కారం. వ్యాపారులకు పోటీ ఉంటుంది.

**సింహం:** ఉద్యోగులకు పదోన్నతి లభిస్తుంది. ముఖ్యమైన పనులు పూర్తి.

**కన్య:** అన్ని వ్యవహారాల్లో విజయం. కుటుంబ సమస్యలు పరిష్కారమవుతాయి.

**తుల:** ఆకస్మిక సంఘటనలు జరుగుతాయి. వ్యాపారులకు సామాన్యంగా ఉంటుంది.

**వృశ్చికం:** వృథా ఖర్చులుంటాయి. కుటుంబ సౌఖ్యం. వ్యాపారులకు లాభం.

**ధనుస్సు:** దూర దేశ ప్రయాణ సూచనలున్నాయి. ఆర్థిక సమస్యలు.

**మకరం:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. ఆలోచనలను అమలు పరుస్తారు.

**కుంభం:** ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. శుభ వార్తలు వింటారు.

**మీనం:** పనులు పూర్తి చేస్తారు. ఉద్యోగులకు స్థాన చలనం/పదోన్నతి.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# పవార్ గుడ్‌బై

≫ రాజీనామాను వెనక్కి తీసుకోవాలని కార్యకర్తలు డిమాండ్ చేశారు. ఈ దశలో తాను అధ్యక్ష పదవికి మాత్రమే రాజీనామా చేస్తున్నానని, రాజకీయాల నుంచి తప్పుకోవడం లేదని పవార్ వివరణ ఇచ్చారు. 82 యేళ్ల శరద్‌పవార్ తన జీవిత చరిత్ర పుస్తకం రెండో ఎడిషన్ విడుదల సందర్భంగా ఈ ప్రకటన చేశారు. ఎన్‌సిపి కార్యకర్తలు నిరసనకు దిగడంతోపాటు రాజీనామాలు మొదలు కావడంతో పవార్ తన నిర్ణయంపై పునరాలోచనకు అంగీకరించారు. అయితే, తనకు కొంత సమయం ఇవ్వాలని..అందుకు రెండు, మూడురోజులు అవసరమని పవార్ చెప్పినట్లు ఎన్‌సిపి నేత అజిత్‌పవార్ తెలిపారు. మంగళవారం సాయంత్రం అజిత్‌పవార్‌తోపాటు శరద్‌పవార్ కుమార్తె సుప్రియాసూలే, తదితర నేతలు శరద్‌పవార్‌ను కలిసి చర్చించారు. వారంతా పవార్‌ను అభ్యర్థించడంతో తన నిర్ణయంపై పునరాలోచనకు అంగీకరించారు. పార్టీ పదవులకు కార్యకర్తలు రాజీనామాలు చేయడం వెంటనే ఆపాలని తమకు సూచించారని అజిత్‌పవార్ తెలిపారు. కార్యకర్తల కోరికమేరకు అధ్యక్షుడిగా కొనసాగుతూ.. తనకు సహాయకులుగా వర్కింగ్ ప్రెసిడెంట్‌ను నియమించుకోవాలని తాము సూచించామని అజిత్‌పవార్ పేర్కొన్నారు.

ఇటీవల ఎన్‌సిపిలో అంతర్గత కుమ్ములాటలు ఎక్కువయ్యాయన్న ప్రచారం జరుగుతోంది. శరద్‌పవార్ సోదరుడి కుమారుడు అజిత్‌పవార్ పార్టీపై తిరుగుబాటుకు సిద్ధమవుతున్నారన్న ఊహాగానాల మధ్య అధినేత ఈ ప్రకటన చేయడం గమనార్హం. సుదీర్ఘకాలంగా కాంగ్రెస్‌లో కొనసాగిన శరద్‌పవార్..ఆ పార్టీకి సోనియా నాయకురాలిగా ఎన్నిక కావడాన్ని నిరసిస్తూ 1999లో రాజీనామా చేశారు. సోనియా విదేశీయతను ఆ సందర్భంగా పవార్ ప్రస్తావించారు. ఓ విదేశీయురాలు పార్టీకి ఎలా నాయకత్వం వహిస్తారని ఆయన విమర్శించారు. తనతో ఏకీభవించిన పిఏ సంగ్మా, తారీఖ్ అన్వర్లతో కలిసి అదే యేడాది ఎన్‌సిపిని స్థాపించారు. ఎన్‌సిపికి ఆయన వ్యవస్థాపక అధ్యక్షుడు. ప్రస్తుతం మహారాష్ట్ర రాజకీయాల్లో మహా వికాస్ అఘాడీ కూటమిని నడపడంలో పవార్‌దే కీలక పాత్ర. అయితే, ఇటీవల అదానీ విషయంలో పవార్ చేసిన వ్యాఖ్యలు ప్రతిపక్షాల్లో ఆయన పట్ల అనుమానాలను పెంచాయి. అదానీకి మేలు చేసేలా కేంద్రం వ్యవహరిస్తోందన్న అంశంలో ప్రతిపక్షాల పోరాటాన్ని నీరుకార్చే విధంగా పవార్ వ్యాఖ్యలున్నాయన్న విమర్శలొచ్చాయి.

# బ్యాంకుల లైసెన్స్ రద్దు

≫ లావాదేవీలు తదితర వాటిపై రిజర్వ్ బ్యాంక్ గట్టి నిఘా ఉంచింది. ఎప్పటికప్పుడు వాటి పనితీరును పరిశీలిస్తోంది. అవి సక్రమంగా, నిబంధనలు పటిష్టంగా పాటించనట్లయితే వాటిపై చర్యలు తీసుకుంటోంది. అంతేకాకుండా ఆర్థికంగా బలహీనంగా ఉండి, దివాలా తీసేపరిస్థితులు ఎదురైనప్పుడు వాటిపై రిజర్వ్ బ్యాంక్ ఉక్కుపాదం మోపుతోంది.

# రైతు బీమా తరహాలో కల్లుగీత కార్మికుల కోసం 'గీత కార్మికుల బీమా'

## విధివిధానాల రూపకల్పనకు మంత్రులు శ్రీనివాస్, హరీశ్‌ను ఆదేశించిన సిఎం కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 2:** రాష్ట్రంలో రైతు బీమా అమలు చేస్తున్న తీరులోనే కల్లుగీత కార్మికుల కోసం 'గీత కార్మికుల బీమా'ను అమలు చేయాలని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు నిర్ణయించారు. తద్వారా... కల్లుగీస్తూ ప్రమాదంలో ప్రాణాలను కోల్పోయిన గీత కార్మికుని కుటుంబానికి రూ.5లక్షల బీమా సాయాన్ని నేరుగా వారి ఖాతాలో జమయ్యేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని సిఎం తెలిపారు. ఇందుకు సంబంధించిన విధి విధానాలను రూపొందించాలని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్‌ను ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావును సిఎం కెసిఆర్ ఆదేశించారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో మంగళవారంనాడు ముఖ్యమంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎం కెసిఆర్ మాట్లాడుతూ.... కల్లుగీత సందర్భంగా ప్రమాదవశాత్తూ జారిపడి ప్రాణాలు కోల్పోతున్న దురదృష్ట సంఘటనలు జరుగుతుంటాయని సిఎం ఆవేదన వ్యక్తం చేశారు. అటువంటి ఊహించని దురదృష్టకర సంఘటనలు జరుగుతుంటాయని సిఎం ఆవేదన వ్యక్తం చేశారు. అటువంటి వూహించని దురదృష్టకర సందర్భాల్లో మరణించిన కల్లుగీత కార్మికుల కుటుంబాలను ఆదుకోవాల్సి న బాధ్యత ప్రభుత్వం మీద ఉందని సిఎం అన్నారు. ఇప్పటికే ఎక్స్‌గ్రేషియా అందిస్తున్నా బాధితులకు అందడంలో ఆలస్యమౌతున్నదని పేర్కొన్నారు. ఈనేపథ్యంలో రాష్ట్రంలో రైతన్నల కుటుంబాల కోసం అమలు చేస్తున్న రైతు బీమా తరహాలోనే కల్లుగీతను వృత్తిగా కొనసాగిస్తున్న గౌడన్న కుటుంబాలకు వారం రోజుల్లోనే బీమా నగదు అందేలా ప్రభుత్వం నిర్ణయించిందని సిఎం అన్నారు. ఇందుకు సంబంధించి చర్యలు చేపట్టాలని మంత్రులకు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి సిఎం కెసిఆర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో మంత్రులు శ్రీనివాస్‌గౌడ్, హరీశ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# పోషకాహార అమలుపై సూక్ష్మస్థాయి పరిశీలన

## ఉన్నతాధికారులతో ప్రణాళిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బోయిన్‌పల్లి సమీక్ష

**హైదరాబాద్, మే 2, ప్రభాతవార్త:** విద్య, వైద్య, ఆరోగ్య శాఖల్లో పోషకాహార అంశాల అమలుపై ప్రణాళిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బోయిన్‌పల్లి వినోద్‌కుమార్ మంగళవారం మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణ, పాఠశాల విద్య డైరెక్టర్ శ్రీదేవసేన, అర్థగణాంక శాఖ డైరక్టర్ దయానంద్, టీఎస్‌డీపీఎస్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రామకృష్ణ, కాకతీయ గవర్నన్స్ ఫెలోషిప్, సీజీఎస్, కేపీఐ సర్వే ప్రతినిధులు పాల్గొన్నారు. విద్య వైద్య రంగాల్లో పోషకాహారం తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. రాష్ట్ర వ్యాప్తంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో అమలు జరుగుతున్న తీరు తెన్నులను సూక్ష్మస్థాయిలో పరిశీలించి పక్కాగా నివేదికలు రూపొందించాలని.. అందుకోసం ప్రతిష్టాత్మక సంస్థల సేవలను తీసుకోవాలని సూత్రప్రాయంగా నిర్ణయం తీసుకున్నారు. సర్వే నివేదికల ఆధారంగా భవిష్యత్తులో మరిన్ని శాఖలకు విస్తరించే అంశాన్ని పరిశీలించాలని సమావేశంలో నిర్ణయించారు.


తెలంగాణ ప్రభుత్వం
బోడుప్పల్ మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయం, మేడ్చల్ జిల్లా.

Lr.No.MCB/E106/2023-24 ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన తేదీ:01.05.2023

బోడుప్పల్ మునిసిపల్ కార్పొరేషన్‌లో సాధారణ నిధుల క్రింద రూ.28.00 లక్షల మొత్తంతో అభివృద్ధి పని మరియు అద్దె వాహనాల కొరకు సమోదిత కాంట్రాక్టరుల నుండి 'ఇ'ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్లాట్‌ఫాం http://tender.telangana.gov.in/ పై ఆన్‌లైన్ టెండర్లు కోరబడుతున్నవి మరియు దిగువ షెడ్యూల్ తేదీలలో ఇ-ప్రొక్యూర్‌మెంట్ నుండి దర్శించవచ్చును. 1. బిడ్ యొక్క ప్రారంభం: 02.05.2023 సా.04.00గం.వద్ద. 2. బిడ్ ముగింపు: 05.05.2023 సా.04.00గం.వద్ద. 3. బిడ్ మదింపు: 05.05.2023 సా.04.30గం. మరియు ఏ ఇతర వివరాలకైనా దిగువ సంతకందారుని కార్యాలయవేళలలో సంప్రదించవచ్చును.నోటీసుబోర్డుపై కాపీ ఉంచబడినది.

DIPR.No.1091-PP/CL/Advt/1/2023-24 తేదీ: 02.05.2023 సం/-.కమిషనర్, బోడుప్పల్ మునిసిపల్ కార్పొరేషన్.



రైల్ ల్యాండ్ డెవలప్‌మెంట్ అథారిటీ
(భారత ప్రభుత్వ, రైల్వే మంత్రిత్వ శాఖ క్రింద చట్టపరమైన అథారిటీ)
యూనిట్ నెం.702-B, 7వ అంతస్తు, కొన్నెక్షన్ టవర్-II, DMRC బిల్డింగ్స్, అజ్మీరీ గేట్, న్యూఢిల్లీ 110002. ఫోన్: +91-11-23232854, ఫ్యాక్స్: +91-11-23232835

ఇ-టెండర్ ద్వారా ప్రతిపాదన కొరకు అభ్యర్థన
(RFP ప్రకటన నెం.RLDA/2023/RFP/CD/23 తేదీ: 28.04.2023)

హుబ్లీ, కార్వార్ రోడ్, MTS కాలనీ వద్ద 52,630 చ.మీ రైల్వే భూమి పార్శిల్‌గా, అభివృద్ధి నిమిత్తం మిక్స్‌డ్ (నివాసిత మరియు వ్యాపార సంబంధితం)గా 99 సంవత్సరాలకు లీజ్ యొక్క మంజూరు

| సైట్ వివరణ | స్థలం యొక్క సుమారు విస్తీర్ణం | రిఫరెన్స్ బిల్ట్ అప్ ఏరియా | బిడ్ సెక్యూరిటీ | రిజర్వ్ ధర |
|---|---|---|---|---|
| MTS కాలనీ, కార్వార్ రోడ్, హుబ్లీ | 52,630 చ.మీ. | 10,87,808 చ.అ. | రూ.1.00 కోట్లు | రూ.83.00 కోట్లు |

ఆన్‌లైన్ మరియు ఆఫ్‌లైన్ ప్రి-బిడ్ సమావేశం: 10వ మే, 2023 ఉ.11.30 గం. వద్ద (JGM/P/SBC నుండి ప్రి-బిడ్ మీటింగ్ వివరాలు పొందవచ్చును)

ఇ-బిడ్ ఆన్‌లైన్ దాఖలుకు చివరి తేదీ: 26.06.2023 15.00 గం. వరకు. పై ప్రాజెక్టు యొక్క తదుపరి వివరాలకు మా వెబ్‌సైట్ www.rlda.indianrailways.gov.in దయచేసి దర్శించండి లేదా 'ఇ-టెండర్' హెడింగ్ క్రింద ఇ-ప్రొక్యూర్‌మెంట్ పోర్టల్ www.tenderwizard.in/RLDA పై

ఏమైనా స్పష్టీకరణలకు దయచేసి సంప్రదించండి:-

| | | | |
|---|---|---|---|
| జాయింట్ జనరల్ మేనేజర్/ P/SBC, M: 99591 87887 jgmpsbc@rlda.railnet.gov.in | చీఫ్ ప్రాజెక్ట్ మేనేజర్/ SBC, M: 93615 91387 cpmbangalore@rlda.railnet.gov.in | జాయింట్ జనరల్ మేనేజర్/ మార్కెటింగ్ M: 78781 82717 negi18rlda@gmail.com | ఇ-బిడ్ ఎన్‌క్వైరీలకు Mr. సూరజ్ సింగ్ M: 95996 53865 suraj@etenderwizard.com |

గమనిక: ఏ సవరణ లేదా చేర్పులు పైన పేర్కొన్న వెబ్‌సైట్ల పైన మాత్రమే ప్రచురింపబడతాయి. DGM/టెండర్, M: 90131 64466



భారత పార్లమెంట్
లోక్‌సభ సెక్రటేరియట్
న్యూఢిల్లీ



పత్రికా ప్రకటన

ఫారెస్ట్ (కన్సర్వేషన్) అమెండ్‌మెంట్ బిల్ 2023 యొక్క జాయింట్ కమిటీ, 'ఫారెస్ట్ (కన్సర్వేషన్) అమెండ్‌మెంట్ బిల్ 2023 పరీక్షా సామర్థ్యం'పై సూచనలను ఆహ్వానిస్తోంది

లోక్‌సభలో ప్రవేశపెట్టబడిన ది ఫారెస్ట్ (కన్సర్వేషన్) సవరణ బిల్లు, 2023 పరీక్ష మరియు నివేదిక నిమిత్తం పార్లమెంట్ జాయింట్ కమిటీకి రిఫర్ చేయబడింది. ఆ ప్రతిపాదిత బిల్లు యొక్క విశాల ప్రయోజన ప్రాధాన్యతలను దృష్టిలో పెట్టుకొని శ్రీ రాజేంద్ర అగ్రవాల్ M.P. చైర్ పర్సన్‌షిప్ క్రింద ఆ కమిటీ, సాధారణ ప్రజానీకం మరియు NGOలు / నిపుణులు / స్టేక్ హోల్డర్‌లు మరియు సంస్థల నుండి ప్రత్యేకంగా అభిప్రాయాలు/సూచనలు కలిగిన మెమొరాండం ఆహ్వానించడానికి నిర్ణయించింది.

2. ఈ ప్రకటన ప్రచురింపబడిన 15 రోజులలోగా కమిటీకి రాతపూర్వక మెమొరాండం/సూచనలు సమర్పించే కోరిక గల ఆసక్తిపరులు ఇంగ్లీష్ లేదా హిందీలో వాటి రెండు కాపీలను **జాయింట్ సెక్రటరీ (JM) లోక్‌సభ సెక్రటేరియట్, రూమ్ నెం.440, పార్లమెంట్ హౌస్ ANNEXE, న్యూఢిల్లీ-110001,** టెలిఫోన్ నం: 23034440/23035284, ఫ్యాక్స్ నెంబర్: 23017709 మరియు వాటిని **jcfcab-lss@sansad.nic.in**కు మెయిల్ ద్వారా పంపించవచ్చును. ది ఫారెస్ట్ (కన్సర్వేషన్) సవరణ బిల్లు 2023 యొక్క సారాంశం లోక్‌సభ వెబ్‌సైట్ **(https://sansad.in/ls/legislation/bills)** పై అందుబాటులో ఉంది.

3. కమిటీకి సమర్పించిన మెమొరాండం/సూచనలు కమిటీ సంబంధిత రికార్డులలో భాగంగా పరిగణింపబడి **'కాన్ఫిడెన్షియల్'**గా గుర్తించి ఆదరించబడి మరియు కమిటీ యొక్క ప్రత్యేక హక్కుగా పరిగణన పొందుతాయి.

4. మెమొరాండం దాఖలు పరచడంతోపాటు, కమిటీ సమక్షంలో స్వయంగా హాజరు కాదలచినవారు, నిర్దిష్టంగా ఆ విధంగా సూచించవలసినదిగా కోరుతున్నారు. ఏది ఏమైనా ఈ విషయంలో కమిటీ నిర్ణయం ఫైనల్‌గా ఉంటుంది.

**న్యూఢిల్లీ**
**తేదీ: 3వ మే, 2023** CBC 31201/11/0001/2324


# కీలక కేసుల విచారణలో ఫోరెన్సిక్ సాక్ష్యంపై రాష్ట్రస్థాయి వర్క్‌షాప్

**హైదరాబాద్, మే 2, ప్రభాతవార్త:** కీలక కేసుల విచారణలో అతి ముఖ్యమైన ఫోరెన్సిక్ సాక్ష్యంపై రాష్ట్రస్థాయిలో వీడియో వర్క్‌షాప్ మంగళవారం జరిగింది. డిజిపి కా ర్యాలయం నుంచి ఈ వీడియో వర్క్‌షాప్‌లో డిజిపి అంజనీకుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హత్యలతో పాటు పోస్కో వంటి అనేక కీలక కేసుల్లో ఫోరెన్సిక్ సాక్ష్యం ఎంతో ముఖ్యమైనదని అన్నారు. ఈ సాక్ష్యాలు నేరగాళ్లను ముఖ్యంగా పోస్కో కేసుల్లో పోలీసులకు పట్టించడంతో పాటు కోర్టుల్లో వీరికి శిక్షలు పడేలా చేస్తాయని తెలిపారు. ఈ తరహా సాక్ష్యాలను పోలీసులు నిర్లక్ష్యం చేయరాదని ఆయన అన్నారు. పోలీసు విభాగాన్ని బలోపేతం చేసేందుకు సర్కారు భారీగా ని ధులు సమకూర్చిందని, ఇందులో భాగంగా పోలీసు శాఖలోని అన్ని విభాగాల్లో మౌలిక వసతులు పెరగడంతో పాటు ఇరతత్రా సౌకర్యాలు మెరుగయ్యాయని ఆయన తె లిపారు.

పోలీసు శాఖలో ఫోరెన్సిక్ విభాగం ఎంతో ముఖ్యమైనదని డిజిపి తెలిపారు. ఈ విభాగం కూడా ఇటీవల కాలంలో మరింత బలోపేతం అయ్యిందని, ఈ క్ర మంలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల పోలీసులు ఈ విభాగం గురించి మరింత అవగాహన పెంచుకోవాలని ఆయన కోరారు. కేసుల విచారణలో ఫోరెన్సిక్ సాక్ష్యం ముఖ్యమైనదని, ఈ విషయంలో క్షేత్రస్థాయిలో వున్న పోలీసులు ఎప్పటికప్పుడు అప్‌డేట్ అవ్వాలని డిజిపి కోరారు. పోలీసు కస్టడీలో హింస పెరుగుతుండడంపై పోలీసులు జాగ్రత్తగా వుండాలని డిజిపి హెచ్చరించారు. ఈ తరహా ఘటనలు పోలీసు శాఖకు చెడ్డపేరు తెస్తాయని ఆయన అన్నారు. ఈ సమావేశంలో మహిళా భద్రతా విభా గం అదనపు డిజి శిఖా గోయల్‌తో పాటు ఫోరెన్సిక్ విభాగం అధికారులు పలువురు పాల్గొన్నారు. ఉదయం పదిన్నర గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంటన్నర వర కు జరిగిన ఈ వీడియె కాన్ఫరెన్స్ వర్క్ షాప్‌లో ఫోరెన్సిక్ విభాగంపైనా ఫోరెన్సిక్ సాక్ష్యంపైనా ఆయా ప్రాంతాల పోలీసుల పనితీరును డిజిపి పరిశీలించారు.



ఫోరెన్సిక్ సాక్ష్యంపై రాష్ట్రస్థాయిలో జరిగిన విడియో వర్క్‌షాప్‌లో పాల్గొన్న డిజిపి అంజనీకుమార్

# చికోటి సహా నిందితులకు బెయిల్

## జరిమానా చెల్లించడంతో పాస్‌పోర్టులు ఇచ్చేసిన థాయ్ అధికారులు

## గోవాలోని క్యాసినో నిర్వాహకుడి సమాచారంతో రట్టయిన గోల్‌మాల్ బండారం

**హైదరాబాద్, మే 2, ప్రభాతవార్త:** థాయ్‌లాండ్ దేశంలో జూదం ఆడుతూ అక్కడి పోలీసులకు దొరికిపోయిన 83 మంది భారత జూదగాళ్ల వ్యవహారంలో అందరికి అక ్కడి కోర్టు షరతులతో కూడిన బెయిల్‌ను మంగళవారం మంజూరు చేసింది. అయితే థాయ్ కరెన్సీలో జరిమానా విధించగా భారత కరెన్సీలో ఇది తలా 4500 రూపా యలుగా వుండడంతో అందరు వెంటనే జరిమానాను చెల్లించి బెయిలు పొందారు. దీంతో అంతకు ముందు జప్తు చేసిన వీరి పాస్‌పోర్టులను థాయ్‌లాండ్ పోలీసులు వీ టిని తిరిగి ఇచ్చేశారు. బెయిలుపై విడుదలైన వారిలో హైదరాబాద్‌కు చెందిన క్యాసినో కింగ్ చీకోటి ప్రవీణ్ కూడా వున్నాడు. కాగా థాయ్‌లాండ్‌లో జూదం ఆడుతూ దొ రికిపోయి బెయిలుపై విడుదలైన భారత జూదగాళ్లు మంగళవారం అర్థరాత్రి దాటిన తరువాత లేదా బుధవారం ఉదయం స్వదేశానికి చేరుకునే వీలుంది. కాగా ఈ గో ల్‌మాల్ వ్యవహారం రట్టవడం వెనుక గోవాలోని ఓ క్యాసినో నిర్వాహకుడు అందించిన సమాచారం కీలకంగా మారిందని తెలిసింది. ఇతగాడు చీకోటి గ్యాంబ్లింగ్‌పై థా య్‌లాండ్ పోలీసులకు సమాచారం అందించాడని తెలిసింది.

థాయ్‌లాండ్‌లోని బాంగ్ లాముంగ్ జిల్లాలో గల ఆసియా పటాయా హోటల్‌లో భారత్‌కు చెం దిన అనేక మంది జూదగాళ్లు మరికొందరు విదేశీయులతో కలిసి వారం రోజులుగా జూదంతో పాటు మరికొన్ని నిషిద్ధ ఆన్‌లైన్ పేకాట రకం ఆటను ఆడుతుండగా అక్కడి పోలీసులు ఆదివారం అర్థరాత్రి దాటిన తరువాత దాడి చేసి పట్టుకోవ డం తెలిసిందే. ఈ సందర్భంగా వంద మందికి పైగా జూదం సహా పలు రకాల ఆన్‌లైన్ రకం పేకాట ఆడుతూ దొరికి పోవడం విదితమే. గత నెల 27వ తేదీన వీరం తా ఆసియా పట్టాయా హోటల్‌లోని పలు గదులను, కాన్ఫరెన్స్ హాల్‌ను ముందుగానే బుక్ చేసుకుని అక్కడ బసకు దిగారు. 4 స్టార్ హోటల్ అయిన ఆసియా పట్టా యాలో చీకోటి సహా 87 మంది భారత జూదగాళ్లు దిగినట్లు థాయ్‌లాండ్ పోలీసులకు ముందుగానే సమాచారం అందింది. భారత్‌లోని గోవాకు చెందిన ఓ క్యాసినో ని ర్వాహకుడు దీనిపై థాయ్‌లాండ్ పోలీసులకు సమాచారం అందించాడని తెలిసింది. చీకోటి వెంట అతని ముఖ్య అనుచరుడు మెదక్ డిసిసిబి ఛైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి, మరో అనుచరుడు మాధవ రెడ్డిలతో పాటు తెలుగు రాష్ట్రాలకు చెందిన ప్రముఖులు వున్నారు. వీరిలో శివార్లలోని పలు ప్రభుత్వ విభాగాలకు చెందిన అధికారులు కూడా వున్నారు. ముందుగా నిర్ణయించుకున్న కార్యక్రమం ప్రకారం గత నెల 27వ తేదీ నుంచి ఆదివారం రాత్రి బాగా పొద్దుపోయే దాకా అం టే సోమవారం తెల్లవారుజా ము వరకు వీరంతా ఆ హోటల్‌లో గ్యాంబ్లింగ్‌లో పాల్గొనాల్సి వుం ది. అనంతరం వీరంతా సోమవారం ఉదయం అక్కడి నుంచి బయలుదేరి భారత్‌లోని ఎవరి స్వ స్థలాలకు వారు చేరుకోవాల్సి వుంది. అయితే ఆదివారం అర్థరాత్రి సమయంలో చీకోటి సహా జూదగాళ్లు బసచేసిన గదులపై దాడులు చేస్తే దండిగా డబ్బులతో పాటు అనేకరకాల ఇతర వస్తువులు దొరికే వీలుందని గోవాకు చెందిన క్యాసినో నిర్వాహకుడు ఇచ్చిన సమాచారం ఆధారం గా థాయ్‌లాండ్ పోలీసులు మూడు వైపుల నుంచి ఏకకాలంలో దాడులు చేసి మొత్తం డెన్‌ను స్వాధీనంలోకి తీసుకున్నారు. చీకోటితో పాటు గ్యాంబ్లింగ్‌లో పాల్గొన్న వారిలో 19 మంది మహిళలు కూడా వుండడం గమ నార్హం. వీరంతా విదేశీయులే. గోవాకు చెందిన క్యాసినో నిర్వాహకుడు ఇచ్చిన సమాచారం ఆధారంగా థాయ్‌లాండ్ పోలీసులు మొదట ఆసియా పట్టాయా హోటల్‌పై ని ఘా వుంచగా భారత జూదగాళ్లు దిగిన మాట నిజమేనని తేలింది. అనంతరం అక్కడి పోలీసులు పక్కాగా వ్యవహరించి జూదగాళ్ల ఆటకట్టించారు. పోలీసుల దాడుల్లో లక్షా 60 వేల రూపాయల నగదుతో పాటు ఆన్‌లైన్‌లో జూదం ఆడుతున్న వైనాన్ని లైవ్‌లో తమ అనుచరులకు చూపేందుకు వాడిన ఎనిమిది సిసి కెమెరాలు, 20 కోట్ల రూపాయల విలువ చేసే క్యాష్ ఎక్స్‌చేంజ్ చిప్స్, 87 సెల్‌ఫోన్లు, 363 డెబిట్ కార్డులు ఇంకొన్ని వస్తువులను జప్తు చేశారు. కాగా ఈ వ్యవహారం సోమవారం థాయ్‌లాండ్‌లో మీడియాలో ప్రముఖంగా ప్రచురితమవడం, పట్టుబడ్డ భారత జూదగాళ్ల ఫోటోలతో పాటు జప్తు అయిన వస్తువుల ఫోటోలు కూడా రావడంతో ఈ వా ర్త తెలుగు రాష్ట్రాల్లో హల్‌చల్ రేపింది. కాగా చీకోటి వ్యవహారం గురించి తెలుగు రాష్ట్రాలలో ఏడాది కిందటే తెలిసి వుండడంతో ఇక్కడ కూడా ఈ వార్త దుమారం రేపి ంది. కాగా పట్టుబడ్డ జూదగాళ్లను థాయ్‌లాండ్ పోలీసులు సోమవాదరం చట్ట ప్రకారం అరెస్టు చేసి అందరి పాస్‌పోర్టులను జప్తు చేశారు. వీరిని మంగళవారం నాడు అ క్కడి కోర్టులో హాజరు పరచగా అందరికి కోర్టు జరిమానా విధించి, సొంత పూచీకత్తుపై బెయిలు మంజూరు చేసింది. దీని తరువాత జూదగాళ్లంతా జరిమానా చెల్లించడ ంతో అందరికి బెయిలు మంజూరయ్యింది. దీంతో వీరంతా మంగళవారం అర్థరాత్రి దాటిన తరువాత లేదా బుధవారం భారత్‌కు చేరుకునే వీలుంది. కాగా చీకోటి ప్ర వీణ్‌తో పాటు థాయ్‌లాండ్‌కు జూదం ఆడేందుకు వెళ్లి తెలంగాణకు చెందిన పలువురు సర్కారు ఉద్యోగులపై వేటు పడింది.

# ధాన్యంలో తేమ శాతాన్ని పెంచాలి

## కేంద్రానికి తెలంగాణ సర్కార్ లేఖ

**హైదరాబాద్, మే 2, ప్రభాతవార్త:** ధాన్యం కొనుగోళ్ల విషయంలో తేమ శాతాన్ని పెంచాలని కేంద్ర ప్రభుత్వానికి తెలంగాణ సర్కార్ విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు కేంద్రానికి ఒక లేఖ రాసినట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలతో ధాన్యంలో తేమ శాతం ఎక్కువగా ఉంటోందని తెలిపాయి. కేంద్రం మార్గదర్శకాల ప్రకారం ధాన్యం సేకరణ సమయంలో తేమ 17 శాతం వరకూ మినహాయింపు ఉంది. ఈ మేరకు లోబడి ధాన్యానికి మద్దతు ధరల లభిస్తుంది. అంతకన్నా తేమ శాతం ఎక్కువగా ఉంటే ధాన్యం కొనుగోళ్లలో మద్దతు ధరకు కోత పడుతుంది. ప్రస్తుత అకాల వర్షాలతో ధాన్యంలో తేమ శాతం 19 శాతానికి పైగా ఉంటోంది. దీంతో మద్దతు ధరలు రైతులకు అందడం లేదు. దీన్ని దృష్టిలో పెట్టుకుని ప్రస్తుతం ఉన్న 17 శాతానికి మరో 3 శాతం పెంచి మొత్తంగా తేమ శాతాన్ని 20కి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి సూచించింది.

# చికోటి ప్రవీణ్‌ను దేశ బహిష్కరణ చేయాలి: సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ

**హైదరాబాద్, మే 2, ప్రభాతవార్త:** థాయ్‌లాండ్‌లో అరెస్టు అయిన చీకోటి ప్రవీణ్‌ను దేశ బహిష్కరణ చేయాలని సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ డిమాండ్ చేశారు. చీకటి సామ్రాజ్యాన్ని నిర్మిస్తున్న ప్రవీణ్‌ను అరెస్ట చేయాలన్నారు. బీజేపీకి అనుకూలంగా ఉండే ప్రవీణ్ వారికి అవసరమైన పనులు చేస్తుంటారని అన్నారు. దేశం నుంచి థాయ్‌లాండ్‌కు జనాలను తీసుకెళ్లి అక్కడ క్యాసినోలాగా గేమ్‌లను ఆడించి థాయ్‌లాండ్ పోలీసులకు పట్టుబడ్డాడని గుర్తు చేశారు.

ఆయనతోపాటు దాదాపు 100 మంది పట్టుబడ్డారని తెలిపారు. దీనిపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని నారాయణ మండిపడ్డారు. ఎంతమందిని చీకోటి ప్రవీణ్ తీసుకెళ్లాడు.. అందులో ఎంత మంది అరెస్టు అయ్యారు.. వారి పూర్తి వివరాలను బయటపెట్టాలని నారాయణ డిమాండ్ చేశారు. అధికార పార్టీకి చెందిన వ్యక్తులు చీకోటి ప్రవీణ్‌కు సపోర్టు చేస్తున్నారని మండిపడ్డారు. తక్షణమే అతన్ని అరెస్టు చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# మ్యాన్‌హోళ్లు పిల్లల ప్రాణాలను మింగేయటమేనా తెలంగాణ మోడల్?

## బిజెపి అధికార ప్రతినిధి ఎన్‌వి సుభాష్

**హైదరాబాద్, మే 2, ప్రభాతవార్త:** మ్యాన్ హోళ్లు పిల్లల ప్రాణాలు మింగేయటమేనా తెలంగాణ మోడల్ అంటూ బిజెపి అధికార ప్రతినిధి ఎన్‌వి సుభాష్ మండిపడ్డారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. విశ్వనగరంలో మ్యాన్‌హోళ్లు పిల్లల ప్రాణాలను మింగడమేనా కెసిఆర్, కెటిఆర్‌లు చెబుతున్న తెలంగాణ మోడల్ అంటే ఇదేనా? నగరంలో వీధి కుక్కల బారిన పడి, పిల్లలు ప్రాణాలు కోల్పోతుంటే కంటి తుడుపు చర్యలు సరిపెట్టేసుకుంటారా అన్నారు. మొన్న మ్యాన్‌హోళ్లలో పడి కళాసిగూడలో మౌనిక, నేడు జుబ్లిహిల్స్‌లో రోడ్ నెంబరు 45లో మరో బాలుడు ఆరు సంవత్సరాల వివేక్ మరణించినా, ఈ ప్రభుత్వానికి కనిపించడం లేదా అంటూ ప్రశ్నించారు.

చిన్నపాటి వర్షం పడితే చాలు హైదరాబాద్ మునిగిపోతుందన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజల కష్టాలు వర్ణణాతీతం అన్నారు. చుక్క వర్షం పడితే చాలు, నగరంలో కార్లు, బైకులు, కొట్టుకుపోతున్న దృశ్యాలు, నిత్యకృత్యం అన్నారు. హైదరాబాద్‌ను డల్లాస్, ఇస్తాంబుల్‌లా చేస్తామన్న కెసిఆర్ హామి ఏమైందన్నారు. డల్లాస్, ఇస్తాంబుల్ సంగతి దేవుడెరుగు, ముందు భాగ్యనగర వాసులకు భరోసా కల్పించి, లోతట్టు ప్రాంతాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

# మాత శిశు కేంద్రంలో శిశువు అనుమానాస్పద మృతి


## వైద్యుల నిర్లక్ష్యమే మృతికి కారణామా?

## ఆసుపత్రి ముందు బంధువుల ఆందోళన

**చొప్పదండి, ప్రభాతవార్త:** మండల పరిధిలోని భూపాలపట్నం గ్రామానికి చెందిన ఒక గర్భిణి కరీంనగర్‌లోని మాత శిశు కేంద్రానికి ప్రసవానికి వెళ్లగా బాబుకు జన్మనివ్వగా ఆ బాబు అనుమానస్పద స్థితిలో మృతి చెందారని బందువులు ఆరోపిస్తున్నారు. బందువుల కథనం మేరకు కరీంనగర్‌లోని మాత శిశు సంరక్షణ కేంద్రంలో భూపాలపట్నం గ్రామానికి చెందిన గోవులకొండ శ్వేత డెలివరి కోసం సోమవారం మాత శిశు సంరక్షణ కేంద్రంలోఅడ్మిట్ అయ్యింది.

మంగళవారం ఉదయం నొప్పులు తీవ్రం కావడంతో వైద్యులు పరీక్షించి డెలివరి చేశారు. నార్మల్ డెలివరి చేసే క్రమంలో వైద్యులు నిర్లక్ష్యంగా వ్యవహరించారని బందువులు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పుట్టిన శిశువుకు కుడిచేయి విరిగిందని, వీపు, తల, మెడచుట్టూ గాయాలయాయ్యయని బందువులు ఆరోపిస్తున్నారు. డెలివరి అనంతరం పరీక్షించిన వైద్యులు బాబుకు శ్వాసకు సంబంధించి ఇబ్బంది ఉందని ఎమర్జెన్సి వార్డులో ఆక్సిజన్ అమర్చినట్లు తెలిపారు. శిశువుకు సిరియస్‌గా ఉందని మెరుగైన వైద్యం కోసం వేరే హస్పిటల్‌కు తరలించాలని వైద్యులు సూచించినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలోనే బాబును పరిక్షించగా అప్పటికే విగాత జీవిగా ఉన్నట్లు తెలిపారు.

దీనితో శ్వేతభర్త బందువులు హస్పిటల్ సిబ్బందిపై తీవ్ర అగ్రహం వ్యక్తం చేస్తూ ఆందోళన చేపట్టారు. వైద్యుల నిర్లక్ష్యంతోనే తమ బాలుడు మృతి చెందాడని ఆరోపించారు. విరిగిన చెయ్యి ఒంటిపై ఉన్న గాయాలకు సమాదానం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. సమగ్ర విచారణ చేసి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ విషయమై స్థానిక పోలీస్‌స్టెషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిసింది.


JOIN INDIAN NAVY

Indian Navy invites online applications from **unmarried men & women** candidates, to join as **Short Service Commission Officers.**

| Branch/Cadre | Vacancies* | Gender |
|---|---|---|
| General Service [GS (X)] | 50 | Men and Women (maximum of 15 vacancies for women) |
| Air Traffic Controller (ATC) | 10 | Men and Women |
| Naval Air Operations Officer (NAOO) | 20 | Men and Women (maximum of 03 vacancies for women) |
| Pilot | 25 | Men and Women (maximum of 03 vacancies for women) |
| Logistics | 30 | Men and Women (maximum of 06 vacancies for women) |
| Naval Armament Inspectorate Cadre | 15 | Men and Women |
| Education | 12 | Men and Women |
| Engineering (General Service) | 20 | Men and Women (maximum of 06 vacancies for women) |
| Electrical (General Service) | 60 | Men and Women (maximum of 18 vacancies for women) |

* These vacancies are tentative and may be changed depending on availability of training slots.

**Last date for online application is 14 May 23**

**For eligibility criteria and specific details for the batch, visit www.joinindiannavy.gov.in and Employment News dated 29 April 23.**

Scan this QR Code to apply online

CBC10701/13/0002/2324

వార్త

వ్యక్తి ఔన్నత్యానికి కొలబద్ద మేధస్సు కాదు, హృదయం.

-గాంధీజీ

# భాగ్యనగర వాసుల బాధలు!

తెలంగాణ రాజధాని హైదరాబాద్‌ను విశ్వనగరంగా తీర్చిదిద్దాలని పాలకులు శక్తివంచన లేకుండా కృషిచేస్తుంటే మరొక పక్క కొందరు రాజకీయనేతలు మరికొందరు దళారులు, ఇంకొందరు అవినీతి అధికారులవల్ల పరిస్థితి రాను రాను దారుణంగా తయారవుతున్నది. దక్షిణభారతదేశంలోనే స్థానికసంస్థలకు ఆదర్శంగా ఉండాల్సినకార్పొరేషన్ పరిస్థితి రానురాను దిగజారుతున్నదనే ఆవేదన వ్యక్తమవుతున్నది. ఒకపక్క రోడ్లు వెడల్పు పేరుతో ఇళ్లు కూలగొడుతుంటే మరొకపక్క రోడ్లను ఆక్రమించుకుంటూ ఇష్టానుసారంగా నిర్మాణాలు జరుగుతున్నాయి. కార్పొరేషన్ నుంచి అనుమతి పొందిన ప్లాన్‌లలో నిబంధనలకు విరుద్ధంగా మార్పులుచేసి నిర్మిస్తున్నారు. ఇప్పటికే ఎన్నో చెరువులను ఆక్రమించుకొని ప్లాట్లుచేసి అమ్ముకున్నారు. చివరకు మురికికాల్వలను కూడా వదిలిపెట్టలేదు. డ్రైనేజీల సైజులు పెంచకుండా ఇష్టానుసారంగా వందల సంఖ్యలో బహుళ అంతస్తుల భవనాలకు అనుమతులు ఇస్తున్నారు. దీంతో మురుగునీరు పట్టక పైపులుపగిలి రోడ్లపైకి ప్రవహిస్తుంది. ఈ పరిణామాలు దోమలకు స్థావరాలై మలేరియా, ఫ్లూవంటి జ్వరాలేకాక డెంగ్యూలాంటి విషజ్వరాలు కూడా పెరిగిపోతున్నాయి. వేలాదికోట్ల రూపాయలు వెచ్చిస్తున్నట్లు చెప్తున్ననిధుల్లో ఏమేరకు క్షేత్రస్థాయిలో చేరుకుంటున్నాయో ఒక్కసారి నగరపరిస్థితి పరిశీలిస్తే చెప్పకనే చెబుతుంది. అన్నింటికంటే ముఖ్యంగా మారిన వాతావరణ పరిస్థితుల్లో ఒకేసారి ఒకే ప్రాంతంలో కొన్ని నిమిషాల్లోనే కుండపోత వర్షంకురవడం, జలమయం కావడం, చకచకగా జరిగిపోతున్నది. ఈ పరిస్థితికి అను గుణంగా అధికారులు తమప్రణాళికను మార్చుకొనిఅమలు చేయలేకపోతున్నారు. అన్నింటికంటే ముఖ్యంగా మ్యాన్‌హోల్స్ సమస్యలు తీవ్రరూపం దాలుస్తున్నాయి. మొన్న, నిన్న పడినవర్షాలకు ఇద్దరుప్రాణాలు కోల్పోయారు. పాలకోసం వెళ్లినపదకొండేళ్ల చిన్నారి మ్యాన్‌హోల్‌లోపడి ప్రాణాలు వదిలింది. అలాగే మరొక కానిస్టేబుల్ విద్యుత్ స్తంభానికిఢీకొని కరెంట్ షాక్‌తో అసువులు బాశారు. మ్యాన్‌హోళ్లలో ఇలాప్రాణాలు కోల్పోవడం మొదటిసారికాదు. వర్షంపడుతుందంటేనే మ్యాన్‌హోళ్ల సమస్యలతో నగరవాసులు బెంబేలెత్తుతున్నారు. మురుగునీరు నిర్వహణకు యేటా కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నా ఆశించిన ఫలితాలు చేకూరడంలేదు. ప్రత్యేకంగా మ్యాన్‌హోల్స్ శుభ్రంచేసేందుకు మిని, భారీ ఎయిర్‌టెక్ యంత్రాలను అద్దెకు తీసుకొని నడుపుతున్నారు. వీటికి దాదాపు యేడాదికి పదికోట్ల రూపాయలు వ్యయం చేస్తున్నట్లు అధికార వర్గాలే చెబుతున్నాయి. ఇక నాలాలపై ఆక్రమణల గూర్చి ఎంత తక్కువగా చర్చిస్తే అంతమంచిదేమో. ఈ నాలాలపై దాదాపు పదిహేనువేల ఆక్రమణ నిర్మాణాలు జరిగినట్లు అధికారవర్గాలే గుర్తించాయి. వీటిని తొలగించడం కంటే కొత్తగా నాలాలను నిర్మించడం మంచిదని అనేక తర్జన భర్జనల అనంతరం నిర్ణయానికివచ్చారు. నిధుల కొరతతో అది ఏమాత్రం ముందుకు సాగడంలేదు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా కాలనీలు కూడాపెరిగిపోతున్నాయి. నగరంలో ప్రస్తుతందాదాపు రెండువేల ఎమ్ఎల్‌డీ మురుగునీరు ఉత్పత్తి అవుతున్నది. ఇందులో ప్రస్తుతం యాభైశాతం కూడా తరలించలేకపోతున్నట్లు అనధికార సమాచారం. నగరంలో అనేకప్రాంతాల్లో నాలాలు, డ్రైనేజీలు కలిసిపోయాయి. ఫలితంగా చిన్నచిన్నవర్షాలకే నగరవాసుల జీవనం అస్తవ్యస్తమవుతున్నది. హైదరాబాద్ నగరపాలన సంస్థకు సుదీర్ఘ చరిత్రఉంది. 1859వరకు హైదరాబాద్‌కు ప్రత్యేక పరిపాలనసంస్థ అంటూ ఏమీలేదు. మొదటిసారిగా మహ్మద్ కులీకుతూబ్ షాహీ కాలంలో పదిచదరపు కిలో మీటర్ల విస్తీర్ణంలో చార్మినార్‌ప్రాంతంలో పన్నెండు మహల్లాలు (మండలాలు) విభజించారు. ఒక్కొక్క మహల్లాలో వీధికి ఇరువైపులా వెయ్యి ఇళ్లచొప్పున పన్నెండువేల ఇళ్లు నిర్మించారు. నగరపౌరులకు అవసరమైన ఆస్పత్రులు, పాఠశాలలు, ప్రార్థనా మందిరాల నిర్మాణంఆనాడే ప్రారంభమైంది. నగరపోలీసు కమిషనర్‌కు చీఫ్‌మెజిస్ట్రేట్ మున్సిపల్ కమిషన్ అధికారాలు అప్పగించారు. 1934లోప్రజలు పాలకమండలిని ఎన్నుకునే అవకాశం కల్పించారు. దీంతో సిటిజన్ కౌన్సిల్ ఆవిర్భవించింది. కానీ 1942లో ప్రభుత్వ అధికారులకు, పాలకమండలికి మధ్య వివాదం ఏర్పడడంతో కౌన్సిల్‌ను రద్దుచేసిపాలనా బాధ్యతలను అధికారులకు అప్పగించారు. ఆ తర్వాత 1957లో సికింద్రాబాద్‌ను హైదరాబాద్‌లో కలిపి వందమున్సిపల్ డివిజన్‌తో కార్పొరేషన్ అవతరించింది. అలా అంచెలంచెలుగా ఎదుగుతూ 150 డివిజన్‌లతో నేడు అతిపెద్ద కార్పొరేషన్‌గా గుర్తింపు తెచ్చుకున్నది. అయితే భాగ్యనగర అభివృద్ధికి ఆదినుంచి ఎప్పటికప్పుడు కొందరు దళారులు మోకాలొడ్డుతూనే ఉన్నారు. సమర్థులైన అధికారులను పాలకులు నియమించినా వారిని క్షణాలమీద బదలీ చేయించగలిగిన సందర్భాలున్నాయి. అక్రమ నిర్మాణాలు, నాలాల ఆక్రమణలు ఒక్క రోజులో మూడోకంటికి తెలియకుండా జరిగేవికావు. కళ్లెదుట అంతంత భవనాల నిర్మాణం అవుతుంటే వేలాది రూపాయల జీతాలు తీసుకుంటున్న సంబంధిత అధికారులు ఏంచేస్తున్నట్లు? వారిపై చర్యలు తీసుకోవడంలో ఎందుకు వెనుకంజవేస్తున్నారో అర్థంకాదు. ఇప్పటికైనా పాలకులు ఉపన్యాసాలు, హెచ్చరికలతో కాకుండా ఈ అక్రమాలకు అడ్డుకట్టవేసేందుకు చర్యలుచేపట్టాలి. గ్రామాల్లో నెలకొన్నపరిస్థితుల దృష్ట్యాహైదరాబాద్‌కు వలసబాటలు పెరిగిపోతున్నాయి. 2011జనాభా లెక్కలప్రకారండెబ్బై రెండు లక్షలవరకు ఉంది. ఇప్పుడది అనధికారికంగా కోటీ యాభై లక్షలవరకు ఉండవచ్చని అంచనా. ఇలాంటి పరిస్థితుల్లో పెరిగిన జనాభాకు అనుగుణంగా మౌలిక వసతులు కల్పించాల్సిన బాధ్యత పాలకులపై ఉంది.

బహిరంగంగా కనిపించే మురికి గుంటలకన్నా మనసులో మాలిన్యంగల వ్యక్తుల వల్లే జాతికి ప్రమాదం.



డా॥ రాధాకృష్ణన్

అధికారానికి ఎదిగిన ఒక సామాన్యునిలో కన్పించే అహంకారం ప్రపంచంలో మరెక్కడా కన్పించదు.



హెసెన్‌బర్గ్

## ప్రజావాక్కు



### సున్నితత్వం చూపిన రాష్ట్ర ప్రభుత్వం

ప్రభుత్వానికిసమస్యపట్ల అవగాహన, పరిష్కారంపట్ల చిత్తశుద్ధి, స్పందించేగుణంలో సున్నితత్వంఉంటేనే సుపరిపాలనసాధ్యం. నేడు రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన ఒక నూతన విధానం ఎంతో ప్రశంసనీయం. పదవ తరగతి దాటిన విద్యార్థులకు దరఖాస్తుతో సంబంధం లేకుండానే కులధ్రువీకరణ పత్రాలు అందచేయడం ఒకమంచి ప్రయత్నం. సున్నితమైన స్పందనకు నిదర్శనం. పైకిచిన్నవిషయంగా కనబడుతున్నా, కులధ్రువీకరణ పత్రాలుసంపాదించడానికి ఆయా వర్గాలు, ప్రత్యేకించి పేదలు, ఆదివాసీలు, దళితులు ఎంత కష్టపడాల్సి వస్తుందో చెప్పనలవి కాదు. పదవ తరగతి, ఇంటర్మీడియేట్, డిగ్రీ పూర్తి చేసి పై చదువు కోసం దరఖాస్తు చేస్తే కులధ్రువీకరణ పత్రం జత చేయడం తప్పనిసరి. ఒకవైపు జాయిన్ అవ్వాల్సిన సమయం దాటిపోతోంది. మరోవైపు ఎప్పటికీ సంబంధిత కార్యాలయం నుండి ఉలుకూపలుకు ఉండదు. ఫైల్ సులభంగా కదలదు. కదలించుకోగల శక్తిపేద కుటుంబానికి ఉండదు. వెరసి పాస్ అవ్వడం కన్నా ఆయా పత్రాలు పొందడం పెద్ద గగనం.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### ఉద్యోగాల రోస్టర్ జాబితాల్లో వ్యత్యాసాలు!

గురుకుల నోటిఫికేషన్ విడుదల చేస్తామని ప్రకటించి 9210 పోస్టులకు9రకాలపరీక్షలకు గురుకులనోటిఫికేషన్ జారీ చేశారు. గత సంవత్సరం నుండి జాప్యం చేసి ఏప్రిల్ ఐదో తేదీన ప్రకటనలు జారీచేశారు. ఏప్రిల్ 12నుండి వన్‌టైమ్ రిజిస్ట్రేషన్ 17నుండి గురుకుల డిగ్రీకళాశాల, జూనియర్ కళాశాలల్లో లెక్చరర్ పోస్టులకు, 24నుండి ఆర్ట్, క్రాఫ్ట్, లైబ్రరీ, మ్యూజిక్, పి.డి, పి.జి టిపోస్టులకు 28 నుండి టి.జి.టి పోస్టులకు దరఖాస్తు ప్రక్రియ కొనసాగుతుంది. అన్ని రకాల ఉద్యోగ పరీక్షలకి భిన్నంగా బాలికల గురుకుల బాలుర గురుకుల అని వేర్వేరు కళాశాలలు, పాఠశాలలు ఉండడం వల్ల సర్వీస్ సబార్డినేట్ రూల్స్ 22ఏ ప్రకారం బాలిక గురుకులాల్లో స్పెషల్ కోటాలో కేవలం మహిళా అభ్యర్థులకు అవకాశం కల్పించారు.

-రావుల రామ్మోహన్‌రెడ్డి, హైదరాబాద్

### తస్మాత్ జాగ్రత్త

ఏఆదాయం లేని వారికి, వయోవృద్ధులకు, ఒంటరి మహిళలకు కెసిఆర్ పెన్షన్ రూపంలో డబ్బులు ఇస్తుంటే నిత్యావసర ధరలను పెంచుతూ కెసిఆర్ ఇస్తున్న డబ్బులని మోడీ తీసేసుకుంటున్నారు. కెసిఆర్ ఇచ్చేవారయితేమోడీ తీసుకునే వారు. తీసుకునే వారికి ఓటువేస్తే కెసిఆర్ పథకాలన్నీ రద్దు అవుతాయి. ప్రజలు మళ్లీ పేదరికంలోకి వెళిపోతారు.

-మిథునం, హైదరాబాద్

### పిల్లలకు విలువలు నేర్పండి

వేసవి సెలవుల్లో పిల్లలందరూ సేద తీరేందుకు బావులు, చెరువులలో ఈతకు వెళ్లేటప్పుడు ప్రమాదాలు జరిగేఅవకాశం ఉండడంవలన తల్లిదండ్రులందరూ అప్రమత్తంగా ఉండండి. అలాగే మైనర్ పిల్లలకి వాహనాలు ఇవ్వకండి. చెడు వ్యసనాలకు, చెడు స్నేహాలకు దూరంగా ఉంచండి. సెల్‌ఫోన్లలో ఆటలు కాకుండా, శారీరక శ్రమకలిగించే ఆటలకు ప్రాధాన్యం ఇవ్వండి. తద్వారా క్రీడాస్ఫూర్తి పెరిగి ఒత్తిడికి దూరంగా ఉండేటట్లు నేర్పండి. సంబంధాలుతెలియచేయడానికి నాన్నమ్మ, అమ్మమ్మలుఉండేగ్రామాలకు తీసుకువెళ్లండి. మంచి విలువలు తెలియచేసే పుస్తకాలు చదివించండి. విహార యాత్రలకు తీసుకు వెళ్లండి. వీలైనంత వరకు పిల్లలతో గడపడానికి ప్రయత్నించండి. జీవితం అంటే కేవలం డాక్టర్లు, ఇంజినీర్లు అనే భావననుండి ముందు తల్లిదండ్రులు గ్రహించి పిల్లలకి మంచి వ్యక్తిత్వం నేర్పండి.

-డి.జె.మోహన్‌రావు, శ్రీకాకుళంజిల్లా

### పడకేసిన పురపాలన!

చేసిన పనులకు బిల్లులు రాక కొన్ని పట్టణాల్లో అసలు పనులే చేయక కొన్ని పట్టణాల్లో పురపాలక మండలి సమావేశాలు రసాభసగా మారుతున్నాయి. ప్రజలకు మొహం చూపించలేకపోతున్నామని వార్డ్ కౌన్సిలర్లు సమావేశాల్లో వాపోతున్నారు. పాలకపక్షం సభ్యులే గళంవిప్పితే మీడియా ద్వారా వాస్తవాలు తెలుస్తున్నాయి. అదే ప్రతిపక్ష సభ్యులు ప్రశ్నిస్తే నిబంధనలకు వ్యతిరేకంగాపోలీసుల చేతబయటకు గెంటేస్తున్నారు. గ్రామపంచాయతీల్లో పరిస్థితి మరింత అధ్వానంగాఉంది. నిధులు లేక చాలా గ్రామాల్లో వీధి దీపాలు కూడా వెలగని దుస్థితి నెలకొంది. తాగునీటి సరఫరావ్యవస్థకూడా అస్తవ్యస్తంగా మారింది. ఎమ్మెల్యేలు గ్రామాలకు వస్తే ప్రజలు ఛీ కొడుతున్నారు. అంటించిన స్టిక్కర్లు కుక్కలు పీకుతున్న ఘటనలు సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్నాయి. పరిస్థితి చేయిదాటిపోవడంతో మంత్రులు బెదిరింపులకు దిగుతున్నారు. బాధ్యతలేని పాలకులతో ప్రజలకు నిరాశ, నిస్పృహలకు లోనవుతున్నారు.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### కల్వర్ట్‌ల నిర్మాణాలు చేపట్టాలి

చాలాచోట్ల కల్వర్ట్‌ల నిర్మాణాలు నత్తనడకన కొనసాగుతున్నాయి. కల్వర్ట్‌ల నిర్మాణం ఆలస్యంగా జరగడం వల్ల ఇలాంటి మార్గాలగుండా ప్రయాణం చేసేవారు అవస్థలకు గురవుతున్నారు. నిదానంగా పనులు జరుగుతున్న కల్వర్ట్‌ల పనులు వేగంగా జరిగేటట్లు గుత్తేదారులను ఆదేశించాలి. ప్రజలకు జరుగుతున్న అసౌకర్యాన్ని సంబంధిత అధికారులు గ్రహించి, కల్వర్ట్‌ల పనులలో నాణ్యతతో శరవేగంగా జరిగేటట్లు చూడాలి.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# అలంకార ప్రాయంగా బిసి కమిషన్‌లు!

**బిసి సంక్షేమం, అభివృద్ధిపై బేరీజు వేయడానికి జనాభా లెక్కల సేకరణలో భాగంగా ప్రతి పది సంవత్సరాలకు ఒకసారి బిసి జనాభా గణన నిర్వహించాలి. బిసిలపై దాడులు జరిగినప్పుడు బిసి కమిషన్‌లు సుమోటోగా కేసు నమోదు చేసి విచారించి, దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి. రిజర్వేషన్ ఫలాలు బిసిలలోని అన్ని కులాలవారికీ సమానంగా అందించడానికి గాను బిసికులాల కేటగిరిల విభజనకు నియమించిన జస్టిస్ రోహిణి కమిషన్ నివేదికను త్వరితంగా తెప్పించి అమలు చేయాలి.**



అన్నవరపు బ్రహ్మయ్య

కేంద్రప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలలో ఏర్పాటు చేసిన బిసి కమిషన్‌లు అలంకారప్రాయంగా, అధికారంలో ఉన్న రాజకీయ పార్టీలు బిసిలను మోసగించడానికి ఉపయోగపడే కేంద్రాలుగా పనికి వస్తున్నాయి. సుప్రీంకోర్టు తీర్పు మేరకు కేంద్రప్రభుత్వంతోపాటు రాష్ట్రాలలో శాశ్వత బిసి కమిషన్‌లు ఏర్పడినా ఆచరణలో ఆయా కమిషన్లు బిసిలకు ఎటువంటి ప్రయోజనాన్ని కలిగించలేకపోతున్నాయి. ఇందుకు ప్రధాన కారణం బిసి కమిషన్‌లు బిసిల సంక్షేమానికి సంబంధించి చేసే సిఫార్సులకు చట్టబద్ధత లేకపోవడమే. స్వాతంత్య్రం వచ్చిన నాటి నుంచి బిసిల సంక్షేమానికి సంబంధించి 1950లో కాకా కలేల్కర్ కమిషన్, 1970లలో బి.పి మండల్ కమిషన్ అనే రెండు వెనుకబడిన తరగతుల కమిషన్‌లు ఏర్పాటయ్యాయి. మొదటి బిసి కమిషన్ కాకా కలేల్కర్ కమిషన్‌ను 1953లో కాకా కలేల్కర్ అధ్యక్షతన ఏర్పడింది. ఈకమిషన్ 1955, మార్చి 30వ తేదీన నివేదిక అందచేసింది. దేశవ్యాప్తంగా 2,399వెనుకబడిన కులాలుండగా, అందులో జనజీవన ప్రవంతిలో సంప్రదాయ వృత్తులు నిర్వహించే కులాలు 837 ఉన్నట్టు పేర్కొంది. బిసి సంక్షేమానికి సంబంధించి అనేక సూచనలు చేసింది. ప్రధానంగా అన్నిరకాల వృత్తి, ఉద్యోగాలలో బిసిలకు 70రిజర్వేషన్లు కల్పించాలని, అదేవిధంగా ప్రభుత్వపరమైన ఉన్నత ఉద్యోగాలలో అంటే క్లాస్-1ఉద్యోగాలలో 25శాతం, క్లాస్-2లో 33.5 శాతం, క్లాస్ 3-4 ఉద్యోగాలలో 40 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని నివేదికను అందచేసింది. అయితే ఆ నివేదికలో కనీసం ఒక్కసిఫార్సును కూడా అమలు చేయకుండా ఆ కమిషన్ నివేదికను ప్రభుత్వాలు బుట్టదాఖలు చేశాయి. రెండవ వెనుకబడిన తరగతుల కమిషన్ 1979లో బి.పి మండల్ అధ్యక్షతన ఏర్పాటు చేయబడింది. ఈ కమిషన్ ఓబిసిలకు ఉద్యోగాలు, విద్యలో 27శాతం రిజర్వేషన్‌తోపాటు రాజకీయంగా కూడా చట్టసభలలో ఓబిసిలకు రిజర్వేషన్ ఇవ్వాలని, ప్రమోషన్లలో బిసిలకు రిజర్వేషన్ అమలు చేయాలనే తరహా అనేక సూచనలు చేసింది. 1990లో కేంద్రప్రభుత్వం కమిషన్ ప్రతిపాదనలను అమలు చేయాలని నిర్ణయించింది. మండల్‌కమిషన్‌ను అమలు చేయాలనే నిర్ణయంపై భారతదేశం అంతటా నిరసనలు వెల్లువెత్తాయి. ఆ తర్వాత ఈ అంశాన్ని సుప్రీంకోర్టులో లేవనెత్తారు. ఈ కేసును తరచుగా ఇందిరా సాహ్నీ తీర్పు అని పిలుస్తారు. ఈ తీర్పులో సుప్రీంకోర్టు ఓబిసిలకు 27 శాతం రిజర్వేషన్‌ను సమర్థించింది. మండల్ కమిషన్ చేసిన సూచనల్లో కేవలం విద్యా, ఉద్యోగాల్లో మాత్రమే అమలు చేస్తూ మిగిలిన సూచలను ప్రభుత్వం తుంగలో తొక్కింది. ఎస్సీ, ఎస్టీల మాదిరిగా బిసిలకు రక్షణ, సంక్షేమానికి సంబంధించి భారత రాజ్యాంగంలో నిర్దిష్టంగా ప్రస్తావించలేదు. కానీ దేశవ్యాప్తంగా వివిధ కులాలకు చెందిన నాయకులు, ప్రజలు తమను బిసి కులాల జాబితాలో చేర్చాలని, తమ విద్యా, ఉద్యోగాలలో రిజర్వేషన్ కల్పించాలని విజ్ఞప్తి చేయడం, ఎన్నికల నేపథ్యంలో రాజకీయ పార్టీలు ఎటువంటి నిబంధనలు పాటించకుండానే ఆయా కులాల విజ్ఞప్తులను అంగీకరించడం చేస్తున్నాయి. ఆ తర్వాత బిసి కులాలకు చెందిన నేతలు ప్రభుత్వాల నిర్ణయాలను కోర్టులో సవాలు చేయడం, ఆ తర్వాత ఆయా కులాలను బిసిలుగా పరిగణించవచ్చునా? లేదా అనే విషయాన్ని నిర్ధారించడానికి కమిషన్‌లు నియమించడం ఆనవాయితీగా మారింది. ఇటువంటి స్థితిలో 1992లో సుప్రీంకోర్టులో దాఖలైన ఇంద్ర సాహ్నీ కేసు తీర్పు సందర్భంగా వెనుకబడిన తరగతుల ప్రయోజనాలు, రక్షణ, సంక్షేమం కోసం శాశ్వత సంస్థను ఏర్పాటు చేయాలని సుప్రీంకోర్టు ప్రభుత్వాన్ని ఆదేశించింది. వెనుకబడిన తరగతుల జాబితాలో కొత్త కులాలను చేర్చడం, తొలగించడం వంటి అంశాలను కూడా ఈ సంస్థ పరిశీలించాలని కోర్టుపేర్కొంది. ఈ ఆదేశాలకు అనుగుణంగా పార్లమెంటు 1993లో జాతీయ వెనుకబడిన తరగతుల కమిషన్ చట్టాన్ని ఆమోదించింది. నేషనల్ కమిషన్ ఫర్ బ్యాక్‌వర్డ్ క్లాసెస్‌ని ఏర్పాటు చేసింది. వెనుకబడిన తరగతుల ప్రయోజనాలను




మరింత ప్రభావవంతంగా కాపాడేందుకు 2017లో 123వ రాజ్యాంగ సవరణ బిల్లును పార్లమెంటులోప్రవేశపెట్టారు. రాజ్యాంగం (102, సవరణ చట్టం), 2018 ఎన్‌సిబిసిని రాజ్యాంగబద్ధం చేసింది. రాజ్యాంగంలోని కొత్త ఆర్టికల్ 338-బిని చేర్చింది. ఈ బిల్లు ఆగస్టు 2018లో రాష్ట్రపతి ఆమోదం పొంది నేషనల్ కమిషన్ ఫర్ బ్యాక్‌వర్డ్ క్లాసెస్‌కి రాజ్యాంగ హోదాను అందించింది. ఈ కమిషన్ సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వశాఖ పరిధిలో పనిచేస్తుంది. నేషనల్ కమిషన్ ఫర్‌బ్యాక్‌వర్డ్ క్లాసెస్ రాజ్యాంగపరమైన విధుల విషయానికివస్తే సామాజికంగా విద్యాపరంగా వెనుకబడిన తరగతులను గుర్తించడం, వారివెనుకబాటు పరిస్థితులను అర్థంచేసుకోవడం, వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తొలగించడానికి సిఫార్సులు చేయడం వంటి అంశాలను ఆర్టికల్ 340లో ప్రస్తావించారు. 102వ రాజ్యాంగ సవరణ చట్టం కొత్త ఆర్టికల్ 338బి-342ఎలను చొప్పించింది. సవరణ ఆర్టికల్ 366లో కూడా మార్పులను తీసుకువస్తుంది. ఎన్‌సిబిసికి రాజ్యాంగపరంగా విస్తృత అధికారులు ఉన్నప్పటికీ అవి రికార్డులకే పరిమితం అవుతున్నాయి. చట్టం ప్రకారం సామాజికంగా భద్రతపరంగా, విద్యాపరంగా వెనుకబడిన తరగతుల వారికి సంబంధించిన అన్ని విషయాలలో కమిషన్‌కు దర్యాప్తు చేసే అధికారం ఉంది. పాత కాకా కలేల్కర్, బి.పి మండల్ బిసి కమిషన్‌కు బిసిలకు సంబంధించిన కేసులను విచారించే అధికారంలేదు. కానీ కొత్త కమిషన్ బిసిలకు సంబంధించి రిజర్వేషన్లతోపాటు అభివృద్ధి, ఇతర అంశాలకే సంబంధించి విచారించే అధికారం ఉంది. కొత్త ఎన్‌సిబిసికి వెనుకబడిన తరగతుల ఫిర్యాదుల విచారణ, పరిష్కారం చేయగల అదనపు విధిని అప్పగించారు. కమిషన్ బిసిల బాగోగులకు సంబంధించి రాష్ట్రపతికి ప్రతియేటా లేదా అవసరమైన సమయాలలో కమిషన్ నివేదికలను అందచేయాలి. రాష్ట్రపతి అటువంటి నివేదికలను పార్లమెంటు ముందు ఉంచుతారు. అటువంటి నివేదిక లేదా దానిలోని ఏదైనా భాగం, ఏదైనా రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన ఏదైనా విషయానికి సంబంధించిఉంటే అటువంటి నివేదిక కాపీని రాష్ట్ర ప్రభుత్వాలకు పంపాలి. సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన తరగతుల రక్షణ, సంక్షేమం, అభివృద్ధి, పురోగతికి సంబంధించిన విధులను ఎన్‌సిబిసికి నిర్వర్తించాలి. ఆయా అంశాలకు సంబంధించిన కేసులకు కమిషన్ విచారించాల్సి ఉంటుంది. కేసులను విచారిస్తున్నప్పుడు కమిషన్‌సివిల్ కోర్టుకున్న అన్ని అధికారాలను కలిగి ఉంటుంది. కాని ఇప్పటివరకు ఆయా అంశాలకు సంబంధించిన కేసులను కమిషన్ విచారించడంలో శ్రద్ధ చూపడం లేదు. ఆర్టికల్ 342-ఎ ప్రకారం ఏదైనకులం వెనుకబడిన జాబితాలో చేర్చడానికి లేదా తొలగించడానికి కమిషన్ సిఫార్సు చేయవచ్చు. అయితే ఆ సిఫార్సులకు పార్లమెంటు సమ్మతిని తీసుకోవడం తప్పనిసరి. దాంతో ఈ అంశానికి సంబంధించి కమిషన్ నిర్ణయం చేసినా, పార్లమెంటు ఆమోదం లభించకపోతే కమిషన్ నిర్ణయంవల్ల ప్రయోజనం లేకుండాపోతున్నది. చట్టసభల అనుమతి తీసుకోవాలనే నిబంధన వల్లే రిజర్వేషన్లు అనేవి రాజకీయ పార్టీల ఎత్తుగడలకు వేదికగా మారాయి. కొత్త ఎన్‌సిబిసి చట్టంలో వెనుకబడిన తరగతులకు సంబంధించిన సామాజిక న్యాయం, విద్యా, ఆర్థిక అభివృద్ధి వంటి అంశాలపై కమిషన్ చేసే సిఫార్సులను ప్రభుత్వాలు తప్పనిసరిగా అమలు చేయాలనే నిబంధన లేదు. దాంతో కమిషన్ ఎంతో ఉన్నతంగా సిఫార్సులు చేసినప్పటికీ ప్రభుత్వాలు అమలు చేయకపోతే ఆ సిఫార్సులన్నీ బూడిదలో పోసిన పన్నీరు మాదిరి అవుతుంది. అంతేకాకుండా కమిషన్‌లో కూడా నిరాశ ఏర్పడుతుంది. ఎన్‌సిబిసి పేరుకు మాత్రమేరాజ్యాంగ హోదా. ఈహోదా కారణంగా కమిషన్ ఛైర్మన్, సభ్యులకు మర్యాదలు లభించడం మినహా ఆచరణలో బిసిలకు ఎటువంటి ప్రయోజనం లేదు. సుప్రీంకోర్టు తీర్పుతో ఏర్పడిన నేషనల్ బిసి కమిషన్ తోపాటు వివిధరాష్ట్రప్రభుత్వాలు కూడా రాష్ట్రస్థాయి బిసి కమిషన్‌లను ఏర్పాటు చేశాయి. వివిధ రాష్ట్రాలలో ఏర్పడిన కమిషన్‌లు ఆయా రాష్ట్రాలలోని బిసిల సంక్షేమం, విద్యా, ఉద్యోగ, ఉపాధి అభివృద్ధికి కృషి చేయాలి. ఆయా రాష్ట్రాలలో ఏదైన కులం బిసి జాబితాలో చేర్చాలన్నా లేదా తొలగించాలన్నా రాష్ట్రాలలోని బిసి కమిషన్‌ల సూచనలు చేయవచ్చు. అయితే కమిషన్‌లు చేసే సిఫార్సులను కచ్చితంగా అమలు చేయాలన్న నిబంధన లేకపోవడం వల్ల రాష్ట్రాలలోని బిసి కమిషన్‌లు కూడా అలంకారప్రాయంగానే ఉంటున్నాయి. ఈ నేపథ్యంలో బిసి కులాలకు నిజమైన ప్రయోజనం కలగాలంటే బిసికమిషన్లు చేసే సిఫార్సులను అధికారపార్టీల దయపై ఆధారపడి కాకుండా స్వేచ్ఛగా అమలు చేయాలి. బిసి కమిషన్‌ల సిఫార్సులకు చట్టసభల ఆమోదం పొందాలనే నిబంధన తొలగించాలి. బిసి కమిషన్‌లు అలంకారప్రాయంగా లేదా అధికారంలో ఉన్నరాజకీయ పార్టీలకుఆయుధంగా మారకూడదు. ●

# ప్రజల సమస్యలను పరిష్కరించే పాలనాక్షేత్రం!

డాక్టర్ తిరునహరి శేషు

హుస్సేన్‌సాగర్ తీరాన ఒకవైపు బుద్ధుడు మరొకవైపు అంబేద్కర్ మధ్యలో ఇండోపర్షియన్ శైలితో నిర్మాణమైన తెలంగాణ రాష్ట్ర నూతన సచివాలయం ఏప్రిల్ 30న కొలువు తీరింది. చార్మినార్, బిర్లామందిర్, గోల్కొండ తర్వాత హైదరాబాద్ శిఖలో రాష్ట్ర సచివాలయం మరొక మణిహారంగా కనువిందు చేయబోతోంది. 28 ఎకరాల ప్రాంగణంలో 635 గదులు 30 సమావేశ మందిరాలు 24 చాంబర్‌లు ఆరు బ్లాక్స్‌తో దేశ పార్లమెంటు భవనానికి (సెంట్రల్ విస్టా) దీటుగా కొలువుతీరనున్న శ్వేతసౌధం తెలంగాణ ఆత్మగౌరవ కీర్తిపతాకంగా రాష్ట్ర సచివాలయం నిలవబోతుంది. పాత సచివాలయాన్ని కూల్చివేసి 617 కోట్ల రూపాయల వ్యయంతో అదే ప్రదేశంలో కొత్త సచివాలయాన్ని నిర్మించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి సంకల్పించిన సమయంలో వచ్చిన విమర్శలను తోసిరాజని విమర్శలకు వెరవక 26నెలల్లోనే నిర్మాణం పూర్తిచేసి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పేరుతో రాష్ట్ర సచివాలయాన్ని అందుబాటులోకి తెచ్చి ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు కృషికి రాష్ట్రవ్యాప్తంగా ప్రశంసలు అందుతున్నాయి. 2004 నుండి 2009 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కి ముఖ్యమంత్రిగా పనిచేసిన వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పాత సచివాలయంలోకి సమతా బ్లాక్‌కి హైదరాబాద్‌లో ఉన్న ప్రతిరోజు వచ్చి తన విధులు నిర్వర్తించేవారు. సచివాలయానికి రావడం తన విధి బాధ్యతగా వైఎస్ భావించేవారు. రాజశేఖర్ రెడ్డితోపాటు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కి ముఖ్యమంత్రులుగా పనిచేసిన వారు సచివాలయానికి వచ్చే తమ విధులను నిర్వర్తించేవారు. కానీ ఇందుకు భిన్నంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత తొలి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన కె.చంద్రశేఖర్ రావు మాత్రం సచివాలయానికి రాకుండా ముఖ్యమంత్రి అధికారిక నివాసం ప్రగతిభవన్ నుండే ప్రభుత్వ కార్యక్రమాలు నిర్వహించడం ప్రభుత్వ అధికారులను ప్రగతిభవనకే పిలిపించుకోవడం ప్రగతి భవన్ నుండి ఫైళ్లక్లియరెన్స్ చేయడం విమర్శలకు గురైంది. ఒక ప్రధాన



ఉపాధ్యాయుడు పాఠశాలకి ఒక ప్రిన్సిపాల్ కళాశాలకి రాకపోతే పాఠశాల కళాశాల నిర్వహణ ఎలాఉంటుందో ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి సచివాలయానికి రాకపోతే అది అధికారుల ఉద్యోగుల పనితీరుపై ప్రభావం చూపెడుతుందనే అభిప్రాయాలు వ్యక్తమైనాయి. సచివాలయానికి వెళ్లకపోవడంపై తనపై వస్తున్న విమర్శలకు సమాధానంగా ముఖ్యమంత్రి ఎక్కడ ఉంటే అదే సచివాలయం అని చెప్పిన ముఖ్యమంత్రి మరి ఇప్పుడు ప్రారంభమైన కొత్త సచివాలయానికైనా వస్తారా లేదా తన అధికారిక నివాసమైన ప్రగతి భవన్ నుండే విధులు నిర్వర్తిస్తారా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వందలాది మంది సామాన్య ప్రజలు తమ సమస్యలను మంత్రులకి అధికారులకి విన్నవించుకోవడానికి ప్రతిరోజుసచివాలయం గడప తొక్కేవారే. కానీ రాష్ట్రవిభజన తరువాత గతంతో పోలిస్తే తెలంగాణ రాష్ట్రసచివాలయానికి సామాన్య ప్రజలరాక గణనీయంగా తగ్గిపోయిందనే చెప్పాలి. దీనికి ప్రధాన కారణం మంత్రులు, అధికారులు అందుబాటులో ఉండకపోవడం. ఉన్నా ఆ సమస్యల వినతులపట్ల సరిగా స్పందించకపోవడం రాజప్రసాదాన్ని తలపిస్తున్న కొత్త సచివాలయం అయినా ప్రజాక్షేత్రంగా పనిచేయబోతుందా, ప్రజల సమస్యలకి వినతులకు పరిష్కారం చూపిస్తుందని వచ్చే ప్రజల ఆశల సౌదంగా పనిచేస్తుందా అనే సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత కోట్ల రూపాయల ప్రజాధనంతో చాలా వేగంగా ప్రగతి భవన్ రాష్ట్రసచివాలయం సమీకృత జిల్లాకలెక్టరేట్లు ఎంఎల్‌ఏల క్యాంపు కార్యాలయాలు నిర్మించిన ప్రభుత్వం అంతేవేగంగా పేదప్రజలకు డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు, వివిధ ప్రభుత్వ శాఖలలో ఖాళీగా ఉన్న ప్రభుత్వఉద్యోగాలను ఎందుకు భర్తీ చేయలేకపోయిందనే ప్రశ్నలు సాధారణ ప్రజల నుండి ఎదురవుతున్నాయి. కాబట్టి ప్రభుత్వాల ప్రాధాన్యతాక్రమంలో ప్రజల సమస్యలు అవసరాలు ప్రధాన అజెండాగా ఉండాలనేదే తెలంగాణ ఉద్యమ ఆకాంక్ష. ఆ ఆకాంక్షల మేరకు తెలంగాణ ప్రభుత్వం పనిచేయడమే కాదు సచివులు ఉండే సచివాలయం ప్రజల సమస్యలను పరిష్కరించే ఆలయంగా ప్రజాక్షేత్రంగా పనిచేస్తే అది తెలంగాణ రాష్ట్రంలో ఒక ప్రభుత్వ భవనంగా కాకుండా ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబించే ఒక సౌదంగా మిగిలిపోతుంది. ●

# జనాభానిధితోనే దేశ ఆర్థికాభివృద్ధి



డాక్టర్ ఎనుగొండ నాగరాజు నాయుడు

మనదేశం జనాభా నిధితో లేదా డెమోగ్రాఫిక్ డివిడెండ్‌తో ఆర్థికాభివృద్ధి జరిగితే దేశం సంక్షేమ రాజ్యంగా ఉంటుంది. వయసుపరంగా శ్రామిక జనాభా 15 నుంచి 64సంవత్సరాల మధ్య ఉన్నవారి శాతం మొత్తం జనాభాలో ఎక్కువగా ఉంటే పిల్లలు, వృద్ధుల శాతం తక్కువగా ఉంటే దానినే జనాభా నిధి లేదా డెమోగ్రాఫిక్‌డివిడెండ్ అనిఅంటారు. మనదేశంలో శ్రామికజనాభా 15నుంచి 64సంవత్సరాల వయస్సువారు జనాభాలో 68 శాతంగా ఉంది. అందుకే మన దేశాన్ని యంగ్ ఇండియా అని కూడా అంటారు. అంతేకాకుండా ఈ శ్రామిక జనాభా ఇంకా మనదేశంలో 35 సంవత్సరాల వరకు ఇదే శాతంలో ఉంటుందని ఇది దేశ ఆర్థికాభివృద్ధికి ముఖ్యమైన అభివృద్ధి నిధిగా ఉంటుందని నిపుణుల అభిప్రాయం. ఆర్థికాభివృద్ధికి శ్రామికులే మూలాధారమని శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంతో ఉత్పత్తులు పెరిగినా ఉద్యోగితఉపాధి లేనిదే వస్తూత్పత్తికి డిమాండ్ ఉండదు. అప్పుడు దేశంలో ఆర్థిక వృద్ధి ఉంటుంది కానీ ఆర్థికాభివృద్ధి ఉండదని మన అందరికి తెలిసిందే. శ్రామిక జనాభాకు ఉపాధి అవకాశాలు ఎక్కువగా కల్పించగలిగితే వీరు తక్కువవేతనాలకే ఉత్పత్తిప్రక్రియలో ఉన్నందువలన మన శ్రామికుల ద్వారా రాబోయే 30 సంవత్సరాలలో దేశంలో స్థూల జాతీయోత్పత్తిని రెండు రెట్లు చేయవచ్చునని ఒక అంచనా. అందుకే జనాభానిధిని ఆర్థికాభివృద్ధిలో మమేకం చేయాలి. వారికి ఉపాధి కల్పించాలి. అంతేగాని ఉచితాలవైపు వీరు ఎగబడేలా చేయకూడదు. నేడు దేశంలో 85కోట్ల మంది ఉచితాలు పొందుతున్నారనేది మరువరాదు. వీరిని ఆర్థికాభివృద్ధిలో మమేకం చేయనందు వలన ఉచితాలవైపు పరుగులు తీస్తున్నారు. ఐక్యరాజ్యసమితి నివేదిక ప్రకారం 2023లో మనదేశ జనాభా 142.86 కోట్లతో చైనా కన్నా 2.9 మిలియన్ల జనాభా ఎక్కువగా ఉంటుంది. అయితే ప్రపంచంలో మొదటిస్థానంలోకి వస్తున్నజనాభాను జనాభా నిధిగా మార్చుకోగలమా? దేశానికి భారంగా ఉంటుందా? అనేది మన ఆర్థికాభివృద్ధిలో ఉపాధి కల్పన విధానాలపై ఆధారపడి ఉంటుంది. వారి విద్యనైపుణ్యాలలో ఆరోగ్య, ఉపాధి అవకాశాలు జనాభాను నిధిగా మార్చుకునే విధంగా కల్పించాలి. ఉచితాలపై ఆధారపడి బతికే విధంగా ప్రభుత్వ విధానాలు ఉంటాయనేది ముఖ్యమా? మానవాభివృద్ధి రీత్యా దేశం 191దేశాలలో 132గా ఉన్నదంటే మనదేశ పౌరులు విద్యా వైద్యం ఉపాధి అవకాశాల రీత్యా వారి జీవన ప్రమాణాలు చాలా తక్కువగా ఉన్నాయి. ఆరోగ్యంగా జీవించడంలేదని తెలుస్తున్నది. హ్యాపీనెస్ ఇండెక్స్ రీత్యా భారత ప్రజలు 153 దేశాలలో 144వ స్థానంలో ఉన్నారు. లోపభూయిష్టమైన ఆర్థిక వృద్ధి ఫలితం ఇది. 122 దేశాలలో మంచినీళ్లు లభించిన వాటిలో 120వ దేశం మనదే అంటే ఆశ్చర్యమేస్తుంది. పరిశుభ్రమైన ఆహారం స్వచ్ఛమైన నీరు, పారిశుద్ధ్యం లేకపోవడం వలన ప్రజల ఉత్పాదకతను ఆరోగ్యాన్ని వారి అభివృద్ధిని ప్రభుత్వాలు కుంటుపరుస్తున్నాయని చెప్పకతప్పదు. ఆరోగ్య సంరక్షణలో 66వ స్థానంలో మనదేశం ఉన్నది. అయితే మూడవ అతిపెద్ద మందుల తయారీ దేశం మనదే. ఇదే ఆర్థికపరమైన వైపరీత్యం. పేరుకేమో స్థూల జాతీయ ఉత్పతిరీత్యా ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ మనది. ఈ పెరుగుతున్నదాయాలు ఎవరి జేబుల్లోకి పోతున్నాయో పాలకులకు తెలియదా? అంతర్జాతీయ శ్రామిక సంస్థప్రకారం 2016-17లో 22.58 శాతం యువత నిరుద్యోగంలో ఉండగా 2020-21 నాటికి 28.26 శాతానికి పెరిగి ఆగస్టు 2021లో 32.03 శాతానికి పెరిగింది. ఇది నేడు 37 శాతంగా ఉంది. కేంద్ర ప్రభుత్వం ప్రకారం 13-35 మధ్య వయసు ఉన్నవారు యువత. వీరే దేశానికి వెన్నెముక. అటు ప్రభుత్వాలు ఇటు పెట్టుబడిదారులు మన యువశక్తిని ఉపయోగించుకోలేక జనాభా నిధిని దుర్వినియోగం చేస్తున్నారని ఇప్పటికైనా గ్రహించాలి. ప్రభుత్వం ప్రజల నుండి గడిస్తున్న ఆదాయాలు ఎవరి ప్రయోజనాల కోసం ఖర్చు చేస్తున్నారు. 2014లో స్థూల జాతీయోత్పత్తిలో కేవలం 1.2 శాతం ఆరోగ్యంపైన ఖర్చుపెట్టగా 2022 నాటికి 2.1 శాతానికి మాత్రమే పెరిగింది. స్థూల జాతీయోత్పత్తిలో విద్యపైన మన ప్రభుత్వాలు ఖర్చు పెట్టేది మూడు శాతం కన్నా తక్కువ. ప్రపంచ దేశాలలో విద్యపైన ఆరోగ్యంపైన అతి తక్కువగా ఖర్చుపెట్టుతున్నది మనదేశంలో మాత్రమే. సెంటర్ ఆఫ్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ ప్రకారం 2024 సంవత్సరాల వయసు వారిలో 63 శాతం నిరుద్యోగిత ఉన్నది. పనిచేసే వయసులో ఉన్నవారి శాతం పెరగడం యువశక్తి పెరుగుదలకు చిహ్నం. ఆర్థిక అభివృద్ధిలో క్రియాశీలకంగా పాలుపంచుకునేది దేశాన్ని ముందుకు నడిపించేది వారు. అటువంటి వారే నిరాశనిస్పృహలతో ఉంటే ఇక దేశానికి దిక్కెవరు? మన పాలకులు నమ్మినట్లుగా ఆర్థికాభివృద్ధి జరిగితే చాలదు. మనదేశ జనాభా ఉత్పత్తికారకంగానో వినియోగకారకంగాను సంపూర్ణంగా వినియోగించలేకపోవడం వలన జనాభా నిధిని దుర్వినియోగం చేస్తున్నాం. అసంఘటిత రంగంలోనే 94 శాతం శ్రామికులు జీవనోపాధి పొందుతున్నారు. వీళ్లందరూ తాత్కాలిక శ్రామికులు వీరికి ఉద్యోగ భద్రతగాని కనీస వేతన సదుపాయాలు గాని లేనందువలన తక్కువ జీవన ప్రమాణాలతో వస్తుసేవల వినియోగం ఆశించిన మేరకు చేయలేని వారిగా మిగిలారు. వీరి వినియోగం తక్కువగా ఉన్నప్పుడు వస్తు సేవలను డిమాండ్ లేనప్పుడు ఇంకా ఉత్పత్తి జరిగే అవకాశాలు తక్కువ. ఇది మరలా నిరుద్యోగానికి దారితీస్తుంది. కావున మనం జనాభా నిధిని దేశ భవిష్యత్తు కోసం సద్వినియోగం చేసుకోవాలి. ●

# అనవసర చట్టాలన్నింటినీ రద్దు చేస్తాం

## బజరంగ్‌దళ్, పిఎఫ్ఐలను నిషేధిస్తాం

### కేబినెట్ మొదటిసమావేశంలోనే హామీలన్నింటి అమలుకు సంతకం

### కాంగ్రెస్ మేనిఫెస్టో విడుదలచేసిన ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే

**బెంగళూరు, మే 2:** కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన అన్ని అసహజ చట్టాలను, ప్రజావ్యతిరేక చట్టాలన్నింటినీ రద్దుచేస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో వెల్లడించింది. మంగళవారం పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే ఎన్నికల మ్యానిఫెస్టోను విడుదలచేసారు. వ్యక్తులు,సంస్థలపై విద్వేషప్రసంగాలుచేసేవారిపైనా చర్యలు తీసుకుంటుందని, కులం, మతం ఆధారంగా కాదని మేనిఫెస్టోలో రూపొందించారు. భజరంగ్‌దళ్, పాపులర్‌ఫ్రంట్ ఆఫ్ ఇండియా వంటి మతపరమైన సంస్థలను నిషేధిస్తామని ప్రకటించింది. చట్టం, రాజ్యాంగాన్ని ఎవ్వరూ అతిక్రమించేందుకు వీలులేదని, భజరంగ్‌దళ్, పిఎఫ్ఐ లేదా ఇతర విద్వేషప్రచార సంస్థలపై ఆంక్షలు విధించాల్సిన అవసరం ఉందన్నారు. మెజార్టీ, లేదా మైనార్టీ మతాల్లో ఏసంస్థలయినా విద్వేషప్రచారంచేస్తే నిషేధానికి గురవుతాయని హెచ్చరించారు. ఎన్నికల్లో గెలిస్తే గృహజ్యోతి, గృహలక్ష్మి, అన్నభాగ్య, యువనిధి,యువశక్తి, మహిళాశక్తి పథకాలుకొనసాగిస్తామని ప్రకటించింది. మేనిఫెస్టోను సర్వజనగడ శాంతీయ తోట అంటే అన్ని మతాలకు శాంతియుత ఉద్యానవనంగా వెల్లడించింది. శక్తి పథకం కింద మహిళలందరికీ రాష్ట్రంలో కెఎస్ఆర్టీసి, బిఎంటిసి బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తామని గృహలక్ష్మి స్కీం కింద ప్రతి మహిళకు కుటుంబలో ఒకరికి నెలకు రెండువేల ఆర్థికసాయం అందుతుందన్నారు. ప్రభుత్వం పాలనకు వచ్చిన మొదటి కేబినెట్‌సమావేశంలో, ప్రభుత్వం ఏర్పాటయిన మొదటిరోజునే అమలుకు తీసుకువస్తామని ఖర్గే చెప్పారు. కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి సిద్దరామయ్య, కెపిసిసి అద్యక్షుడు డికెశివకకుమార్, ప్రతినిధి పవన్‌ఖేరాలు ఈ



కార్యక్రమంలో పాల్గొన్నారు. 200 యూనిట్లవరకూ ఉచిత విద్యుత్, నిరుద్యోగభృతి మూడువేల రూపాయలు పట్టభద్రులు, 1500 డిప్లొమా హోల్డర్లకుఇస్తామన్నారు.
పదికిలోల ఉచిత బియ్యం, మహిళలకు రెండువేల సాయం, మహిళలకు ఉచిత బస్‌ప్రయాణం వంటివి కీలకంగా హామీలిచ్చింది.

# భారీ హిమపాతంతో కేదార్‌నాథ్ యాత్రకు బ్రేక్



**డెహ్రాడూన్, మే 2:** చార్‌ధామ్ యాత్రకు ప్రతికూల వాతావరణం ఆటంకం కలిగిస్తోంది. రాబోయే రెండు మూడు రోజుల్లో ఉత్తరాఖండ్‌లోని భారీ హిమపాతం, వర్షాలు కురవనున్నట్లు భారత వాతావరణశాఖ హెచ్చరించింది. ముఖ్యంగా కేదార్‌ఘాట్‌లో ఈ వారంలో వాతావరణం ప్రతి కూలంగా ఉండబోతుందని హెచ్చరికలు చేసింది. ఈ నేపథ్యంలో ఉత్తరాఖండ్ ప్రభుత్వం అప్రమత్త మయింది. హిమాలయాల్లో భారీ వర్షంతో పాటు మంచు కురిసే అవకాశం ఉన్నందున రానున్న రెండు మూడు రోజుల్లో కేదార్‌నాథ్ ధామ్ సందర్శనకు వచ్చే యాత్రికులు జాగ్రత్తలు తీసుకోవాలిన రుద్రప్రయాగ్ జిల్లా మెజిస్ట్రేట్ మయూర్ దీక్షిత్ కోరారు. ప్రస్తుతం కేదార్‌నాథ్ ధామ్‌లో విపరీతంగా మంచు కురుస్తోందని, దీంతో సోన్‌ప్రయాగ్ నుంచి కేదార్‌నాథ్ వెళ్లేందుకు ప్రయాణికులకు అనుమతి లేదని అధికారులు స్పష్టం చేశారు. ప్రయాణికులందరు భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహిం చాలని, రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం జారీ చేసిన సూచనలు పాటించాలని సూచిం చారు. అటు, కేదార్‌నాథ్‌సందర్శనకు ఉత్తరాఖండ్ ప్రభుత్వం రిజిస్ట్రేషన్లను నిలిపివేసింది. భారీ హిమపాతం, వర్షం కారణంగా బద్రీనాథ్ జాతీయ రహదారిపై కొండచరియలు విరిగిపడ్డాయి. కొండచరియలు విరిగిపడే అవకాశం ఉన్న ప్రాంతాల వద్ద మట్టు సూచికలు ఏర్పాటు చేయాలని, రోడ్డుపై అడ్డంకులు వీలైనంత త్వరగా క్లియర్ అయ్యేలా తగిన సంఖ్యలో యంత్రాలను, కూలీ లను ఏర్పాటు చేయాలని నేషనల్ హైవేస్ అథా రిటీ ఆఫ్ ఇండియా, బోర్డర్ రోడ్ ఆర్గనైజేషన్, పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్ అధికారులను ఉత్తరా ఖండ్ ప్రభుత్వం ఆదేశించింది. మరోవైపు హిమాచల్ ప్రదేశ్‌లో సైతం రాబోయే రెండు మూడు రోజులు భారీ వర్షాలు కురుస్తాయని ఐఎండీ హెచ్చ రించింది. భారీ వర్షాలు, హిమపాతం సంభవిస్తాయని ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. గత 24 గంటల్లో హిమాచల్ ప్రదేశ్‌లో భారీ వర్షాలు కురిశాయి. కాంగ్రా జిల్లాలో అత్యధికంగా 58 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది.

## ఒక్కరోజులో కరోనా కేసులు 3318, మృతులు 10
## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,49,52,996

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే2:**భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 3318 కేసులు నమోదయ్యాయి. మృతి 10 మంది. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,52,996కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,43,77,257మంది కోలుకోగా 44,175 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,564చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుత దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.72 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 81,66,068కి చేరగా,80,13,621మంది వరకు కోలుకున్నారు.1,48,515మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 68,96,152కి చేరింది. అందులో 68,14,192మంది కోలుకున్నారు. 71,838మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 40,86,446కి చేరింది.అందులో 40,45,003మంది కోలుకున్నారు.40,349మంది మరణించారు.తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య36,08,892కి చేరింది.అందులో 35,68,324మంది కోలుకున్నారు. 38,070మంది మరణించారు.



## మహాత్మాగాంధీ మనుమడు అరుణ్‌గాంధీ కన్నుమూత

**కొల్హాపూర్, మే 2:** మహాత్మాగాంధీ మనుమడు అరుణ్‌గాంధీ 89వ ఏట పరమపదించారు. నవలారచయితగాను, సామాజిక రాజకీయ కార్యకర్తగాను పనిచేసిన అరుణ్‌గాంధీ అంత్యక్రియలను కూడా మంగళవారమే జరిపించాలనినిర్ణయించారు. అరుణ్‌గాంధీ కుమారుడు తుషార్‌గాంధీ మరణవార్తను ధృవీకరించారు. 1934 ఏప్రిల్ 14వ తేదీ దక్షిణాఫ్రికాలోని దర్బన్‌లో మణిలాల్‌గాంధీ, సుశీలా మష్రువాలాలకు జన్మించారు. స్వాతంత్య్ర సంగ్రామం పరంగా ఆయన తాత అడుగుజాడల్లోనే అరుణ్‌గాంధీ నడిచారు. కస్తూర్బా ది ఫర్గాటెన్ వుమన్, గ్రాండ్‌ఫాదర్ గాంధీ వంటి పుస్తకాలను కూడా ఆయన రచించారు. అరుణ్‌గాంధీకి కుమారుడు తుషార్‌గాంధీ, కుమార్తె అర్చనలతోపాటు నలుగురు మనుమలు కూడా ఉన్నారు. అలాగే మరో ఐదుగురు మునిమనుమలు కూడా గాంధీ కుటుంబలో ఉన్నారు. కొల్హాపూర్‌లోనే ఆయన అంత్యక్రియలను ఈరోజే నిర్వహిస్తున్నట్లు తుషార్‌గాంధీ తెలిపారు.

## విడాకులను వేడుకగా చేసుకున్న మహిళ!

**న్యూఢిల్లీ, మే 2:** ఓ విషాదకర వివాహ బంధాన్ని విడిచి పెట్టేందుకు విచారించక్కర్లేదు. ఎందుకంటే సంతోషంగా ఉండడానికి మీరు అర్హులు. మీ జీవితంపై నియంత్రణను మీ చేతుల్లో తీసుకోండి. మీకు మీ పిల్లల మెరుగైన భవిష్యత్తుకు కావాల్సిన మార్పులు తీసుకురండి. విడాకులు వైఫల్యం కానే కాదు! మీ జీవితాన్ని మలుపు తిప్పేది. మీ జీవితాల్లో సానుకూల మార్పులు తీసుకొచ్చేది. వైవాహిక బంధాన్ని వదిలి పెట్టి ఒంటరిగా ప్రయాణిం చేందుకు ఎంతో సాహసం కావాలి. కావున ధైర్య వంతులైన మహిళలు అంద రికీ నేను దీన్ని అంకితం చేస్తున్నాను అంటూ పెళ్లయి ఒంటరి జీవితాన్ని ఎంపిక చేసుకున్న పాలిని అనే మహిళ ఇతర మహిళలకు ఇచ్చిన సందేశం ఇది. ఇన్‌స్టాగ్రామ్‌లో ఆమె ఈ మేరకు ఓ పోస్ట్ పెట్టింది. విడాకులను ఓ వేడుకలా జరుపుకుని అందుకు సంబంధించిన ఫోటో షూట్ చేయించుకుంది. ఆ ఫోటోలతో ఇన్‌స్టా ఖాతాను నింపేసింది. తనకు 99 సమస్యలు ఉన్నాయంటూ, వాటిల్లో భర్త కూడా ఒక సమస్య కాకూడదని ఆమె కోటేషన్ పెట్టింది. ఎర్రటి డ్రెస్ ధరించి డైవర్స్‌డ్ అనే లెటర్స్‌ను పట్టుకుని దిగిన ఫోటోను షేర్ చేసింది. తన పెళ్లి సమయంలో భర్తతో దిగిన ఫోటోను మధ్యకు చింపేస్తూ మరో ఫోటోని షేర్ చేసింది. భర్త ఫోటోని కాలి కింద తొక్కి తనలో తానే ఆనందాన్ని అనుభవించింది. మొత్తానికి వైవాహిక బంధాన్ని తెంపుకోవాల్సి వస్తే విచారించడం వల్ల లాభం లేదని దాన్ని సంతోషంగా స్వీకరించడంటూ ఆమె సందేశాన్ని పంచింది.



## తండ్రి పేరు పాస్‌పోర్టులో అవసరం లేదు
## ఒంటరి మహిళ కేసులో ఢిల్లీ హైకోర్టు తీర్పు

**న్యూఢిల్లీ, మే 2:** బిడ్డ జన్మించకముందే వదిలి వెళ్లిపోయిన తండ్రి పేరును పాస్‌పోర్టులో చేర్చాల్సిన అవసరం లేదని ఢిల్లీ హైకోర్టు కీలక తీర్పు ఇచ్చింది. ఒక ఒంటరి మహిళ చేసుకున్న అభ్యర్థనను పరిశీలించిన కోర్టు ఈమేరకు పాస్‌పోర్టు అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. ఆమె మైనర్ కుమారుడి పాస్‌పోర్టులో నుంచి తండ్రి పేరును తొలగించాలని స్పష్టం చేసింది. బిడ్డ కడుపులో ఉండగానే తనను భర్త విడిచి వెళ్లిన కేసులో ఓ మహిళ ఢిల్లీ హైకోర్టులో ఈ పిటిషన్ వేశారు. తన మైనర్ కుమారుడి పాస్‌పోర్టులో తండ్రిపేరు అవసరం లేదని, ఆమేరకు పాస్‌పోర్టు అధికారులను ఆదేశించాలని ఆమె కోర్టును అభ్యర్థించారు. తన కొడుకు పెంపకం బాధ్యతలు పూర్తిగా తానే చూసుకున్నానని పిటిషన్‌లో పేర్కొన్నారు. అయితే, అప్పటికే తన కుమారుడికి చేసిన పాస్‌పోర్టులో తన భర్త పేరు ఉండటంతో..దానిని తొలగించి కొత్తది జారీ చేసేలా ఆదేశాలివ్వాలని ఆమె కోరారు. ఈ పిటిషన్‌ను పరిశీలించిన జస్టిస్ ప్రతిభా ఎం సింగ్ ఈమేరకు తీర్పు ఇచ్చారు. 'తండ్రి బిడ్డను పూర్తిగా వదిలివెళ్లిన కేసు ఇది.మైనర్ కుమారుడి పాస్‌పోర్టు నుంచి తండ్రి పేరు తొలగించి కొత్తది జారీ చేయాలని అధికారులను ఆదేశిస్తున్నాం. ఇలాంటి ప్రత్యేక పరిస్థితుల్లో తండ్రి పేరును తొలగించడంతోపాటు ఇంటిపేరునూ మార్చుకోవచ్చు అని కోర్టు ఆదేశించింది.

# దివాలా ప్రక్రియకు 'గోఫస్ట్' ఎయిర్‌లైన్స్

**న్యూఢిల్లీ, మే 2:** దేశీయ విమానసేవలు అందించే గోఫస్ట్ ఎయిర్‌లైన్స్ దివాలాప్రక్రియకు చేరుకుంది. విమానసేవలన్నింటినీ బంద్‌చేయడంతో సుమారు 60వేలమంది ప్రయాణీకులపై ప్రభావంపడుతోంది. నిధుల కొరత ఎదుర్కొంటున్నట్లు వెల్లడించిన గోఫస్ట్ ఈనెల 3,4 తేదీల్లో అన్ని విమానసర్వీసులను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు తెలిపింది. ఈ రెండురోజుల్లోనే సుమారు 60వేలమంది ప్రయాణీకులకు ఎఫెక్ట్‌పడిందని మార్కెట్ వర్గాలుచెపుతున్నాయి. వాడియా గ్రూప్‌కు చెందిన ప్రముఖ ఎయిర్‌లైన్స్ గోఫస్ట్ నిధుల కొరతతో ఉంది. ఈ సమస్య తీవ్రతరం కావడంతో మే 3,4 తేదీల్లో సర్వీసులను నిలిపివేస్తున్నట్లు ప్రకటించి జాతీయ కంపెనీ లా ట్రిబ్యునల్ వద్ద స్వచ్ఛంద దివాలాపరిష్కారంకోసం దరఖాస్తుచేసినట్లు ఎయిర్‌లైన్స్ సిఇఒ కౌశిక్‌ఖోనా వెల్లడించారు. ప్రాట్ అండ్ విట్నీసంస్థనుంచి ఇంజన్ల సరఫరాలో జాప్యం కారణంగా సమస్యలు వచ్చాయని, నిధులకొరతకు అదే కారణమని సిఇఒ వెల్లడించారు. గోఫస్ట్‌వద్ద ఉన్న ఎ320 నియో విమానాలన్నీ ప్రాట్ అండ్ విట్నీ ఇంజన్లతోనే ఉన్నాయి. ఇండిగోవద్ద మాత్రం ఇతర కంపెనీల ఇంజన్లు ఉన్నాయి. అందువల్లనే సమస్యలు లేవని తెలుస్తోంది. నిధులకొరతకారణంగా 28 విమానాలు నిలిచిపోయాయయని కౌశిక్ తెలిపారు. సంస్థ ప్రయోజనాలమేరకే దివాలా ప్రక్రియకువెళ్లాల్సివచ్చిందని సిఇఒ తెలిపారు. గోఫస్ట్ ఎయిర్‌లైన్స్ ఈ



ఏడాది మార్చినెలలో 8.95 లక్షలమందిప్రయాణీకులను వివిధ రూట్లలో తీసుకు వెళ్లింది. ఏప్రిల్ డేటా ఇంకా రాలేదు. ఇపుడు రెండురోజులపాటు విమానాలు నిలిపివేస్తే సుమారు 60వేలమంది ప్రయాణీకులకు ఇబ్బందులు ఎదురవుతాయి.వేసవిలో ప్రతిరోజు 220 విమానసర్వీసులు నడిపేందుకు గోఫస్ట్‌కు అనుమతులున్నాయి. రద్దయినసేవల్లో టికెట్లు బుక్‌చేసుకున్నవారికి సంస్థనుంచి సందేశాలు వస్తాయి. ప్రత్యామ్నాయ మార్గాలు ఏర్పాటుచేస్తుంది. డిజిసిఎ నిబంధనలప్రకారం ఫ్లైట్ రద్దుచేస్తే టికెట్ వాపసుచేయాలి.

## కర్ణాటక కాంగ్రెస్ సభలో శివరాజ్‌కుమార్!



**బెంగళూరు, మే 2:** కన్నడ రాజకీయాల్లో ఆసక్తికర పరిణామం చోటు చేసుకుంది. సీనియర్ హీరో శివరాజ్‌కుమార్ కాంగ్రెస్ సభలో దర్శనమిచ్చారు. చిత్రదుర్గలో నిర్వహించిన కాంగ్రెస్ ఎన్నికల ప్రచార సభలో శివరాజ్‌కుమార్ పాల్గొన్నారు. తాను రాహుల్ గాంధీ అభిమానిగా ఈ రోజు ఇక్కడికి వచ్చానని చెప్పారు. రాహుల్ ఇటీవల భారత్ జోడో యాత్రతో దేశవ్యాప్తంగా పాదయాత్ర చేపట్టారని, ఈ యాత్ర తనను ఎంతగానో ఆకట్టుకుందని అన్నారు. కాంగ్రెస్ సభలో శివరాజ్‌కుమార్ కనిపించడానికి ఒక కారణముంది. ఆయన భార్య గీత మూడు రోజుల కిందట కాంగ్రెస్ పార్టీలో చేరారు. గీతా రాజ్‌కుమార్ సోదరుడు మధు బంగారప్ప ప్రస్తుతం సోరబ్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. బిజెపి తరఫున వీరి సోదరుడు, సిట్టింగ్ ఎమ్మెల్యే కుమార్ బంగారప్ప బరిలో నిలవడం గమనార్హం. వీరంతా మాజీ ముఖ్యమంత్రి సారెకొప్ప బంగారప్ప పిల్లలు కావడం విశేషం. ఇక కర్ణాటక ఎన్నికల ప్రచార పర్వం క్లైమాక్స్‌కు చేరింది. ప్రధాన పార్టీల తరఫున అగ్రనేతలు, స్టార్ క్యాంపెయినర్లు సుడిగాలి ప్రచారంతో రాష్ట్రాన్ని చుట్టేస్తున్నారు. బిజెపి తరఫున చాలా రోజులుగా ప్రముఖ హీరో కిచ్చా సుదీప్ ప్రచారం చేస్తున్నారు. ఇప్పుడు కాంగ్రెస్ తరఫున రాజ్‌కుమార్ రంగంలోకి దిగారు.

## తీహార్ జైలులోనే గ్యాంగ్‌స్టర్ టిల్లు హత్య

**న్యూఢిల్లీ, మే 2:** దేశరాజధానిని ఒకప్పుడు ఏలిన టాప్ గ్యాంగ్‌స్టర్ సునిల్ అలియాస్ టిల్లు తజ్‌పూరియాను తీహార్‌జైలులో ఆతని ప్రత్యర్థులు పొడిచి హత్యచేసారు. మంగళవారం ఉదయం టిల్లు హత్య జరిగినట్లు జైలు అధికారులు నిర్ధారించారు. ప్రత్యర్థి గ్యాంగ్ స్టర్ జితేందర్ మాన్ అలియాస్ గోగి హత్య కేసులో ప్రధాన నిందితుడు. రోహిణి కోర్టు కాంప్లెక్స్‌లో 2021 సెప్టెంబరులో గోగిని దారుణంగా కాల్పులుజరిపిన హత్యచేసిన కేసులో టిల్లు ప్రధాననిందితుడుగా పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదుచేసారు. గడచిన 15 రోజుల్లో తీహార్‌జైలులో రెండో గ్యాంగ్‌వార్ సంఘటన జరిగింది. గతనెల 14వ తేదీ ప్రమాదకరమైన గ్యాంగ్‌స్టర్‌ప్రిన్స్ తెవాటియాను ఆతని సహచర ఖైదీలే తీహార్‌జైలులో హత్యచేసారు. తేవాటియా గతంలో 16 కేసుల్లో నిందితుడు. హత్య, హత్యాయత్నం వాయవ్య ఢిల్లీలో సంచలనం కలిగించిన మరొక కేసులో నిందితుడుగా ఉన్నాడు. జైలు అధికారుల వివరాలప్రకారం 33 ఏళ్ల తాజ్‌పురియా హైసెక్యూరిటీ జైలువార్డులోనే ఉంచినట్లు తెలిపారు. నలుగురుఖైదీలు ఆతనిపై దాడిచేసారని, అదే వార్డులో మొదటి అంతస్తులో వీరిని ఉంచినట్లు తెలిపారు. సునిల్ టిల్లును అధునాతన పదునైన ఆయుధంతో దాడిచేసారని తెలిపారు. ఇనుపగ్రిల్‌ను కోతకోసి మొదటి అంతస్తునుంచి కిందికి వచ్చి టిల్లును హత్యచేసినట్లు తెలిపారు. వారిని దీపక్ అలియాస్ టిటార్, యోగేష్ అలియాస్ తుండా, రాజేష్, రియాజ్‌ఖాన్‌లుగా గుర్తించారు. వీరంతా గోగి గ్యాంగ్ సభ్యులని తెలిపారు. మొదటి అంతస్తునుంచి వారికి ఇచ్చిన బెడ్‌షీట్లన్నింటినీ తాడుగాచేసుకుని కిందికి దూకి వచ్చారని అన్నారు. సంఘటన జరిగిన వెంటనే టిల్లును సమీపంలోని దీన్‌దయాల్ ఉపాధ్యాయ్ ఆసుపత్రికి తరలించామని తెలిపారు. డిడియు ఆసుపత్రిలో చికిత్సలో ఉండగానే మృతిచెందినట్లు తెలిపారు. మరో నిందితుడు రోహిత్‌కూడా చికిత్సపొందుతున్నాడని, ప్రమాదంలేదని తెలిపారు.



## డికె శివకుమార్‌కు తృటిలో తప్పిన ప్రమాదం



**బెంగళూరు, మే 2:** కర్ణాటక కాంగ్రెస్ అధ్యక్షుడు డికె శివకుమార్ ప్రయాణిస్తున్న హెలికాప్టర్ ప్రమాదానికి గురైంది. ఈ ప్రమాదం నుంచి ఆయన తృటిలో తప్పించుకున్నారు. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ప్రచారం కోంస ముళ్‌బాగల్ అనే ప్రాంతానికి వెళ్తుండగా ఆయన హెలికాప్టర్‌ను పక్షి ఢీకొట్టింది. దీంతో హెలికాప్టర్ అద్దం పగిలింది. దీంతో హెలికాప్టర్‌ను బెంగళూరు హెచ్ఎఎల్ విమానాశ్రయంలో అత్యవసరంగా ల్యాండింగ్ చేసినట్లు తెలిసింది. ఈ ఘటనలో ఆయనతో పాటు ప్రయాణిస్తున్న ప్రయాణికుడితో పాటు పైలట్‌కు స్వల్ప గాయాలయ్యాయి. ఈ ప్రమాదంపై డికె శివకుమార్ ట్వీట్ చేశారు. ఎన్నికల ప్రచారం కోసం జక్కూరు నుంచి ముళ్‌బాగల్‌కు వెళ్తుండగా హెలికాప్టర్ టేకాఫ్ అయిన కొద్ది క్షణాలకే ప్రమాదం జరిగిందన్నారు. కన్నడ ప్రజల ఆశీర్వాదం వల్ల తాను ప్రమాదం నుంచి బయటపడ్డానని పేర్కొన్నారు. తనతో పాటు ప్రయాణిస్తున్న ప్రయాణికుడికి, పైలట్‌కు స్వల్ప గాయాలయ్యాయని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. పైలట్ అప్రమత్తమై ఎమర్జెన్సీ ల్యాండింగ్ చేయడంతో సురక్షితంగా బయటపడ్డామని పేర్కొన్నారు. ప్రస్తుతం రోడ్డు మార్గంలో ఎన్నికల ప్రచారానికి వెళ్తున్నట్లు తెలిపారు.

## జెడ్డానుంచి అహ్మదాబాద్‌కు చేరిన సూడాన్ భారతీయులు



**అహ్మదాబాద్,మే 2:** సూడాన్‌లో కొనసాగుతున్న అంతర్గతపోరులో చిక్కుకున్న భారతీయులను దశలవారీగా స్వదేశానికి విదేశాంగ శాఖ తరలిస్తోంది. జెడ్డానుంచి బయలుదేరిన ప్రత్యేక విమానం 231 మంది భారతీయులతో అహ్మదాబాద్ ఎయిర్‌పోర్టుకు చేరింది. వీరిలో 208 మంది గుజరాత్ వాసులే ఉన్నారు. కేంద్రం చేపట్టిన ఆపరేషన్‌కావేరి కింద వీరందరినీ అహ్మదాబాద్ ఎయిర్‌పోర్టుకు తీసుకువచ్చారు. గుజరాత్ హోంశాఖ సహాయ మంత్రి హర్ష్‌సంఘవి వీరందరికీ ఎయిర్‌పోర్టులో స్వాగతం పలికారు. ఆపరేషన్‌కావేరి కింద భారత్ ఇప్పటివరకూ వివిధ ఉద్రిక్తతలున్న జోన్లనుంచి భారతీయులను ఓడరేవులద్వారాను, విమానాల్లోను తరలిస్తోంది. ఖర్టూమ్ ఇతర ఘర్షణల ప్రాంతాల్లోని భారతీయులను పోర్ట్‌సూడాన్‌నుంచి జెడ్డాకు తరలించింది. ఆ తర్వాత వారిని భారతీయ నౌకలు, ఎయిర్‌ఫోర్స్ ప్రత్యేక విమానాల్లో తీసుకువస్తోంది. జెడ్డానుంచి వారందరినీ వాణిజ్యవిమానాలు లేదా ఎయిర్‌ఫోర్స్ విమానాల్లో తరలిస్తోంది. జెడ్డా, పోర్ట్‌సూడాన్‌లలో ప్రత్యేక కంట్రోల్‌రూమ్‌లు ఏర్పాటుచేసింది. ఢిల్లీలోని విదేశాంగశాఖ కార్యాలయాలతో ఖర్టూమ్ ఎంబసీ అదికారులు టచ్‌లో ఉంటూ ఎప్పటికప్పుడు నివేదికలిస్తున్నారు. సూడాన్‌లో జరుగుతున్న ఆధిపత్యపోరులో ఇప్పటివరకూ 400 మందికిపైగా మరణించినట్లు తేలింది.

## అభ్యంతరకర ట్వీట్‌పై భారత్‌కు ఉక్రెయిన్ క్షమాపణ



**కీవ్, మే 2:** కాళికాదేవిని కించపరుస్తూ చేసిన ట్వీట్‌పై ఉక్రెయిన్ క్షమాపణలు తెలిపింది. జరిగిన తప్పిదానికి చింతిస్తున్నామని ఉక్రెయిన్ విదేశాంగశాఖ ఉపమంత్రి ఎమిన్ జాపరోవా తెలిపారు. భారతీయ సంస్కృతిని ఉక్రెయిన్ ప్రజలు ఎల్లప్పుడూ గౌరవిస్తారని, భారత్ నుంచి ఉక్రెయిన్‌కు అందుతున్న మద్దతును అభినందిస్తున్నామని ట్వీట్ చేశారు. పరస్పర గౌరవం, స్నేహభావంతో భారత్‌తో సహకారాన్ని మరింత పెంచుకునేందుకు కట్టుబడి ఉన్నామని ఆమె పేర్కొన్నారు. పేలుడు పొగలో కాళీదేవత చిత్రాన్ని అభ్యంతరకరంగా ఎడిట్ చేసి ఉక్రెయిన్ రక్షణశాఖ ఓ ట్వీట్ చేసింది. దానిపై హిందూ సమాజం నుంచి తీవ్ర నిరసన వ్యక్తమైంది. ఈ క్రమంలోనే ఉక్రెయిన్ దిద్దుబాటు చర్యలు చేపట్టింది. ఇప్పటికే తమ ట్వీట్ల నుంచి ఆ చిత్రాన్ని తొలగించింది. గత నెలలో ఎమిన్ జాపరోవా భారత్‌లో పర్యటించారు. ఉక్రెయిన్‌పై రష్యా దాడుల తర్వాత ఆ దేశం నుంచి ప్రతినిధులు భారత్‌లో అధికారికంగా పర్యటించడం అదే తొలిసారి.

## ప్రపంచదేశాల్లో 68.72 కోట్లకుచేరిన వైరస్ కేసులు
## 68.66 లక్షలకు చేరిన కరోనా మరణాలు

**జెనీవా, మే 2:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు మళ్లీపెరుగుతున్నాయి. కరోనా వేరియంట్లు, ఆపై ఉపవేరియంట్లతోపాటు ఇన్‌ఫ్లుయేంజా కేసులు కూడాపెరుగుతుండటంతో తీరప్రాంత దేశాల వాసులు కలవరం వ్యక్తంచేస్తున్నారు. చప్రపంచ వ్యాప్తంగా మంగళవారం నాటికి 68.72 కోట్లమందికి కరోనాసోకి వారిలో 68.66 లక్షలమందిచనిపోయారు. మరో 39,389మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 65.97 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.06 కోట్లమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే ఉన్నారు. యూరోప్ దేశాల్లో కరోనా బాధితులు 24.88 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 20.52 లక్షలమందిచనిపోయారు. మరో 6417 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.46 కోట్లకుపైగా నమోదుకాగా మరో 21.41 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.62 కోట్లమందికి కరోనాసోకి వారిలో 16.29 లక్షలమందిచనిపోయారు. మరో 6536 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 12.19 కోట్లకుపైగా నమోదుకాగా మరో 26.24 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాడుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 21.66 కోట్లమందికి వైరస్‌సోకి 15.44 లక్షలమంది చనిపోయారు. మరో 15,657 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 20.05 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.45 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో 6.85 కోట్లమందికికరోనాసోకి వారిలో 13.54 లక్షలమందిచనిపోయారు. మరో 10,142 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.64 కోట్లకుపైగా నమోదుకాగా మరో 7,57,189 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 2,58,719 మందిచనిపోయారు. రికవరీలు 1.21 కోట్లకుపైగా నమోదయితే మరో 4,75,761మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. ఇక 19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే మొత్తం 1.42 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 27,278 మందిచనిపోయారు. రికవరీలు 1.40 కోట్లకపైగా నమోదుకాగా మరో 1.35,186 మందిపరిస్థితి విషమంగా ఉన్నట్లు తేలింది.

## క్వాడ్‌ను విస్తరించే యోచన లేదు : అమెరికా
## 24న కూటమి అధినేతల సమావేశం

**వాషింగ్టన్, మే 2:** క్వాడ్ కూటమిని విస్తరించే ఉద్దేశం లేదని అమెరికా అధ్యక్ష భవనం ప్రకటించింది. వైట్‌హౌస్ మీడియా కార్యదర్శి కరీన్ జీన్‌పియర్ ఈ విషయాన్ని వెల్లడించారు. గత రెండేళ్ల నుంచి దేశాధినేతల స్థాయిలో క్వాడ్ సమావేశాలు నిర్వహించే



సంప్రదాయం ప్రారంభమైంది. అందులో భాగంగా మే 24న క్వాడ్ దేశాధినేతల మూడో సదస్సు సిడ్నీలో జరగనున్నది. ఈ సదస్సులో అమెరికా అధ్యక్షుడు జోబైడెన్, ఆస్ట్రేలియా ప్రధాని స్కాట్ మారిసన్, జపాన్ ప్రధాని ఫుమియోకిషిదా, భారత ప్రధాని నరేంద్రమోడీ పాల్గొంటారు. ఈ అంశంపై వైట్‌హౌస్ ప్రతినిధి కరీన్ మాట్లాడుతూ..ప్రస్తుతం క్వాడ్ కూటమిని విస్తరించే ఉద్దేశం లేదని, కేవలం కూటమి అభివృద్ధి కోసం కృషి చేస్తామని తెలిపారు. ఈ సదస్సులో పర్యావరణం, ఆరోగ్యం, మౌలిక సదుపాయాలు లాంటి అంశాలపై చర్చించనున్నట్లు తెలిపారు. కూటమిలో ఇతర దేశాలను చేర్చుకోకపోయినా. .ఇండోపసిఫిక్ భాగస్వాములతో కలిసి పని చేయడానికి లభించే అవకాశాలను స్వాగతిస్తామన్నారు. ఇండోపసిఫిక్‌లో మారిటైమ్ డొమైన్ అవేర్‌నెస్‌పై అవగాహన కల్పించేందుకు ఇతర భాగ స్వాములతో క్వాడ్ పని చేయాలనుకుంటోందని ఆమె పేర్కొన్నారు.

## వలస కార్మికులవల్లనే గోవాలో పెరుగుతున్న నేరాలు!
### ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్

**పనాజి, మే 2:** గోవాలో 90శాతం నేరాలన్నీ వలసకార్మికులవల్లనే జరుగుతున్నాయని ముఖ్యమంత్రిప్రమోద్‌సావంత్ ప్రకటించారు. బీహార్,ఉత్తరప్రదేశ్ ఇతర ప్రాంతాలనుంచి వచ్చి, కార్మికుల వల్లనే నేరాలు పెరిగాయని, వీరిని నియమించుకునేముందు కాంట్రాక్టర్లు విధిగా లేబర్ కార్డు పొందాలని సూచించారు. పనాజిలో మేడే సందర్భంగా ఈ



వ్యాఖ్యలుచేసిన సీఎం కేవలం వలసకార్మికులవల్లనే నేరాలు జోరుగా నమోదవుతున్నట్లు వెల్లడించారు. ఇకపై రాష్ట్రంలో పనిచేసే ప్రతి కార్మికుడు కార్మికశాఖ జారీచేసే లేబర్‌కార్డును విధిగా తీసుకోవాలనికోరారు. ప్రైవేటు, అసంఘటిత రంగంలో పనిచేస్తున్న పారిశ్రామిక కార్మికులందరికీ లేబర్‌కార్డులు ఇస్తున్నట్లుప్రకటించారు. అంతేకాకుండా ఈ కేటగిరీ కార్మికులందరికీ సంక్షేమ కార్యక్రమాలు అమలవుతాయన్నారు. గోవాలో నేరాలుచేసిన వలసకార్మికులు వారి సొంతరాష్ట్రాలకు వెళ్లిపోతున్నారని దీనివల్ల వారిని పట్టుకోవడం కూడా కష్టం అవుతున్నదన్నారు. ఇందుకోసం రాష్ట్రప్రభుత్వం రెండు ఎన్‌జిఒలును ఎంపికచేసి వారికి కార్డులజారీ బాధ్యతలను అప్పగించిందన్నారు. ఒకసారి కార్డులుజారీచేస్తే వారి డేటాబేస్ ఆధారంగా నేరస్తులను సులువుగా పట్టుకోవచ్చన్నారు. పోలీసులకు కూడా వారిని గుర్తించడం సులువవుతుందన్నారు.

## వృద్ధులకు రాయితీ రద్దు వల్ల రైల్వేశాఖకు రూ.2242 కోట్ల అదనపు ఆదాయం

**న్యూఢిల్లీ, మే 2:** వయోవృద్ధులకు కల్పించిన రాయితీలు తొలగించడం వల్ల రైల్వేశాఖకు 2022..23 ఆర్థిక సంవత్సరంలో రూ.2242 కోట్లు అదనంగా సమకూరిందని అధికారులు పేర్కొన్నారు. దేశంలోకి కరోనా మహమ్మారి ప్రవేశించిన అనంతరం 2020 మార్చి నుంచి వయోవృద్ధులు, ట్రాన్స్‌జెండర్లకు గతంలో కల్పించిన రాయితీలను రైల్వేశాఖ రద్దు చేసింది. దాంతో, 2020 మార్చి 20 నుంచి 2022 మార్చి 31 వరకు రైల్వేశాఖకు రూ.1500 కోట్ల అదనపు ఆదాయం సమకూరింది. సమాచార హక్కు చట్టం(ఆర్‌టిఐ) కింద మధ్యప్రదేశ్‌కు చెందిన చంద్రశేఖర్‌గౌర్ చేసుకున్న 60 యేళ్ల పైబడిన పురుషులను, 58 యేళ్ల పైబడిన మహిళలను రైల్వేశాఖ వయోవృద్ధులుగా గుర్తిస్తుంది. మహిళలకు అన్ని రకాల రైల్వే టికెట్లలో 50 శాతం రాయితీ కల్పించేది. పురుషులు, ట్రాన్స్‌జెండర్లకు 40 శాతం రాయితీ కల్పించేది.

## తెలుగు విశ్వవిద్యాలయంలో స్వల్పకాల కోర్సులు

**హైదరాబాద్ (నాంపల్లి), మే 2, ప్రభాతవార్త :** పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలోని డిజైన్ విభాగం, లలితకళాపీఠం ఆధ్వర్యంలో వేసవి సెలవులను దృష్టిలో పెట్టుకొని వివిధ విభాగాల్లో 10 స్వల్పకాలపు కోర్సు లను నిర్వహిస్తున్నట్లు విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ భట్టురమేష్ తెలిపారు. మే 15 నుండి జూలై 15 వరకు 2 నెలల కాలవ్యవధిలో నిర్వహించే ఒక్కొక్క కోర్సు లలో 15మంది విద్యార్థులకు ప్రవేశం కల్పించనున్నట్లు వివరించారు. కంప్యూటర్ బేసిక్స్; డిజిటల్ మార్కెటింగ్; స్పోకెన్ ఇంగ్లీష్; డ్రాయింగ్ అండ్ పెయింటింగ్; స్కల్పచర్ అండ్ మోడలింగ్; ఫోటోగ్రఫీ; వీడియో ఎడిటింగ్; గ్రాఫిక్ డిజైన్ అండ్ గేమ్ వెబ్‌డిజైన్; యానిమేషన్ అండ్ గేమ్ డిజైన్; ఆటోకాడ్ అండ్ ఇంటీరియర్ డిజైన్, యూజర్ ఎక్స్‌పీరియన్స్ డిజైన్ (యుఐ/యుఎక్స్) కోర్సు లను ప్రవేశ పెట్టబోతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఆయా కోర్సుల్లో చేరదలచుకొన్న ఔత్సాహికులు ప్రవేశం పొందడానికి అర్హత 10వ తరగతి పాసై ఉండాలని, మరింత పూర్తి సమాచారం కోసం స్వయంగా తెలుగు విశ్వవిద్యాలయం మొబైల్ నంబర్లు 8125404341/ 8688303772లో లేదా విశ్వవిద్యాల యం వెబ్‌సైట్ డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు. తెలుగుయూనివర్సిటీ.ఎసి.ఇన్ నుండిగానీ పొందవచ్చునని రిజిస్ట్రార్ తెలిపారు.

## జూన్ 1న డిఇఇసెట్ పరీక్ష

### 22వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ

**హైదరాబాద్, మే 2, ప్రభాతవార్త:** డిప్లమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ (డీఈఈ)లో ప్రవేశాల కోసం నిర్వహించే డీఈఈసెట్-2023 పరీక్షను జూన్ 1న నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన దరఖాస్తులను ఆన్‌లైన్‌లో మే 22 వరకు స్వీకరించనున్నట్లు డీఈఈసెట్-2023 కన్వీనర్ ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు డీఈఈసెట్ అధికారిక వెబ్‌సైట్‌లో పూర్తి సమాచారాన్ని చూసి అభ్యర్థులు దరఖాస్తులను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని పేర్కొన్నారు. డిప్లమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్(డీఈఐఈడీ) మరియు డిప్లమా ఇన్ ప్రీస్కూల్ ఎడ్యుకేషన్(డీపీఎస్ఈ) కోర్సుల్లో 2023-25 విద్యా సంవత్సరానికి గల ప్రవేశాల కోసం కోసం డీఈఈసెట్- 2023ని నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. డీఈఈసెట్ పరీక్షను తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ మీడియంలో పరీక్షను నిర్వహించనున్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు డైట్ కాలేజీల్లో ప్రవేశాలను చేపట్టనున్న విషయం తెలిసిందే. డీఈఈసెట్-2023కి సంబంధించి దరఖాస్తు చేసుకోవాలనుకునే అభ్యర్థులు తమ దరఖాస్తులను ఆన్‌లైన్‌లోనే సమర్పించాలని కన్వీనర్ సూచించారు.

## శంషాబాద్ ఎయిర్‌పోర్టులో బంగారం పట్టివేత

**శంషాబాద్, మే 2, ప్రభాతవార్త :** చాక్లెట్ల మధ్యన బంగారాన్ని అమర్చి స్మగ్లింగ్ చేస్తున్న వ్యక్తుల గుట్టు రట్టు చేసి శంషాబాద్ ఎయిర్ పోర్టులో కస్టమ్స్ అధికారులు భారీగా బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. శంషాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో మంగళవారం ఈ సంఘటన చోటు చేసుకుంది. దుబాయ్ నుండి హైదరాబాద్ వచ్చిన ఇదనదరు ప్రయాణికులు చిన్నపిల్లలు తినే చాక్లెట్లలో బంగారాన్ని అమర్చి స్మగ్లింకు పాల్పడుతున్నారు. కస్టమ్స్ అధికారులు నిర్వహించిన తనిఖీల్లో వీరి గుట్టు రట్టయింది. చాక్లెట్లలో దాచి తీసుకొని వసున్న 269 గ్రాముల బంగారాన్ని కస్టమ్స్ అధికారులు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. అంతర్జాతీయ మార్కెట్లో ఈ బంగారం విలువ 16లక్షల 50వేల రూపాయలు ఉంటుందని తెలిపారు. బంగారం స్మగ్లింగ్‌కు పాల్పడుతున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.


కస్టమ్స్ అధికారులు స్వాధీనం చేస్తుకున్న బంగారం

## ఇసెట్ దరఖాస్తుల గడువు పొడిగింపు

### 8వ తేదీ వరకు దరఖాస్తుల స్వీకరణ

**హైదరాబాద్, మే 2, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఇంజనీరింగ్ కోర్సుల్లో ద్వితీయ సంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించే ఈసెట్-2023 పరీక్షకు దరఖాస్తు చేసుకోవడానికి గడువును పెంచారు. మే 8 వరకు దరఖాస్తులను ఆన్‌లైన్‌లో స్వీకరించనున్నట్లు కన్వీనర్ ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటి వరకు 21,586 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఈసెట్-2023 పరీక్షను మే 20న మూడు సెషన్‌లలో ఒకేరోజు నిర్వహించనున్నారు.

## నీటిగుంతలోపడి బాలుడు మృతి

### జూబ్లీహిల్స్ రోడ్‌నెంబర్ 45లో ఘటన

**హైదరాబాద్, మే 2, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో నీటిగుంతలు చిన్నారుల పాలిట శాపంగా మారుతున్నాయి. జీహెచ్ఎంసి అధికారుల నిర్లక్ష్యంతో ప్రాణాలు బలవుతున్నాయి. నాలుగు రోజుల క్రితం సికింద్రాబాద్ కళాసిగూడలోని నాలాలో మౌనికి అనే చిన్నారి మృతి చెందిన ఘటన అందరినీ కలిచి వేసిన సంగతి తెలిసిందే. ఈఘటననుంచి తేరుకోకముందే హైదరాబాద్‌లో ఇలాంటి ఘటనే మరొకటి జరిగింది. జూబ్లీహిల్స్ రోడ్‌నెంబర్ 45లో నీటిగుంతలో పడి ఆరేళ్లబాలుడు వివేక్ చనిపోయాడు. స్నేహితులతో ఆడుకుంటుండగా ప్రమాదవశాత్తు గుంతలో పడి మునిగిపోయాడు. అక్కడికి దగ్గర్లోనే ఉన్న బాలుడి తల్లిదండ్రులు వచ్చి బయటకు తీసేలోగా ఊపిరి అందక కన్నుమూశాడు. రోడ్డుపై నిలిచే వరద నీటిని తొలగించడం కోసం తీసిన గుంత ఈప్రమాదానికి కారణమైంది. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఆగుంత నిండిపోయిందని దానిపై ఉన్న కర్రమీదికి ఎక్కే ప్రయత్నంలో పట్టుతప్పి వివేక్ నీటిగుంతలో పడిపోయినట్లు తోటి చిన్నారులు చెబుతున్నారు. బతుకుదెరువు కోసం వివేక్ ఫ్యామిలీ ఏడేళ్ల క్రితం కాకినాడ నుంచి హైదరాబాద్‌కు వలస వచ్చింది. బాబు తండ్రి భీమా శంకర్ బంజారా హిల్స్‌లోని ఒబైక్ షోరూం వాచ్‌మెన్‌గా పనిచేస్తున్నాడు. అధికారుల నిర్లక్ష్యం తోనే ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

**కొత్తబట్టల కోసం మారాం చేశాడు : వివేక్ తల్లి**

ఉదయం స్నానం చేశాక కొత్తబట్టలు వేయాలని మారం చేశాడని వివేక్ తల్లి చెప్పింది. పుట్టినరోజు నాడు తొడుగుతానని చెప్పినా వినకపోవడంతో కొత్తబట్టలు వేసి తానుపనికి వచ్చానని అదే తనకు చివరిచూపు అవుతుందని అనుకోలేదంటూ కన్నీరుమున్నీరుగా రోదించింది. ఈప్రమాదంపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## ఓపెన్ స్కూల్ సొసైటీ ఇంటర్ ఎకనామిక్స్ పరీక్ష రద్దు

**హైదరాబాద్, మే 2, ప్రభాతవార్త:** తెలంగాణలో ఓపెన్ స్కూల్ సొసైటీ అధ్వడ ర్యంలో జరుగుతున్న ఇంటర్మీడియట్ ఎకనామిక్స్ పరీక్షను రద్దు చేసినట్టు సొసైటీ డైరెక్టర్ తెలిపారు. మంగళవారం నిర్వహించిన తెలుగు మీడియంకు సంబంధించిన ఎకనామిక్స్ సబ్జెక్ట్ కోడ్ 318ను రద్దు చేస్తున్నట్టు తెలిపారు. మంగళవారం జరిగిన తెలుగు మీడియం పరీక్షకు బదులుగా ఇంగ్లీష్ మీడి యం ప్రశ్నాపత్రం ఇచ్చిన నేపథ్యంలో పరీక్షను రద్దు చేసినట్టు తెలిసింది. పరీక్షను తిరిగి ఈ నెల 13న నిర్వహించనున్నట్టు ఆయన పేర్కొన్నారు. 1

## రాష్ట్రంలో కరోనా తాజా కేసులు - 44

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 2:** రాష్ట్రంలో కరోనా పాజిటీవ్ కేసులు మెల్లిగా పెరుగుతున్నాయి. మంగళవారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 44 పాజిటీవ్ కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,43,728పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు. రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది. ఒక్క రోజులో 5582 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,88,07,965మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు కరోనా నుంచి 8,39,307 మంది కోలుకోగా (99.48శాతం) మంగళవారం 52 మంది కోలుకున్నారు. మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 310కు చేరింది. మంగళవారం జీహెచ్ఎంసి పరిధిలో 28 పాజిటీవ్ కేసులు నమోదు అయ్యాయి.

## అంతర్రాష్ట్ర ఆన్‌లైన్ మోసగాళ్ల ముఠా గుట్టురట్టు

- ఇద్దరు నేరగాళ్ల అరెస్టు.. పరారీలో ఐదుగురు
- వివరాలను వెల్లడించిన సిపి శ్వేత

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** ఆన్‌లైన్ మోసాలకు పాల్పడుతు పలువురి నుంచి డబ్బులను కాజేసిన అంతర్ రాష్ట్ర ముఠాను జిల్లా పోలీసులు గుట్టు రట్టు చేశారు. సీపీ కార్యాలయంలో మంగళవారం సీపీ ఎన్.శ్వేత విలేకరులకు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. తెలంగాణ, ఏపిలో రాష్ట్రాలలో ఆన్‌లైన్ మోసాలకు పాల్పడుతు డబ్బులు కాజేసిన 7 గురు ముఠాలో ఇద్దరు నిందితులను అరెస్టు చేయగా మరో 5 గురు పరారీలో ఉన్నట్లు తెలిపారు. సూర్యాపేటకు చెందిన కట్కూరి సాయిశరత్‌రెడ్డి(28), ఎం.డి. నవీద్(27), అకుల కిరణ్, కేశవరపు శివసాయి, గార్లపాటి సుమంత్, పొడపత్రం రణధీర్, మధు అనే సైబర్ నేరగాళ్లు ఓ ముఠాగా ఏర్పడినట్లు తెలిపారు. పోలీసుల పేరు చెప్పి అత్యవసరంగా పని ఉందని డబ్బులు అడిగి దగ్గరలోని మీ సేవ సెంటర్ ద్వారా డబ్బులు విత్ డ్రా చేసుకుంటూ మోసం చేస్తున్నారని తెలిపారు. జిల్లాలోని ములుగు, గౌరారం, దుబ్బాక పోలీసు స్టేషన్ల పరిధిలో ముగ్గురిని మోసం చేసి మీ సేవ సెంటర్ల ద్వారా డబ్బులు విత్ డ్రా చేసుకున్నారని తెలిపారు. సైబర్ నేరగాళ్లను పట్టుకోవడానికి గజ్వేల్ ఏసీపీ ఆధ్వర్యంలో ప్రత్యేక టీంను ఏర్పాటు చేసి అత్యాధునిక టెక్నాలజీ ఉపయోగించి సైబర్ నేరగాళ్లను పట్టుకున్నట్లు తెలిపారు. సులువుగా డబ్బులు సంపాదించి లగ్జరీ జీవితం గడపాలని కట్కూర్ సాయిశరత్‌రెడ్డి పతకం వేసి నవీద్‌కు చెప్పినట్లు తెలిపారు. కరీంనగర్ జిల్లాలో సాయిశరత్‌రెడ్డి 5 కేసులలో పలు మోసాలకు పాల్పడంతో అరెస్టు చేసి జైలుకు పంపగా బెయిల్‌పై వచ్చి వినోద్‌తో కలిసి ఆన్‌లైన్ మోసాలకు పాల్పడుతున్నారని తెలిపారు. ములుగు మీ సేవ కేంద్రానికి ఫోన్ చేసి ఎఎస్ఐ అశోక్‌రెడ్డిని మాట్లాడుతున్న డబ్బులు పంపాలని మోసం చేసి రూ.25 వేలు ఘటకేసర్ మీ సేవలో వేయించుకున్నట్లు తెలిపారు. శరత్‌రెడ్డి, నవీద్, రణధీర్‌లు కలిసి దుబ్బాక మీ సేవాకు ఎఎస్ఐని మాట్లాడుతున్నని మోసం చేసి రూ.20 వేలు పెట్రోల్ పంపులో వేయించుకున్నట్లు తెలిపారు. గౌరారం పోలీసు స్టేషన్ పరిధిలోని వర్గల్ మీ సేవ కేంద్రానికి పోలీసులమని చెప్పి నగదు పంపిస్తున్నామని ఆన్‌లైన్ పేమెంట్ చేయాలని చెప్పగా వనస్థలిపురం పెట్రోల్ బంక్‌కు పంపినట్లు తెలిపారు. అక్కడే ఉన్న సుమంత్, రణధీర్‌లు డబ్బులు తీసుకొని వెళ్లిపోయినట్లు తెలిపారు. ఖమ్మం, యెల్లారెడ్డి, బోధన్, దుబ్బాక, కల్వకుర్తి పోలీసు స్టేషన్లలలో మోసాలకు పాల్పడినట్లు అమె వివరించారు. ఈ యేడు 288 సైబర్ నేరాలు జరిగాయని ఆన్‌లైన్‌లో దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఇందులో 67 కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. రూ.40,33,296 ఫ్రిజ్ చేయగా రూ.8 లక్షలు సంబంధిత బాధితుల ఖాతాలలో జమ చేయడం జరిగిందన్నారు. మిగితా డబ్బులు విడతల వారిగా జమ చేయడం జరుగుతుందన్నారు. కట్కూరి సాయిశరత్‌రెడ్డి, ఎం.డి.నవీద్‌లను అరెస్టు చేయగా అకుల కిరణ్, కేశవరపు శివసాయి, గార్లపాటి సుమంత్, పొడపత్రం రణధీర్, మధులు పరారీలో ఉన్నట్లు అమె వివరించారు. సమావేశంలో గజ్వేల్ ఏసీపీ రమేష్, రూరల్ సీఐ రాజశేఖర్‌రెడ్డి, ఎస్ఐ సంపత్, కానిస్టేబుళ్లు మహేష్, పర్శరాములు, ఐటీ కోర్ కానిస్టేబుల్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



మీడియాతో మాట్లాడుతున్న సిపి శ్వేత

## అందుబాటులో ఎఇఇ పరీక్ష హాల్‌టిక్కెట్లు

### 8, 9 తేదీల్లో పరీక్ష

**హైదరాబాద్, మే 2, ప్రభాతవార్త:** ఆరాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో అసిస్టెంట్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్(ఏఈఈ) పోస్టుల భర్తీ కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు తమ హాల్ టికెట్స్‌ను డౌన్‌లోడ్ చేసుకోవడానికి తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్‌సీ) అవకాశం కల్పించింది. కమిషన్ అధికారిక వెబ్‌సైట్ నుంచి మంగళవారం నుంచే హాల్ టికెట్స్ డౌన్‌లోడ్‌కు అవకాశం కల్పించినట్టు కమిషన్ వర్గాలు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపాయి. ఏఈఈ పరీక్షను ఈ నెల 8, 9 తేదిల్లో ఉదయం, మధ్యాహ్నం రెండు సెషన్‌లలో నిర్వహిస్తున్న విషయం తెలిసిందే.

పరీక్షకు 45 నిమిషాల ముందు కూడా అభ్యర్థులు తమ హాల్ టికెట్స్‌ను డౌన్‌లోడ్ చేసుకోవడానికి అవకాశం కల్పించినట్టు కమిషన్ వర్గాలు తెలిపాయి. పరీక్షకు సంబంధించిన మాక్ టెస్ట్ ప్రశ్నాపత్రాలను వెబ్‌సైట్‌లో అందుబాటులో పెట్టినట్టు తెలిపారు.

**అర్బన్ లోకల్‌బాడీల్లో ఎఒ, జెఒ, ఎస్ఎ పోస్టుల దరఖాస్తులకు ఎడిట్ ఆప్షన్**

రాష్ట్రంలోని మున్సిపల్ శాఖ పరిధిలోని వివిధ మున్సిపాలిటీల్లో అకౌంట్స్ ఆఫీసర్, జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్, సీనియర్ అకౌంటెంట్ పోస్టులకు సంబంధించి గత ఏడాది డిసెంబర్ 31న జారీ చేసిన నోటిఫికేషన్ నంబర్ 32/2022లో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు దరఖాస్తుల్లో తప్పులను సరి చేసుకోవడానికి ఎడిట్ ఆప్షన్‌ను టీఎస్‌పీఎస్‌సీ కల్పించింది. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు తప్పులను సరి చేసుకోవడానికి ఈ నెల 5 నుంచి 8 వరకు అవకాశం కల్పించినట్టు కమిషన్ అధికారులు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎవరైనా అభ్యర్థులు తమ దరఖాస్తులో తప్పులుంటే వాటిని సరి చేసుకోవాలని సూచించారు.

## సిరిధాన్యాలతోనే సంపూర్ణ ఆరోగ్యం

### డా. ఖాదర్‌వలి

**హైదరాబాద్ (తార్నాక), మే 2, ప్రభాతవార్త:** సిరిధాన్యాలు (మిల్లెట్స్)తోనే సంపూర్ణ ఆరోగ్యం గా ఉండవచ్చిని పద్మశ్రీ అవార్డు గ్రహిత డా.ఖాదర్ వలి పేర్కొన్నారు. తార్నాక నాగార్జున నగర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం సిరిధాన్యాల ప్రాముఖ్యతపై నాగార్జున నగర్ కమ్యూనిటీ హాల్లో పద్మశ్రీ డా.ఖాదర్ వలితో చర్చా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఖాదర్ వలి మాట్లాడుతూ ఎంతో మంది నేడు సిరిధాన్యాలపై అవగాహణ లేక ఆసుపత్రుల్లో లక్షలు ఖర్చుచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం వారంలో మూడు రోజులు ప్రజలు సిరిధాన్యాలతో వండిన పదార్థాలను తినాలని సూచించారు. ప్రజలకు రోగాలు లేకుండా బతుకాలనే లక్ష్యంతో తాము ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని వెల్లడించారు. చిరుధాన్యాలను ఆహారంగా మలుచుకుంటే ఎలాంటి వ్యాదులు దరిచేయవన్నారు. నేడు కార్పోరేటర్ వ్యవస్థతోనే ప్రజలకు మిల్లెట్స్ అందడంలేదని ఆరోపించారు. ప్రభుత్వం ఆహార బద్రత అంటున్నారు కాని కార్పోరేట్ ఫుడ్ మనకు అందుతుందన్నారు. విజ్ఞాన దేశంలో అవిజ్ఞాన ఆహారాన్ని మనం తీసుకుంటున్నామన్నారు. నేల తల్లిని రక్షించుకుంటూ పీచు పదార్థాలు అధికంగా ఉండే మిల్లెట్స్‌ను మాత్రమే తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం నగర డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల భాగస్వామ్యంతోనే సిరిధాన్యాల వాడకం పెరుగాలన్నారు. దేశంలో రోజు రోజుకు పెరుగుతున్న డయాబెటీస్ నుంచి రక్షించుకునేందుకు మిల్లెట్స్ వాడటంలో తప్పులేదన్నారు. మిల్లెట్స్‌పై దేశ వ్యాప్తంగా ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఖాదర్ వలి సేవలు ఎంతో గొప్పవన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి, భారత రాష్ట్ర సమితి కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు మోతె శోభన్ రెడ్డి, నాగార్జుననగర్ సంక్షేమ సంఘం అధ్య క్షులు టి.తిరుపతి రావు, ప్రధాన కార్యదర్శి జలెందర్ రెడ్డి ఆధ్వర్యంలో పద్మశ్రీ ఖాదర్‌వలిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు రాజమౌళి, కోఆప్షన్ సభ్యురాలు సంధ్యారాణితో పాటు డా. మోహన్‌రావు, శ్రీనవాస్ రెడ్డితోపాటు పలువురు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న డాక్టర్ ఖాదర్ వలి, చిత్రంలో డిప్యూటీ మేయర్ శ్రీలతశోభన్ రెడ్డి

## అదుపుతప్పి బోల్తాపడిన పోలీస్ వాహనం

### ప్రమాదంలో ఎస్ఐ, డ్రైవర్ దుర్మరణం

**ఏటూర్‌నాగారం, మే 2, ప్రభాతవార్త:** ఏటూర్‌నాగారం, మంగపేట రహదారి మధ్య జీడివాగు సమీపంలో పోలీస్ వాహనం అదుపుతప్పి బోల్తాకొట్టిన సంఘటనలో ఏటూర్‌నాగారం రెండవ ఎస్ఐ బండారి ఇంద్రయ్య, ప్రైవేటు డ్రైవర్ శెట్టిపల్లి రాజులకు బలమైన గాయాలు తగలడంతో అక్కడికక్కడే మృతి చెందారు. కానిస్టేబుల్ శ్రీనివాస్ స్వల్ప గాయాలతో బయట పడ్డారు. వివరాల్లోకి వెళ్తే ... ఐజి రవి వర్మ, ఇంటలిజెన్సీ చీఫ్ ప్రభాకర్‌రావులు భద్రాచలం వైపుగా వెళ్తుండగా, ఎస్ కార్ట్‌గా ఏటూర్‌నాగారం పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న రెండవ ఎస్ఐ ఇంద్రయ్య, కానిస్టేబుల్ శ్రీనివాస్, ప్రైవేటు డ్రైవర్ రాజులను తీసుకొని మంగపేట వైపుగా వెళ్తుండగా ప్రమాద వశాత్తు వాహనం అదుపు తప్పి బోల్తా పడటంతో ఎస్ఐ ఇంద్రయ్య, డ్రైవర్ రాజులు అ క్కడిక్కడే మృతి చెందారు. ప్రమాదంలో మృతి చెందిన ఎస్ఐ బండారి ఇంద్రయ్య స్వస్థలం హన్మకొండలోని పలివేల్పుల గ్రామం, భార్య ఎలీష, నలుగురు కుమారులు ఉన్నారు. ప్రైవేటు డ్రైవర్ రాజు తాడ్వాయి మండలం, కాటాపురం గ్రామానికి చెందిన వారు. భార్య రాజేశ్వరి, ముగ్గురు పిల్లలు ఉన్నారు. ప్రమాద సంఘటన విషయం తెలుసుకున్న ములుగు జిల్లా గౌష్ ఆలం, ఏటూర్‌నాగారం ఏఎస్పీ సంకీత్ సంఘటన స్థలానికి చేరుకొని తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ప్రమాదానికి గల కారణంపై ఆరా తీశారు. మృత దేహాలను పోస్టు మార్టం నిమిత్తం ఏటూర్‌నాగారం సామాజిక వైద్యశాలకు తరలించారు.



## సీనియర్ ఐపిఎస్‌లు అవినాష్ మొహంతి, విశ్వప్రసాద్, రమేష్‌లకు ఐజిలుగా పదోన్నతి

**హైదరాబాద్, మే 2, ప్రభాతవార్త:** రాష్ట్ర పోలీసు శాఖలో సీనియర్ డిఐజిలుగా పనిచేస్తున్న ముగ్గురు ఐపిఎస్ అధికారులకు ఐజిలుగా పదోన్నతులు కల్పిస్తూ సర్కారు మంగళవారం ఆదేశాలు జారీ చేసింది. 2005 బ్యాచ్‌కు చెందిన వీరిలో సైబరాబాద్ జాయింట్ పోలీసు కమిషనర్‌గా వున్న అవినాష్ మొహంతి నేరుగా ఐపిఎస్ అధికా రిగా చేరగా హైదరాబాద్ నగర స్పెషల్ బ్రాంచి జాయింట్ పోలీసు కమిషనర్‌గా వున్న విశ్వప్రసాద్, డిజిపి కార్యాలయంలో పి అండ్ ఎల్ డిఐజిగా వున్న మస్తీపురం రమేష్ ఉమ్మడి ఎపిలో గ్రూప్ వన్ అధికారులుగా డిఎస్‌పిలుగా పోలీసు శాఖలో చేరి అంచలంచలుగా పదోన్నతులు పొందారు. కాగా ఈ ముగ్గురు అధికారులకు సర్కారు ఇంకా ఎక్కడా పోస్టింగులు ఇవ్వలేదు. ప్రస్తుతానికి ఇప్పుడున్న చోటే కొనసాగాలని ఆదేశాలు అందాయి. కాగా వీరితో పాటు త్వరలో మరికొందరు సీనియర్ ఐపిఎస్ లకు డిజిలుగానూ, అదనపు డిజిలుగానూ, డిఐజిలుగానూ పదోన్నతులు ఇచ్చేందుకు సర్కారు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినట్లు తెలిసింది. వారం పది రోజుల్లో దీనికి సంబంధించిన ఉత్తర్వులు వెలువడే వీలుంది.

## ఎసిబికి చిక్కిన బోడుప్పల్ ట్రాన్స్‌కో ఎఇ ప్రసాద్‌బాబు

**బోడుప్పల్, మే 2, ప్రభాతవార్త:** బోడుప్పల్ ట్రాన్స్‌కో ఎఇ ప్రసాద్‌బాబు అవినీతి నిరోధక శాఖ అధికారులకు చిక్కారు. చిన్నపాటి కాంట్రాక్ట్ పనులు చేసే నవీన్ నుండి పదివేల రూపాయలు లంచం తీసుకుంటుండగా ఎసిబి అధికారులు పట్టుకున్నారు. బోడుప్పల్ సబ్‌స్టేషన్ పరిధిలోని చిలుకానగర్ ప్రాంతంలో నవీన్ చిన్నపాటి కాంట్రాక్ట్ పనులు చేస్తుంటారు. గతంలో అనేక సార్లు ఎఇకి లంచం ఇచ్చి పనులు చేసినట్లు పేర్కొన్నారు. చిలుకానగర్ ప్రాంతంలో ప్యానెల్ బోర్డు ఏర్పాటు కోసం నవీన్ నుండి ఎఇ ప్రసాద్ బాబు పదివేల రూపాయలు డిమాండ్ చేశారు. దీంతో నవీన్ ఎసిబి అధికారులకు ఫిర్యాదు చేశారు. వారి సూచన మేరకు మంగళవారం రోజు నవీన్ నుండి లంచం తీసుకుంటుండగా ఎసిబి అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. బోడుప్పల్ ఎఇ కార్యాలయంతోపాటు మల్కాజిగిరిలోని అతని ఇంట్లో కూడా ఎసిబి అధికారులు సోదాలు చేశారు. ఎసిబి సిఐ శ్రీకాంత్ ఆధ్వర్యంలో అధికారులు దాడులు నిర్వహించారు.


ఎసిబి అధికారులకు చిక్కిన ఎఇ ప్రసాద్‌బాబు

## కన్నతల్లి చేయి నరికిన కసాయి

### జిల్లా ఆసుపత్రికి బాధితురాలి తరలింపు

**పెద్దేముల్, మే 2, ప్రభాతవార్త:** కన్న తల్లి చేతిని కసాయి కొడుకు నరికిన సంఘటన వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండలంలోని మంబాపూర్‌లో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..మంబాపూర్ గ్రామానికి చెందిన దండుగుల వడ్డె రాంచెంద్రి, సత్తెమ్మలకు ఇద్దరు కూతుళ్ళు, ఒక కుమారుడు దండుగుల వడ్డె యాదప్ప ఉన్నారు. అయితే యాదప్ప మంగళవారం తన స్వంత తల్లి సత్తెమ్మ చేతిని వికలాంగుల స్టాండ్‌తో నరికాడు. భాధితురాలు కేకలు పెట్టడంతో యాదప్ప అక్కడనుంచి పరారయ్యాడు. చేతికి రక్త స్రావం అయ్యి తీవ్రగాయం కావడంతో సత్తెమ్మ సృహతప్పి పడిపోయింది. స్థానికలు 100 డయల్‌కు ఫోన్ చేసి అంబులెన్స్ ద్వారా తాండూరు ప్రభుత్వం జిల్లా ఆసుపత్రికి తరలించారు. గతంలో కూడా తన స్వంత అక్కను, చెల్లెలును తీవ్రంగా కొట్టి హింసించేవాడని స్థానికులు చెబుతున్నారు. తాగుడుకు బానిపై స్వంత తల్లిని దారుణంగా కొట్టడంతో స్థానికులు కంటతడి పెట్టారు. ఇటువంటి నరరూప రాక్షసుడిని కఠినంగా శిక్షించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. గతంలో మంబాపూర్‌లో స్వంత నాయనమ్మను మనుమడు కొట్టిన సంఘటన మరువక ముందే కన్నతల్లిని కసాయి కొడుకు కొట్టిన మరో దారుణమైన సంఘటన చోటుచేసుకోవడంతో స్థానికంగా చర్చానీయాంశమైంది. ఇట్టి విషయాన్ని ఎస్ఐ అన్వేష్‌రెడ్డిని వివరణ కోరగా తనకు ఇంకా పిర్యాదు అందలేదని అన్నారు. బాధితురాలిని జిల్లా ఆసుపత్రికి పంపించినట్లు తెలిపారు.

## కాటికాపరులకు గుర్తింపు కార్డులిచ్చి.. ఉద్యోగభద్రత కల్పించాలి

### సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ డిమాండ్



**హైదరాబాద్, మే 2, ప్రభాతవార్త:** ఎన్నో ఎళ్లుగా పనిచేస్తున్న కాటికాపరులకు గుర్తింపు కార్డులిచ్చి ప్రభుత్వం ఉద్యోగభద్రత కల్పించాలని సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ డిమాండ్ చేశారు. ఈమేరకు మంగళవారం పంజాగుట్ట శ్మశానవాటికను పరిశీలించారు. సుందరీకరణ పేరుతో ప్రభుత్వం ఇక్కడ కొత్త శ్మశానవాటికలను నిర్మించారు. దీనిని పరిశీలించిన నారాయణ అనంతరం విలేకరులతో మాట్లాడారు.

ఎన్నో ఏళ్లుగా కాటికాపరులు శ్మశానవాటికల్లో పనిచేస్తున్నారని ..ఇలాంటి ఆధునిక పోకడలతో వారి నోట్లో మన్ను కొడుతున్నారని ఆయన విమర్శించారు. వారికి గుర్తింపు కార్డులిచ్చి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం పలుదుకాణాల్లో జిఎస్‌టి గురించి మాట్లాడుతూ ఒకప్పుడు ఐదుశాతం ఉన్న జిఎస్‌టి ఇప్పుడు 18శాతం పెరిగిందని ఈభారతమంతా పేదలపై పడుతుందన్నారు. ఈకార్యక్రమంలో సిపిఐ నాయకులు నరసింహ, ఛాయాదేవి తదితరులు పాల్గొన్నారు.

## 'గౌరవెల్లి' పనుల పూర్తికి 1000 కోట్లు కేటాయించాలి

### పంట నష్టాలపై కేంద్ర బృందంతో అంచనా వేయాలి

### సిపిఐ జాతీయ కార్యవర్గసభ్యుడు చాడ వెంకటరెడ్డి


హుస్నాబాద్ అనభేరి భవనంలో మీడియా సమావేశంలో మాట్లాడుతున్న చాడ వెంకటరెడ్డి

**హుస్నాబాద్, మే 2, ప్రభాతవార్త :** హుస్నాబాద్ ప్రాంతంలోని గౌరవెల్లి ప్రాజెక్టు పనుల పూర్తి చేసేందుకు సత్వరమే 1వేయి కోట్ల రూపాయలు కేటాయించాలని సిపిఐ జాతీయ కార్యవర్గసభ్యులు చాడ వెంకటరెడ్డి ప్రభుత్వానికి సూచించారు. ఈ మేరకు మంగళవారం నాడు హుస్నాబాద్ పట్టణంలోని అనభేరి, సింగిరెడ్డి అమరుల భవనంలో విలేఖరులతో మాట్లాడుతూ గత నలభైఏళ్ళుగా శ్రీరాంసాగర్ వరదకాలువ ఇక్కడి కరవు ప్రజలను పెండింగ్‌లోనే కొనసాగుతూ అనంతరం పనులు ఆరంభమయ్యాక సైతం నత్తనడకన సాగుతూ ఊరిస్తూనే ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈనెల 5న రాష్ట్రమంత్రి ముఖ్యమంత్రి తనయులు కెటిఆర్ హుస్నాబాద్ పర్యటన సందర్భంగా గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తి చేసే అంశంపై ఒక ప్రకటన చేయాలని ఆకాంక్షించారు. ఈ నేపథ్యంలో భూ నిర్వాసితుల సమస్యకు సైతం పరిష్కారం చూపాలని చాడ వెంకటరెడ్డి అన్నారు. ఇక దళితబంధు విషయానికి వస్తే దళిత నిరుపేదల సంక్షేమంకోసం తెలంగాణ ప్రభుత్వం తలపెట్టిన పథకానికి సంబంధించి అవినీతికి పాల్పడటం అన్యాయమని అన్నారు. రాజ్యాంగంలోని పౌరుల హక్కులను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని అంటూ ఇది చట్టవిరుద్ధమని చెబుతూ అవినీతిపరులను బయటపెట్టి విచారణ జరిపించాలని అన్నారు. గత కొన్ని రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలకు గురై రైతాంగం నష్టపోయిన పంటలపై కేంద్ర బృందంచే నష్టాలను అంచనా వేయాలని ప్రభుత్వానికి సూచించారు. ముఖ్యమంత్రి ప్రకటించినట్లుగా పదివేల రూపాయల పరిహారం అందరూ అన్నదాతలకు అందలేదని స్పష్టం చేస్తూ నష్టపోయిన అందరూ రైతులకు అందేలా ప్రభుత్వం చూసుకోవాల్సిన బాధ్యత ఉందని గుర్తుచేశారు. నష్టనివేదకల అంశాలను కేంద్రానికి సమర్పించాలని చాడ వెంకటరెడ్డి చెప్పారు. అలాగే నూతనంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రారంభించిన సచివాలయంకు రాజ్యాంగనిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్‌పేరు పెట్టడం ఆహ్వానించతగ్గదని సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గసభ్యులు తక్కళ్ళపల్లి శ్రీనివాసరావు, సిద్దిపేట, కరీంగనర్, హన్మకొండ సిపిఐ కార్యదర్శులు మంద పవన్, మ్రి వెంకటస్వామి, కర్రె బిక్షపతి, సిపిఐ రాష్ట్రసమితిసభ్యులు గడిపె మల్లేష్, ఆదరి శ్రీనివాస్, సిపిఐ జిల్లా కార్యవర్గసభ్యులు వేల్పుల బాలమల్లు, ఎడల వనేష్, కనుకుంట్ల శంకర్, అందె స్వామి, నాగెళ్ళి లక్ష్మారెడ్డి, బత్తుల బాబు, గూడెం లక్ష్మి, మంచాల రమాదేవి, అక్కన్నపేట, కోహెడ, ఎల్కతుర్తి మండలాల కార్యదర్శులు కొమ్ముల భాస్కర్, ముంజ గోపి, ఉట్కూరి రాములు, సిపిఐ జిల్లా కౌన్సిల్‌సభ్యులు అయిలేని సంజీవరెడ్డి, అయిలేని మల్లారెడ్డి, జేరిపోతుల జనార్ధన్, సంగెం మధు, బూడిద సదాశివ తదితరులు ఉన్నారు.

## 8న హైదరాబాద్‌కు ప్రియాంకగాంధీ

### సరూర్‌నగర్ స్టేడియంలో నిరుద్యోగ నిరసన సభ

### టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్

**హైదరాబాద్, మే 2, ప్రభాతవార్త:** కర్ణాటక ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న తరువాత, ఈనెల 8వ తేదిన హైదరాబాద్‌కు ప్రియాంకగాంధీ వస్తున్నారని టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్ వెల్లడించారు. మంగళవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. సరూర్‌నగర్‌లో జరిగే నిరుద్యోగ నిరసన కార్యక్రమంలో ప్రియాంకగాంధీ పాల్గొంటారన్నారు. దానికి సంబంధించిన పిఏసి సమావేశం జూమ్‌లో చర్చించినట్లు తెలిపారు. ప్రియాంకగాంధీ విద్యార్థులకు, నిరుద్యోగులకు అండగా ఉండనున్నారన్నారు. ఈనెల 8న సాయంత్రం 4.30గంటలకు ప్రియాంకగాంధీ హైదరాబాద్‌కు చేరుకుంటారన్నారు. ఎల్‌బినగర్ చౌరాస్తాలోని శ్రీకాంతచారి విగ్రహం వద్దకు చేరుకుని అక్కడ నివాళులు అర్పిస్తారన్నారు. అక్కడి నుంచి సరూర్‌నగర్ స్టేడియంకు ప్రియాంక పాదయాత్ర ఉంటుందన్నారు.

## గురునానక్, శ్రీనిధి కాలేజీలపై చర్యలు తీసుకోవాలి

### మంత్రికి వినతిపత్రం ఇచ్చేందుకు వెళ్లిన ఎన్ఎస్‌యుఐ అధ్యక్షుడు వెంకట్ అరెస్టు

**హైదరాబాద్, మే 2 ప్రభాతవార్త:** తెలంగాణ ప్రైవేటు యూనివర్సిటీల బిల్లు పెండింగ్‌లో ఉన్నప్పటికీ గురునానక్, శ్రీనిధి కళాశాలల యాజామన్యాలు యూనివర్సిటీల పేరుతో అక్రమంగా ఫీజు వసూళ్లకు పాల్పడుతున్నారని ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షులు బలమూరి వెంకట్ అన్నారు. విద్యార్థులకు న్యాయం చేయాలని కోరుతూ విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డికి వినతి పత్రాన్ని సమర్పించేందుకు వెళ్లిన ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షులు వెంకట్‌ను పోలీసులు అరెస్టు చేసి గోషామహల్ పోలీసు స్టేషన్‌కు తరలించారు.

## ఒఆర్ఆర్ లీజు టెండర్లలో ప్రభుత్వ పెద్దల గోల్‌మాల్

### బిజెపి ఎమ్మెల్యే రఘునందన్‌రావు

**హైదరాబాద్, మే 2 ప్రభాతవార్త:** క్రిసల్ సంస్థ రిపోర్టు ప్రకారం ఔటర్ రింగ్ రోడ్డు టెండర్లు ఎందుకు పిలవలేదని బిజెపి ఎమ్మెల్యే రఘునందన్‌రావు ప్రశ్నిం చారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఔటర్ రింగ్ రోడ్డు 30 సంవత్సరాల లీజు టెండర్లలో రాష్ట్ర ప్రభుత్వ పెద్దల గోల్‌మాల్‌కు పాల్పడ్డారని ఆరోపించారు. ఎక్కువ టెండరు వేసిన కంపెనీకి లీజు కట్టబెట్టిన ప్రభుత్వం 16 రోజులు పాటు బిడ్‌ను బహిర్గతం చేయకపోవడంలో ఆంతర్యం ఏమిటన్నారు. ఎమ్మెల్సీ కవిత, మంత్రి కెటిఆర్ స్నేహితుల కంపెనీలకు ఓఆర్ఆర్ లీజు దక్కిందని ఆరోపించారు. కంపెనీ టెండర్ వేసిన మొత్తం కంటే ప్రభుత్వం ఎక్కువగా చెప్పిందన్నారు. ఐఆర్ఎల్ కంపెనీ రూ.7272 కోట్లకు మాత్రమే టెండర్ వేసిందని, కానీ టెండరు రూ.7380 కోట్లు వస్తుందని ప్రభుత్వం చెప్తుందన్నారు. బిడ్ వేసిన మొత్తం కంటే ఐఆర్ఎల్ ఎందుకు ఎక్కువ ఇస్తోందన్నారు. బిడ్ ఓపెన్ తరువాత బేరమాడి ఐఆర్ఎల్‌కే అప్పగించారాఝ ఏప్రిల్11న ఓపెన్ చేసిన బిడ్‌ను ఏప్రిల్ 27వ తేది వరకు ఎందుకు వెల్లడించలేదన్నారు. టెండర్లను ప్రజల ముందు ఎందుకు బహిర్గతం చేయలేదన్నారు. రూ.4కోట్లు చెల్లించి, క్రిసల్ అనే సంస్థతో ఓఆర్ఆర్‌పై అధ్యయనం చేయించారు. క్రిసల్ సంస్థ రిపోర్టు ప్రకారం ఎందుకు టెండర్లు పిలువలేదన్నారు. ఆదానీ కంపెనీ రూ.13వేల కోట్లకు టెండరు వేసేందుకు సిద్ధమైతే రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు వెనకాడిందో చెప్పాలని డిమాండ్ చేశారు.

## ఒక్క గింజనూ వదలం

≫ కార్యాచరణ దేశానికే ఆదర్శంగా వూహించని రీతిలో సత్ఫలితాలను అందిస్తున్నదన్నారు. నేడు ఎన్నో రాష్ట్రాలను అధిగమిస్తూ తెలంగాణ రైతులు వరి ధాన్యాన్ని పండిస్తున్నారు. అదే సందర్భంలో ఎంత పండిస్తే అంత పంటను గింజలేకుంటా రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని కష్టాలకోర్చైనా రైతుల కల్లాలకాడికి పోయి సేకరిస్తున్నది. ఇట్లా రైతుల కోసం చిత్తశుద్ధితో దృఢ సంకల్పంతో కార్యాచరణ అమలు చేస్తున్న ప్రభుత్వం ఈ దేశంలో తెలంగాణ ప్రభుత్వం మాత్రమే. ఇటువంటి పరిస్థితుల్లో ఊహించని విధంగా అకాలంగా కురుస్తున్న వడగండ్ల వానలు ఎడతెరిపి లేకుండా కొనసాగుతుండటం బాధాకరం. ప్రకృతి వైపరీత్యానికి ఎవరు ఏమి చేయలేం. అయినా మనకేం సంబంధం లేదని రాష్ట్ర ప్రభుత్వం మౌనం వహించలేదు. వడగండ్ల వానలకు దెబ్బతిన్న పంటలతో నష్టపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఎకరానికి 10వేల రూపాయలను అందిస్తూ ఇప్పటికే ఆదుకుంటున్నది. ఆర్థికంగా రాష్ట్ర ఖజానాకు ఎంత భారమైనా వెనుకంజ వేయకుండా రైతన్నలను ఆదుకోవడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నది. ఈ నేపథ్యంలో... యాసంగి వరి ధాన్యం తడుస్తున్న నేపథ్యంలో రైతన్నల ఆవేదనను రాష్ట్ర ప్రభుత్వం అర్థం చేసుకుంటున్నది, ఆపత్కాలంలో వారి దుఃఖాన్ని,కష్టాన్ని పంచుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం మరోసారి సిద్ధమైంది. ఈ నేపథ్యంలో తడిసిన వరి ధాన్యాన్ని కూడా సేకరించాలని నిర్ణయించింది. వీలయినంత త్వరగా వొక్క గింజకూడా పోకుండా వరి ధాన్య సేకరణ పూర్తి చేస్తా... రైతన్నలు ఏమాత్రం ఆందోళన చెందవద్దు' అని సిఎం కెసిఆర్ స్పష్టం చేశారు.

కాగా, రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికే కొనసాగుతున్న యాసంగి వరిధాన్యం సేకరణ వివరాలను అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ధాన్యం సేకరణ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్నదని,కొన్ని చోట్ల అకాల వనాలు కొనసాగుతుండటంతో సేకరణకు కొన్ని ఇబ్బందులు ఎదురవుతున్న విషయాన్ని అధికారులు వివరించారు. అయినా త్వరలోనే ధాన్య సేకరణ పూర్తి చేయనున్నట్లు సివిల్ సప్లయిస్ శాఖ కమిషనర్ అనిల్‌కుమార్ సిఎం కెసిఆర్‌కు వివరించారు. కాగా, మరో మూడు నాలుగు రోజుల పాటు వానలు కొనసాగనున్నాయని అధికారులు అందించిన వివరాల మేరకు అప్పటి దాకా వరి పంటను కోయకుండా సంయమనం పాటించడం మంచిదని, తద్వారా ధాన్యం తడపకుండా జాగ్రత పడాలని రైతులకు సిఎం సూచించారు.

అదే సందర్భంలో... కురుస్తున్న ఈ అకాల వానలను గుణపాఠంగా తీసుకుని భవిష్యత్తులో నష్టాలు జరగకుండా ముందస్తు అవగాహనను ఏర్పరుచుకోవాలని అటు వ్యవసాయ శాఖకు, ఇటు రైతాంగానికి సిఎం సూచించారు. అంతులో భాగంగా... ప్రతి ఏటా మార్చి నెలాఖరుకల్లా యాసంగి వరి కోతలు పూర్తయ్యేలా రాష్ట్ర రైతాంగం వరిని ముందస్తుగానే నాటుకోవాలని సిఎం పిలుపునిచ్చారు. మార్చి నెల తర్వాత అకాల వానలు పడే అవకాశాలు ఉన్నందున ఆ లోపే కోతలు పూర్తి చేసుకోవడం మంచిదన్నారు. ఏప్రిల్,మే నెలలు వచ్చే దాకా వరి పంట నూర్పకంటే ఎండలు ఎక్కువయ్యి ధాన్యంలో నూక శాతం పెరిగిపోతుందన్నారు.

# అంతర్జాతీయ స్థాయిలో జూపార్కు అభివృద్ధి, ఇతర పార్కుల అప్‌గ్రేడ్

### జపాట్ సమావేశంలో మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి నిర్ణయం



సమావేశంలో మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి,అటవీశాఖాధికారులు పాల్గొన్నప్పటి చిత్రం

**హైదరాబాద్ (చార్మినార్), మే 2, ప్రభాతవార్త :** అరవై వసంతాలు పూర్తి చేసుకున్న హైదరాబాద్ పాతబస్తీ బహదూర్‌పుర శివారులో ఉన్న నెహ్రూ జూలాజికల్ పార్కును అంతర్జాతీయ స్థాయిలో తీర్చిదిద్దాలని ప్రభుత్వం నిర ్ణయించిందని రాష్ట్ర అటవీ పర్యావరణ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి తెలిపారు.మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి అధ్యక్షతన మంగళవారం అరణ్యభవన్‌లో జపాట్ సమావేశం జరిగింది.అంతర్జాతీయ స్థాయిలో నెహ్రూ జూపార్కు అభివృద్ధి, ఇతర పార్కుల అప్ గ్రేడ్,సకల సౌకర్యాలు కల్పన తదితర అంశాలపై పాలక మండలి సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు.జూపార్కుతో పాటు రాష్ట్రంలో ఉన్న మిగతా జంతు ప్రదర్శన శాలలను మరింత అభివృద్ధి చేయాలని,పర్యావరణ హిత కార్యక్రమాలతో సందర్శకులను మరింత ఆకట్టుకునేలా తీర్చిదిద్దాలని సమావేశంలో నిర్ణంచారు.రాష్ట్రంలోని కాకతీయ జూపార్కు-హనుమకొండ,పిల్లల మర్రి మినీ జూపార్కు, మహబూబ్‌నగర్, లోయర్ మానేరు డీర్ పార్క్- కరీంనగర్,కిన్నెర సాని డీర్ పార్క్-పాల్వంచలలో జంతు సంరక్షణ- ప్రదర్శన చర్యలు,కేబిఆర్,మృగవని, మహవీర్ హరిణ వనస్థలి ఇతర అర్బన్ ఫారెస్ట్ పార్కుల్లో సౌకర్యాలు కల్పన,జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో నెహ్రూ జూపార్కులో సౌకర్యాలను మెరుగు పరచాలని,వన్య ప్రాణుల ఆవాసాలను మరింత సౌకర్యవంతంగా తీర్చి దిద్దటం,పులి,సింహాల ఎన్‌క్లోజర్లను గ్లాస్ పార్టీషన్‌తో అతి దగ్గరి నుంచి చూసే ఏర్పాటు,పర్యావరణ విజ్ఞాన కేంద్రం ఏర్పాటుపై సమావేశంలో చర్చించారు. నెహ్రూ జూపార్కులో ప్రస్తుతం ఉన్న సౌకర్యాలు,మరింత అభివృద్ధి అవకాశాలపై జూపార్కు క్యూరేటర్ ప్రశాంత్ పాటిల్ ప్రజంటేషన్ చేశారు.నిపుణుల సూచనలతో త్వరగా అమలుకు తగు చర్యలు తీసుకోవాలనిమంత్రి ఇంద్రకిరణ్‌రెడ్డి ఆదేశించారు.ప్రభుత్వ అనుమతితో హైదరాబాద్‌తో పాటు అన్ని జూపార్కులు,నేషనల్ పార్క్‌లను,అర బ్న్ ఫారెస్ట్ పార్క్‌లను పర్యావరణ హితంగా తీర్చిదిద్దిప్రజలకు అందుబాటులోకి తెస్తామని అటవీ సంరక్షణ ప్రధాన అధికారి ఆర్.ఎం.డోబ్రియాల్ అన్నారు.కాగా జూపార్కు ప్రవేశ టికె ్కట్ రుసుంను నామమాత్రంగా పెంచేందుకు పాలకమండలి ఆమోదం తెలిపింది.ఇక నుంచి వారం రోజుల్లో పెద్దలకు 70 రూపాయలు,సెలవు రోజుల్లో 80 రూపాయలు,పిల్లలకు 45 రూపాయలు,సెలవు రోజుల్లో 55రూపాయలు ప్రవేశ రుసుంగా నిర్ణయించారు.జంతువులను దత్తత తీసుకుని,నిర్వహణ వ ్యయయాన్ని విరాళంగా ఇచ్చే సదుపాయాన్ని మరింతగా విస్తరించాలని పాలకమండలి తీరా ్మనించింది.మీరాలం ట్యాంక్ నుంచి జూపారు ్క లోకి వచ్చే నీటిని నియంత్రింటం,మిషన్ భగీరథ్ ద్వారా జంతువులకు తాగు నీటి వసతిని సంబంధిత శాఖ అధికారులతో చర్చించాలని నిర్ణయం తీసుకున్నారు. సమావేశంలో జూపార్కు డైరెక్టర్ వినయ్ కుమార్ ,ఓఎస్డీ శంకరణ,జపాట్ పాలక మండలి సభ్యులు,వివిధ జాపార్కులు,జాతీయ పారు ్కల అధికారులు పాల్గొన్నారు.

# మన ఊరు- మన బడి పనులు పూర్తయిన పాఠశాలలకు వాచ్‌మన్‌ల నియామకం

### ప్రతిపాదనలను సిద్ధం చేసి పంపించాలి: డిఇఒలకు పాఠశాల విద్య డైరెక్టర్ ఆదేశం

**హైదరాబాద్, మే 2, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన మన ఊరు- మన బడి, మన బస్తీ- మన బడీ కార్యక్రమంలో పనులు పూర్తయిన పాఠశాలలకు డే అండ్ నైట్ ఉండేలాగా వాచ్‌మెన్‌లను ఏర్పాటు చేయనున్నారు. ఇందుకు సంబంధించి జిల్లాల్లో ఎన్ని పాఠశాలలు మన ఊరు- మన బడి కార్యక్రమంలో పూర్తయ్యాయి.. అలాగే పట్టణాల్లో మన బస్తీ- మన బడిలో ఎన్ని పాఠశాలల్లో పనులు పూర్తి అయ్యాయే పేర్కొంటూ నివేదికలను పంపించాలని పాఠశాల విద్య డైరెక్టర్ జిల్లా విద్యాశాఖాధికారులను ఆదేశించారు.

నేటి(బుధవారం) సాయంత్రంలోగా నివేదికలను సమర్పించాలని పేర్కొన్నారు. నివేదికల ఆధారంగా ఆయా పాఠశాలలకు బడులు పునః ప్రారంభయ్యే వరకు డే అండ్ నైట్ వాచ్‌మెన్‌లను టెంపరరీగా నియమించాలని నిర్ణయించారు. మన ఊరు- మన బడి కార్యక్రమంలో భాగంగా పాఠశాలలకు ఫర్నిచర్ ఏర్పాటు చేయడం.. మరుగుదొడ్లను నిర్మించడం.. ఉన్న వాటికి మరమ్మత్తులు చేపట్టడంతోపాటు పాఠశాలలోన ఉన్న విలువైన వస్తువుల కోసం కాపలాగ ఉండటం కోసం డే అండ్ నైట్ వాచ్‌మెన్‌లను టెంపరరీ బేసిస్‌లో నియమించనున్నారు.

**డిఇఒల బదలీలు**

రాష్ట్రంలో పాఠశాల విద్యకు సంబంధించి కొందరు జిల్లా విద్యాశాఖాధికారుల(డీఈవో)ను బదలీ చేస్తూ పాఠశాల విద్య డైరక్టర్ ఆదేశాలు జారీ చేశారు. మహబూబాబాద్ డీఈవోగా పనిచేస్తున్న ఎస్ యాదయ్యను మంచిర్యాల జిల్లా డీఈవోగా బదలీ చేశారు. అక్కడ పనిచేస్తున్న ఎస్ వెంకటేశ్వర్లును సంగారెడ్డి డీఈవోగా బదలీ చేశారు. మహబూబ్‌నగర్ డైట్ లెక్చరర్‌గా పనిచేస్తూ వనపర్తి జిల్లా డీఈవోగా ఎఫ్ఏసీ బాధ్యతలు నిర్వర్తిస్తున్న ఏ రవీందర్‌కు మహబూబ్‌నగర్ డీఈవోగా అదనపు బాధ్యతలు అప్పగించారు. నాగర్‌కర్నూల్ జిల్లా డీఈవోగా ఎఫ్ఏసీ బాధ్యతలు నిర్వరిస్తున్న ఎం గోవిందరాజుకు వనపర్తి జిల్లా డీఈవోగా అదనపు బాధ్యతలను అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

# సొంతగడ్డపై గుజరాత్ టైటాన్స్‌కు తప్పని ఓటమి

### ఐదు పరుగుల తేడాతో ఢిల్లీ కేపిటల్స్ అనూహ్య విక్టరీ

**అహ్మదాబాద్, మే 2 :** ఐపిఎల్ 2023 సీజన్‌లో 44వ మ్యాచ్‌గాజరిగిన గుజరాత్ టైటాన్స్, ఢిల్లీకేపిటల్స్ మధ్యపోరు ఉత్కంఠగా సాగింది. చివరకు మూడు బాల్స్‌లో తొమ్మిదిపరుగులు అవసరం కాగా గుజరాత్ టైటాన్స్ చేతులెత్తేసింది. ఢిల్లీకేపిటల్స్ ఐదు పరుగుల తేడాతో విజయంసాధించింది. తొలుత బ్యాటింగ్‌చేపట్టిన ఢిల్లీకేపిటల్స్ ఎనిమిదివికెట్ల నష్టానికి 130 పరుగులుచేసింది. తదనంతరం ఛేదనకు దిగిన గుజరాత్ టైటాన్ సొంత గడ్డమైనే ఓటమి పాలయింది 20 ఓవర్లలో ఆరువికెట్ల నష్టానికి 125 పరుగులకే పరిమితం అయింది. దీనితో ఐదు పరుగులు తేడాతో వార్నర్‌సేన విజయం సాధించింది. ఢిల్లీ జట్టులో లమన్ హాకీమ్‌ఖాన్ 44 బంతుల్లో 51పరుగులుచేసాడు. మూడు ఫోర్లు మూడు సిక్సులుసాధించి ఒంటరిపోరు సాగించాడు.



అక్షర్‌పటేల్ 27 పరుగులు, రిపల్ పటేల్ 23 పరుగులు నాటౌట్‌తోకలిసి కీలకభాగస్వామ్యాలు నెలకొల్పాడు. దాంతో ఢిల్లీ 100 పరుగుల మార్కును దాటగలిగింది. మోహిత్‌శర్మ రెండు వికెట్లుతీసాడు. ఢిల్లీకేపిటల్స్‌లో ఫిల్ సాల్ట్ పరుగులు లేకుండానే గోల్డెన్ డకౌట్ అయ్యాడు. అక్కడినుంచి వరుస వికెట్లు నష్టపోయింది.

లేనిపరుగుకోసం ప్రయత్నించిన డేవిడ్ వార్నర్ రెండు పరుగులకే రనౌట్ అయ్యాడు. వన్‌డౌన్ బ్యాటర్‌ప్రియం గార్గ్ పది పరుగులు, రైలీ రోసో ఎనిమిది, మనీశ్‌పాండే ఒకే ఒక్కపరుగుచేసినా వారందరినీ షమీ ఔట్‌చేసాడు. దాంతో ఢిల్లీకేపిటల్స్ ఐదు ఓవర్లలోనే 23 పరుగులకు ఐదు వికెట్లను కోల్పోయింది. అక్కడినుంచి అమన్ హాకీంఖాన్‌జట్టును ఆదుకుననఆనడు. అక్షర్‌తోకలిసి జట్టును చక్కదిద్దేప్రయత్నంచేసాడు. ఇద్దరు ఆరవ వికెట్‌కు 50 పరుగులుజోడించారు. తర్వాత అక్షర్‌పటేల్ ఔట్ అయ్యాడు. రిపల్‌పటేల్‌తోకలిసి ఆమన్‌ఖాన్ మరో కీలకభాగస్వామ్యం తెచ్చాడు. ఇద్దరూ ఏడవ వికెట్‌కు 53 పరుగులుజోడించారు. దాంతో ఢిల్లీజట్టు 100 మార్కును దాటింది. ఇక గుజరాత్ జట్టులో వెటరన్ పేసర్ ఇషాంత్‌శర్మరెండు వికెట్లతో మ్యాచ్ విన్నింగ్ స్పెల్‌వేసాడు. ఖలీల్ అహ్మద్ రెండు వికెట్లుతీస్తే కుల్దీప్‌యాదవ్ వికెట్‌తోమెరిసాడు. దీనితో సొంతగడ్డపైనే గుజరాత్ టైటాన్స్‌జట్టు ఢిల్లీకేపిటల్స్ చేతిలో ఓటమి చవిచూడాల్సి వచ్చింది. గుజరాత్‌జట్టులో కెప్టెన్ హార్ధిక్ పాండ్యాచివరివరకూ క్రీజులో ఉన్నా జట్టును ఓటమినుంచి తప్పించలేకపోయాడు. 53 బంతుల్లో 59 పరుగులుచేసి నాటౌట్‌గానే నిలిచినా ఫలితం దక్కలేదు. ఉత్కంఠగా సాగిన ఈమ్యాచ్‌లో తక్కువస్కోర్లే నమోదయ్యాయి. చివరి ఓవర్‌వరకూ ఉత్కంఠ కొనసాగింది. 19వ ఓవర్ చివరిమూడు బంతులను హ్యాట్రిక్‌సిక్సర్లుగామలిచిన రాహుల్ తెవాటియా మ్యాచ్‌ను మలుపుతిప్పాడు. ఓటమిదిశగా సాగిన గుజరాత్ టైటాన్స్‌కు ఆశలు రేకెత్తించాడు. చివరి ఓవర్‌లో విజయానికి 11 పరుగులు అవసరం కాగా ఆరుపరుగులు మాత్రమే వచ్చాయి. దీనితో ఐదు పరుగుల తేడాతో గుజరాత్ ఓటమి పాలయింది.పాండ్యా ఒంటరిపోరు వృధా అయింది.

## తాగుడికి డబ్బులివ్వలేదని తల్లిని కిరాతకంగా చంపిన కన్నకొడుకు

**విజయవాడ, మే 2, ప్రభాతవార్తప్రతినిధి:** మద్యం మత్తు మనిషి మృగంగా మారుస్తుంది, విచక్షణలేని మూర్ఖులుగా మారుస్తోంది.మద్యానికి డబ్బులివ్వలేదన్న కారణంతో మదమెక్కి 14 ఏళ్ళ కితం తండ్రిని అతి కిరాతకంగా చంపాడతను.ఆ కేసులో జైలు శిక్ష అనుభవించి, వచ్చి ఇప్పుడు తల్లిని పొట్టనబెట్టుకున్నాడు, ఎన్టీఆర్ జిల్లా గంపలగూడెం మండలం చింతల నర్వ శివారు చెన్నవరం గ్రామంలో ఈ ఘటన చోటు చేసుకుంది.మరీదు వెంకటేశ్వర్లు గ్రామంలో పనిపాటా లేకుండా తిరుగుతుంటాడు,70ఏళ్ళ వయస్సులో కష్టపడి తల్లి మరీదు వెంకమ్మ కష్టపడి సంపాదించిన డబ్బును బెదిరించి లాక్కుని వెళ్ళి తప్పతాగుతుంటాడు.2006లో తాగుడికి డబ్బులు ఇవ్వలేదని తండ్రి కర్కశంతో కొట్టిచంపాడు.ఈ కేసులో నాలుగేళ్ళు జైలు శిక్షను అనుభవించాడు.జైలు నుంచి బయటకు వచ్చిన తరువాత కుడా అతని ప్రవర్తనలో మార్పులేదు.అతని ప్రవర్తనకు విసిగి పోయి భార్య పిల్లలతో పుట్టింటికి వెళ్ళిపోయింది.దీంతో వెంకటేశ్వర్లు పూర్తిగా తల్లి మీద ఆధారపడ్డాడు.ఆమెకు ప్రభుత్వ ఇచ్చే పెన్షన సైతం లాక్కొని తాగేవాడు,డబ్బు కోసం హింసించేవాడు,అది గమనించి పుట్టింట్లో ఉంటున్న కుమార్తె తన వద్దకు వచ్చేయాలని ప్రాదేయపడింది. వెంకమ్మ వస్తానని చెప్పినా వెళ్ళలేదు. ఈ నేపథ్యంలో వెంకమ్మకు పెన్షన్ వచ్చిందని తెలిసి తల్లిని తాగడానికి పెన్షన్ డబ్బులు కావాలని అడిగాడు వెంకటేశ్వర్లు.ఆమె అందుకు అంగీకరించకపోవడంతో రెచ్చిపోయిన వెంకటేశ్వర్లు కర్రతో తల్లిని కిరాతకంగా కొట్టి చంపాడు,ఈ సంగతి తెలిసి పుట్టింట్లో ఉంటున్న హతురాలి కుమార్తె చెన్నవరం చేరుకుంది.తల్లిని శవాన్ని చూసి బావురుమంది.తల్లిని చంపిన అన్నపై పోలీసులకు ఫిర్యాదు చేసింది.గంపలగూడెం పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేసి,నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

## షెడ్యూల్ మేరకే అసెంబ్లీ ఎన్నికలు

### రాజకీయ పార్టీ ప్రతినిధుల సమావేశంలో సిఇఒ వికాస్‌రాజ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మే 2:** అసెంబ్లీ ఎన్నికల సన్నద్ధత,ఓటరు జాబితా సంబంధిత అంశాలపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ సమావేశం నిర్వహించారు. మంగళవారం బుద్ధభవన్‌లో జరిగిన ఈ సమావేశంలో కాంగ్రెస్, బిజెపి, తెలుగుదేశం, సిపిఎం,మజ్లీస్ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు. షెడ్యూల్ ప్రకారం నవంబర్,డిసెంబర్‌లో ఎన్నికలు జరిగే అవకాశం ఉందని సీఈవో తెలిపారు.

### వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసు..

## వివేకా పిఎ కృష్ణా రెడ్డిని విచారించిన సిబిఐ

హైదరాబాద్, మే 2, ప్రభాతవార్త: మాజీ మంత్రి వై.ఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో కొంతకాలంగా కనిపించకుండా పోయిన ఒకప్పటి ఆయన పిఎ కృష్ణా రెడ్డిని హైదరాబాద్ సిబిఐ అధికారులు మంగళవారం నాడు నాలుగు గంటల పాటు విచారించారు. వివేకా హత్య కేసులో సిబిఐ విచారణలో వెలుగుచూసిన విషయాలకు భిన్న ంగా కృ ష్ణా రెడ్డి హైకోర్టులో పిటిషన్ వేయడంతో పాటు మీడియాకు దీనిపై వివరాలు వెల్లడించడం తెలిసిందే. ఈ కేసులో ఇటీవల సిబిఐ వేగం పెంచిన తరువాత కృ ష్ణా రెడ్డి ని విచారించేందుకు కడపలోని పులివెందులలో గల ఆయన ఇంటికి వెళ్లగా అధికారుల ముందుకు వచ్చేందుకు నిరాకరించడం విదితమే. దీంతో కృష్ణా రెడ్డిని ఎ లాగైనా విచారించేందుకు కడపలోనే సిబిఐ అధికారులు రెండు రోజులు మకాం వేసిన ప్రయోజనం లేకుండా పోయింది. దీంతో ఆయన కుటుంబ సభ్యులకు సిబిఐ అధి కారులు తాఖీదులు ఇచ్చి విచారణ కోసం హైదరాబాద్‌కు రావాలని ఆదేశించారు. దీంతో కృష్ణా రెడ్డి మంగళవారం సాయంత్రం నాలుగు గంటల సమయంలో కోఠిలోని సిబిఐ కార్యాలయానికి విచారణ నిమిత్తం వచ్చారు. మొదట కృష్ణా రెడ్డిని అక్కడి అధికారులు గుర్తించక పోవడంతో కొద్దిసేపు వచ్చింది ఎవరనేదానిపై అయోమయం నె లకొంది. తాను ఎవరైందనేది కృష్ణారెడ్డి చెప్పడంతో సిబిఐ అధికారులు ఆయనను విచారణ గదికి తీసుకువెళ్లి నాలుగు గంటల పాటు విచారించారు.

## ఈ కామర్స్‌కి నిలయంగా తెలంగాణ..

### ఫ్లిప్‌కార్డ్ ఫుల్‌ఫిల్‌మెంట్ సెంటర్‌ను ప్రారంభించిన మంత్రి కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 2:** దేశానికే తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలుస్తుందని ఐటీ,పరిశ్రమల మంత్రి కల్వకుంట్ల తారక రామారావు పేర్కొన్నారు. ఉపాధి కల్పనతో దేశాన్ని ముందుకు తీసుకెళ్లాల్సి న అవసరం ఉందని చెప్పారు. సంగారెడ్డి ఫ్లిప్ కార్డ్ ఫుల్‌ఫిల్‌మెంట్ సెంటర్‌ను హైదరాబాద్‌లో వర్చువల్ పద్ధతి ద్వారా మంగళవారం మంత్రి కెటిఆర్ ప్రారంభించారు. తెలంగాణలో ఇప్పుడు చేస్తున్నది రేపు యావత్ దేశం అనుసరిస్తున్నదని తెలిపారు. ఈ కామర్స్ రంగం వేగంగా దూసుకెళ్తోందని స్పష్టం చేశారు. సంగారెడ్డిలో ఫ్లిప్ కార్డ్ ఫుల్‌ఫిల్‌మెంట్ సెంటర్‌ను ఏర్పాటు చేసినందుకు ఆ యాజమాన్యానికి మంత్రి కెటిఆర్ కృతజ్ఞతలు తెలిపారు. ఫ్లిప్ కార్డ్ ద్వారా ప్రత్యకంగా, పరోక్షంగా 40వేల మంది ఉపాధి కల్పన లభిస్తుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో మహిళలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు. మహిళా స్వయం సహాయక బృందాలు విజయవంతంగా పని చేస్తున్నాయని చెప్పారు.

## కార్మికులను ఏకంచేసి కెసిఆర్‌పై పోరాటంచేస్తాం

### మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్

**హైదరాబాద్, మే 2 ప్రభాతవార్త:** ఆర్‌టిసి, సింగరేణి కార్మికులకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ అన్నారు. మంగళవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. పనిగంటలు, కనీస వేతనాలు కూడా ఇవ్వలేదన్నారు. కార్మికులను ఏకం చేసి సిఎం కెసిఆర్‌పై పోరాటం చేస్తామన్నారు. మేడే సందర్భంగా సిఎం కెసిఆర్ కార్మికులను శుభవార్త చెబుతా అని చెప్పి నిరాశ చూపారన్నారు. కార్మికులకు ఎలాంటి శుభవార్త చెప్పకపోతే ఏదో వెయ్యి రూపాయలు పెంచి నిరాశ పరిచారన్నారు. కాంట్రాక్టు కార్మికలకు పర్మినెంట్ చేస్తా అని మాట తప్పారన్నారు. పదేలు అవుతున్నా ఇంత వరకు న్యాయం చేయలేదన్నారు.


## పెర్మనెంట్‌చేసి కుటుంబాలను ఆదుకున్నందుకు మీ రుణం తీర్చుకోలేం

### భావోద్వేగంతో సిఎం కెసిఆర్‌కు కృతజ్ఞతలు తెలిపిన లెక్చరర్ల సంఘాల నేతలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 2:** తమ ఉద్యోగాలను పర్మినెంట్ చేసినందుకు జూనియర్,డిగ్రీ, పాలిటెక్నిక్ తదితర ప్రభుత్వ కాలేజీల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు లెక్చరర్లు ఆనందం వ్యక్తం చేస్తూ తమ కృతజ్ఞతను చాటుకున్నారు. ఈ మేరకు మంగళవారం మంత్రి హరీశ్‌రావు,ఎమ్మెల్సీ డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కెసిఆర్ మంగళవారంనాడు సచివాలయంలో వివిధ కాంట్రాక్టు ఆధ్యాపక సంఘాల నాయకులు కలిశారు.

తమ ఉద్యోగాలను పర్మినెంటన చేసి తమ కుటుంబాలను ఆదుకున్నందుకు మీ రుణం తీర్చుకోలేమని సిఎం కెసిఆర్‌కు భావోద్వేగంతో తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తూ ధన్యవాదాలు తెలిపారు. సిఎంను కలిసిన వారిలో రెగ్యులరైజ్ ఆయన వివిధ కాంట్రాక్ట్ అధ్యాపక సంఘాల నాయకులు.... ఆర్జెడీ కాంట్రాక్ట్ అధ్యాపకుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గాదె వెంకన్న, తెలంగాణ ప్రభుత్వం కాలేజీల కాంట్రాక్ట్ అధ్యాపకుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కనకచంద్రం, ప్రభుత్వ కాలేజీల కాంట్రాక్ట్ అధ్యాపకుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రమణరెడ్డి, కార్యదర్శి సురేష్,మైనారిటీ కాంట్రాక్ట్ అధ్యాపకుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రహీం,మాలతి,కొండల్,శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# హుక్కా కేంద్రంపై టాస్క్‌ఫోర్స్ పోలీసుల దాడి.. నిర్వాహకుల అరెస్టు



టాస్క్‌ఫోర్స్ పోలీసులకు పట్టుబడ్డ హుక్కా నిర్వాహకులు

**హైదరాబాద్, మే 2, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో హుక్కా దందా ఆగడం లేదు. ప్రమాదకరమైన సిగరెట్ పైపులను వాడుతూ నాసిరకం పొగాకుతో పాటు మత్తుగా వుండేందుకు కొన్నిరకాల రసాయన మిశ్రమాలను కలుపుతూ యువతను ఆకర్షిస్తూ వారి ఆరోగ్యాన్ని పాడుచేస్తున్న హుక్కా దందాపై టాస్క్‌ఫోర్స్ పోలీసుల దాడుల ప రంపర కొనసాగుతూనే వుంది. వారం రోజుల క్రితం నారాయణగూడ పరిధిలో ఓ హుక్కా కేంద్రంగా దాడిచేసిన టాస్క్‌ఫోర్స్ పోలీసులు సోమవారం రాత్రి గోల్కొండ లోని బడాబజార్‌లో రహస్యంగా సాగుతున్న మరో కేంద్రంపై దాడిచేశారు. ఈ సందర్భంగా ఇద్దరు నిర్వాహకులు దొరికిపోగా వారి వద్ద నుంచి పెద్ద ఎత్తున హుక్కా పైపులతో పాటు ఇతర సామాగ్రి జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను టాస్క్‌ఫోర్స్ డిసిపి రాధాకిషన్ రావు మంగళవారం మీడియాకు వెల్లడించారు. గోల్కొండలోని బడాబజార్‌లో గల ఓ ఫంక్షన్ హాల్‌లో మిర్జా ఇబ్రహీం అహ్మద్ (23), మహమ్మద్ వాజిద్ (22)లు కొంత కాలంగా ఈ హుక్కా కేంద్రాన్ని నడుపుతున్నారు. హుక్కా కేంద్రం వద్దకు కొందరు యువకులు రెగ్యులర్‌గా వస్తుండడంతో నిర్వాహకులకు మంచి ఆదాయం కూడా వస్తోంది, వాస్తవానికి హుక్కా కేంద్రాలను సర్కారు చాలా కాలం క్రితమే నిషేధించింది. వీటివల్ల యువత ఆరోగ్యగం పాడవుతుండడంతో పాటు ప్రమాదకరమైన, నాసికరం అయిన పొగాకు, రసాయన మిశ్రమాలతో రూపొందిన హుక్కా పీల్చడం వల్ల వీటికి బానిసలుగా మారిన వారు ప్రాణాలు కోల్పోయే ప్రమాదం కూడా వుంది. కాగా ఈ కేంద్రాన్ని ది పాన్ హౌస్ ఎన్ మోర్ పేరిట మీర్జా గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో నిర్వాహకులు నడుపుతున్న విషయాన్ని పసిగట్టిన పశ్చిమ మండల టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ ఖలీల్ పాషా నేతృత్వంలోని టాస్క్‌ఫోర్స్ పో లీసు బృందం పక్కాగా వ్యవహరించి దాడి చేసింది. ఈ సందర్భంగా ఇద్దరు నిర్వాహకులు దొరికిపోగా వీరి అనుచరుడు బేగ్ పారిపోయాడు. ఈ సందర్భంగా పెద్ద ఎ త్తున హుక్కా నిలువలతో పాటు పైపులను ఇతర వస్తువులను జప్తు చేశారు. వీటి విలువ 60 వేల రూపాయలుగా తేలింది. కాగా పట్టుబడ్డ నిందితులను తదుపరి వి చారణ నిమిత్తం గోల్కొండ పోలీసులకు అప్పగించారు.

## నా ఫేస్‌బుక్ హాక్ అయింది: ఎమ్మెల్యే జగ్గారెడ్డి

**హైదరాబాద్, మే 2, ప్రభాతవార్త:** నా అఫిషియల్ ఫేస్ బుక్ పేజీ హ్యాక్ అయిందని ఎమ్మెల్యే జగ్గారెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. హ్యాక్ చేసి రకరకాల పోస్టులు పెడుతున్నారన్నారు. గతంలో కూడా ఇలా హ్యాక్ అయితే కంప్లైంట్ ఇవ్వడం జరిగిందని, ఇప్పుడు కూడా సైబర్ క్రైమ్ టీం మళ్లీ హ్యాక్ అయిందన్నారు. ఇలా హ్యాక్ అవ్వడం మా బ్యాడ్ లక్ అన్నారు. హ్యాస్ చేసి పోస్టులు పెట్టడం ఒక దరిద్రమంటే, ఆ పోస్టుపై దరిద్రంగా కామెంట్స్ పెట్టేవాళ్లు ఉంటారు. అది ఇంకా దరిత్రం అన్నారు. అందరూ గమనించలన్నారు.

# ఉగ్రరూపం చూడబోతున్నారు: 'అల్లరి' నరేష్

నాంది మూవీతో విజయవంతమైన చిత్రాన్ని అందించిన హీరో అల్లరి నరేష్.. డైరెక్టర్ విజయ్ కనకమేడల మరో యూనిక్ ఇంటెన్స్ చిత్రం ఉగ్రంతో రాబోతున్నారు.. ఈచిత్రాన్ని షైన్ స్క్రీన్స్ పతాకంపై సాహు గారపాటి, హరీష్ పెద్ది నిర్మించారు.. మిర్నా మీనన్ హీరోయిన్‌గా నటించింది.. ఇప్పటికే ప్రమోషనల్ కంటెంట్‌కు మంచి స్పందన వచ్చింది.. మే 5న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈసందర్భంగా ఉగ్రం ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. హీరో అల్లరి నరేష్ మాట్లాడుతూ, ఈచిత్రం తనకు 60వ సినిమా అన్నారు. ఈజర్నీలో చాలా మంది దర్శకులు, రచయితలు, నిర్మాతలు ఉన్నారని తెలిపారు . అందరికీ కృతజ్ఞతలు అని తెలిపారు. నాందికి పనిచేసిన టీం దాదాపుగా ఈచిత్రానికి పనిచేసిందన్నారు. విజయ్ నేను ఈ సినిమా అనుకున్నపుడే నాందికి మించి ఉండాలని భావించామని, ఆ అంచనాలను అందుకోవటానికి నాతోపాటు విజయ్, సిద్, అబ్బూరి రవి, శ్రీచరణ్ అందరూ కష్టపడి పనిచేశామన్నారు. మిర్నా




చక్కగా నటించిందన్నారు. మా నిర్మాతలు ఎక్కడా రాజీపడకుండా చేశారని అన్నారు. ఈచిత్రం కోసం దాదాపు 73 రోజులు రోజుకి దాదాపు 16 గంటలు పనిచేశామని అన్నారు. ఇప్పటి వరకు కితకితలు పెట్టాను. కొన్నిసార్లు ఎమోషన్ చేశానని, కానీ ఇపుడు ఉగ్ర రూపం చూడబోతున్నారని అన్నారు. ఈసినిమాను అందరూ ఆదరిస్తారని కోరుకుంటున్నానని అన్నారు. కార్యక్రమంలో గెస్ట్‌గా వచ్చిన నిఖిల్ మాట్లాడుతూ, ఈచిత్రం బ్లాక్‌బస్టర్ అవుతుందన్నారు.. అడివి శేష్ మాట్లాడుతూ, ఈచిత్రం యూనిట్ ఉగ్రంతో మరో హిట్ కొట్టబోతోందని అన్నారు. కార్యక్రమంలో సందీప్ కిషన్, విశ్వక్‌సేన్, హరీష్ శంకర్, అనిల్ రావిపూడి, చిత్ర దర్శకుడు విజయ్ కనకమేడల, నిర్మాత హరీష్ పెద్ది, నిర్మాత సాహు గారపాటి, మిర్నా మీనన్, వశిష్ట, రాజేష్ దండా, శివ నిర్వాణ, విఐ

## 'దాసరి ఫిల్మ్ అవార్డులు'

దివంగత దర్శకరత్న దాసరి నారాయణరావు జయంతి పురస్కరించుకుని ప్రసాద్‌ల్యాబ్స్‌లో దాసరి ప్రతిభా పురస్కారాల ప్రదానోత్సవ సభను పలువురు సినీ ప్రముఖుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు.. తమ్మారెడ్డి భరద్వాజ, ముత్యాల సుబ్బయ్య, వివి వినాయక్, సి.కల్యాణ్, ఫెడరేషన్ ప్రెసిడెంట్ అనిల్ వల్లభనేని, ఆలీ, టిఎస్‌డిసి ఛైర్మన్ అనిల్ కూర్మాచలం, ధవళ సత్యం, రేలంగి నరసింహారావు, రాజా వన్నెంరెడ్డి, డాక్టర్ రఘునాథ్ బాబు (దాసరిగారి అల్లుడు), రైటర్ రాజేంద్రకుమార్, తదితరులు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు.. ప్రముఖ దర్శకుడు కృష్ణశంశీ, శతాధిక చిత్ర కథానాయకుడు శ్రీకాంత్, డాక్టర్ బ్రహ్మానందం, బలగం నిర్మాత హర్షిత్‌రెడ్డి, వంశీ



రామరాజు, కళా జనార్ధన్, వైజాగ్ డిస్ట్రిబ్యూటర్ గౌరీశంకర్, దివాకర్, పబ్లిసిటీ డిజైనర్ రాంబాబు, విఎఫ్‌ఎక్స్ చందు, సీనియర్ ఫిల్మ్ జర్నలిస్టు ప్రభు, దీరజ అప్పాజీ, కవిరత్న చింతల శ్రీనివాస్ తదితరులు దాసరి ప్రతిభా పురస్కారాలను అందుకున్నారు. ప్రముఖ నిర్మాత తుమ్మలపల్లి రామసత్యనారాయణ, వాసవీ ఫిల్మ్ అవార్డ్సు వ్యవస్థాపకులు కొత్త వెంకటేశ్వరరావు, ముడిపడిగి రాజు ముఖ్యసలహాదారులు బండారు సుబ్బారావు, షబ్బతి వెంకట రవికుమార్ సారథ్యంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగిన ఈ వేడుకలో ఆంధ్ర, తెలంగాణలో పలు భాషల్లో విశేష కృషిచేస్తున్న ప్రతిభావంతులకు కూడ ఈ పురస్కారాలు అందజేశారు.

## 'ది స్టోరీ ఆఫ్ బ్యూటిఫుల్ గర్ల్'

వైవిధ్యమైన కథలకు తెరతీసిన తెలుగు ఇండస్ట్రీ మరో వినూత్నమైన కథతో ' ది స్టోరీ ఆఫ్ ఏ బ్యూటిఫుల్ గర్ల్' సినిమాతో ప్రేక్షకులను అలరించటానికి వస్తుంది.. తెలుగు బ్యూటిఫుల్ హీరోయిన్ చార్మికౌర్‌తో జెన్ నెక్ట్స్ మూవీస్ బ్యానర్ తెరకెక్కించిన మంత్ర సినిమా పెద్ద సెన్సేషనల్ హిట్‌గా నిలిచింది.. ఆసినిమాతో చార్మి కెరీర్ ఓ మలుపు తిరిగిన విషయం విదితమే.. తర్వాత ఇదే బ్యానర్‌లో మళయాళ గ్లామరస్ హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్‌తో బట్టర్ ఫ్లై చిత్రాన్ని తెరకెక్కించింది.. ఈసినిమా అనుపమ కెరీర్‌లో బెస్ట్ ఫిల్మ్‌గా నిలిచింది.. దీంతో జెన్ నెక్ట్స్ మూవీస్ బ్యానర్‌తో అనుపమకు ప్రత్యేక అనుబంధం ఏర్పడింది.. అలాంటి హిట్ చిత్రాలను తెరకెక్కించిన



ఈసంస్థ ఇపుడు ఈచిత్రానిని మే12న ప్రపంచ వ్యాప్తంగా రిలయెన్స్ సంస్థ ద్వారా విడుదలకు సిద్ధంమైంది.. ఇప్పటికే విడుదలచేసిన ఈ మూవీ టీజర్ ఆకట్టుకుంటోంది.. లవ్, యాక్షన్‌తోపాటు క్రైమ్, థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌తో ఈ టీజర్ చాలా ఆసక్తికరంగా సాగాఇంది.. ఓ మర్డర్ కేసును సాల్వ్‌చేసే ప్రాసెస్‌లో అన్ని కోణాల్లో జర్నలిస్టులు, పోలీసులు ఇన్వెస్టిగేషన్ చేసే నేపథ్యంల ఈ కథ సాగుతుందని తెలిసింది. రవిప్రకాష్ బోడపాటి రచన, దర్శకత్వంలో ప్రసాద్ తిరువల్లూరి, పుష్యమి ధవళేశ్వరరావు సంయుక్తంగా కలిసి నిర్మిస్తుననఆనరు.. నిహాల్ కోఆటి హీరోగా, దృషికా చందర్ హీరోయిన్‌లతో పాటు సీనియర్ నటుడు మధునందన్, భార్గవ పోలుదాసు, భావన దుర్గం, సమర్ధ యుగ్ అలాగే ప్రముఖ జర్నలిస్టు దేవి నాగావల్లీ, మెహర్ శ్రీరామ్ తదితరులు నటిస్తున్నారు. వైవిధ్యమైన కథతో నేటితరం యువతకు నచ్చేలా ఈచిత్రాన్ని తెరకెక్కించామని యువతకు కావాల్సిన అన్ని అంశాలతోపాటు ఓ మంచి సందేశం ఈసినిమాలో ఉంటుందని తెలిపారు.




## ఓటిటిలో నేరుగా స్ట్రీమింగ్ : 'ఎయిర్'



బెన్ ఎఫ్లెక్ నటించిన ఎయిర్ చిత్రం డిజిటల్ ప్రీమి యర్ అందించబోతున్నట్టు ప్రేమ్ వీడియో ప్రకటిం చింది. అమెజాన్ స్టూడియోస్, స్కైడ్యాన్స్ స్పోర్ట్స్, ఆర్టిస్ట్స్ ఈక్విటీ , మాండలే పిక్చర్స్ రూపొం దించి విమర్శకుల ప్రశంసలు పొందిన 'ఎయిర్'. మే 12 నుంచి ఇది ప్రపంచ వ్యాప్తంగా 240కి పూఇగా దేశాలు, ప్రాదేశిక ప్రాంతాల్లో స్ట్రీమ్ కానుంది.. ప్రేక్షకులు, విమర్శకుల ప్రశంసలు పొందిన ఎయిర్ ప్రస్తుతం టమోటో మీటర్ నుంచి 92శాతం సర్టిఫైడ్ ఫ్రెష్ రేటింగ్ అందుకుంది.. అలాగే రొటీన్ టామాటోస్ నుంచి 98శాతం వెరిఫైడ్ ఆడియెన్స్ స్కోర్, సినిమా స్కోర్ నుంచి ఎ పొందిందని తెలిపారు. దర్శకుడు బెన్ ఎఫ్లెక్ దర్శకత్వం వహించిన ఎయిర్ చిత్ర కథ ఎయిర్ జోర్డన్ బ్రాండ్తఓ ప్రపంచ క్రీడలను సమకాలీన సంస్కృతిలోవిప్లవాత్మక మార్పులు తెచ్చిన నైకీకి చెందిన అప్పటి బాస్కెట్ బాల్ డివిజన్‌కు చెందిన మైకేల్ జోర్డన్‌కు చెందిన నమ్మశక్యం కాని ఆటను మలుపు తిప్పిన భాగస్వామ్యాన్ని వెల్లడిస్తుంది.. తనకుమారుడిలో ఉన్న అద్భుత నైపుణ్యం గురించి ఏమాత్రం రాజీపడని తల్లి. చరిత్రలో నిలిచిపోయిన దిగ్గజ బాస్కెట్ బాల్ ఆటగాడి కథ ఇది..

## 'గార్డియన్స్ ఆఫ్ ది గెలాక్సీ వాల్యూమ్ -3



'గార్డియన్స్ ఆఫ్ ది గెలాక్సీ వాల్యూమ్ -3 ఈవారం విడుదల కానుంది.. అందుకే అభిమానుల్లో ఉత్సాహం రెట్టింపు స్థాయికి చేరుకుంది.. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రతిఒక్కరూ ముఖ్యంగా భారతీయ అభిమానులు తమ అభిమాన గ్రూట్ కోసం ఎదురు చూస్తున్నారు. అందులో మన సూపర్ స్టార్ సల్మాన్‌ఖాన్ కూడ ఒకరు.. గ్రూట్ ప్రపంచ వ్యాప్తంగా చాలా మంది అభిమానుల హృద యాల్లో తన ముద్ర వేసుకున్నాడు. సల్మాన్ ఖాన్ తక్కువ మాటలు మాట్లాడే వ్యక్తి.. ఈసందర్భంగా విడుదల చేసిన వీడియోలో సల్మాన్ తన రోజువారీ సినిమా ప్రమోషన్లలో లాగే హాస్యభరితమైన టేక్‌తో గ్రూట్ స్టైల్‌లో ఉన్నారు. మే 5న ఈచిత్రం విడుదల కానుంది.. మార్వెల్ స్టూడియోస్ వారి గార్డియన్స్ ఆఫ్ ది గెలాక్సీ వాల్యూం-3 ఈ శుక్రవారం హిందీ, తమిళ, తెలుగు, ఇంగ్లీషు భాషల్లో విడుదల కానుంది.

## 'అయ్యో పాపం' నుంచి పాట విడుదల



సమాజంలో, కుటుంబాల్లో జరుగుతున్న అనుమానాస్పద సమస్యలను, మంచి చెడులను ఎత్తిచూపుతూ, అట్టి సమస్యలను ఎలా అరికట్టాల అనే దానిపై చిత్రీకరించిన మెసేజ్ ఓరియెంటెడ్ చిత్రం 'అయ్యో పాపం'.. బాలా క్రియేషన్స్ పతాకంపై రజనీకుమార్, జీవన్ కుమార్ సఫాన్స్ హీరో, హీరోయిన్లుగా నటించారు.. దర్శకుడిగా కొర్ర శంకర్ నాయక్ ముప్పలను పరిచయం చేస్తున్నారు. ప్రసాద్ రాజు నిర్మిస్తున్నారు.. షూటింగ్ శరవేగంగా జరుపుకుంటోంది.. ఈసందర్భంగా హైదరా బాద్‌లో ఫిలింఛాంబర్‌లో చిత్రం ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు. టిఎఫ్‌సిసి ప్రెసిడెంట్ ప్రతాని రామకృష్ణగౌడ్ లయన్ సాయివెంకట్, ఈచిత్రం ఫస్ట్‌లుక్ పోస్టర్, సాంగ్‌ను విడుదల చేశారు. ప్రతాని మాట్లాడుతూ, నేటి సమాజంలో జరుగుతున్న పరిణామాలపై మంచి కాన్సెప్ట్ ఉన్న కథను ఎంచుకుని తీసిన ఈచిత్రంలోని సాంగ్ చాలా బాగుందన్నారు. ఈ పాటలాగే సినిమాకూడ బిగ్ హిట్ అవ్వాలని కోరుకుంటన్నానని అన్నారు. లయన్ సాయి వెంకట్ మాట్లాడుతూ, విలేజ్ బ్యాక్ డ్రాప్‌లో మంచి కథతో సినిమా తీస్తే ప్రేక్షకులు తప్పకుండా ఆదరిస్తారని చాలా సినిమాలు రుజువు చేశాయన్నారు. ఈచిత్రం పెద్ద హిట్ అవ్వాలని కోరుకుంటున్నానని అన్నారు. కార్యక్రమంలో చిత్ర దర్శకుడు కొర్ర శంకర్ నాయక్, హీరో రజినీ కుమార్, సంగీత దర్శకుడు భాను, గిరిబాబు తనయుడు బోసుబాబు, జబర్దస్త్ షేకింగ్ శేషు తదితరులు మాట్లాడారు.



# శ్రీనివాస్ బెల్లంకొండ 'చత్రపతి' యాక్షన్ ధమాకా 'ధార్' ట్రైలర్

డైనమిక్ హీరో శ్రీనివాస్ బెల్లంకొండ, ప్రముఖ నిర్మాణ సంస్థ పెన్ స్టూడియోస్‌లో రూపొందుతున్న మోస్ట్ ఎవైటెడ్ ఫిల్మ్ 'చత్రపతి'తో బాలీవుడ్‌లో గ్రాండ్ ఎంట్రీ ఇవ్వబోతున్నారు. రాజమౌళి బ్లాక్ బస్టర్‌న చత్రపతికి రీమేక్‌గా అదే టైటిల్‌తో ఈచిత్రాన్ని గ్రాండ్‌గా తెరకెక్కించారు. స్టార్ డైరెక్టర్ వివి వినాయక్ దర్శకత్వం వహిస్తున్న ఈచిత్రం ఈనెల 12న విడుదల కానుంది.. ఈ సినిమా పవర్‌ప్యాక్డ్ టీజర్ భారీ బజ్‌ను క్రియేట్ చేసింది. మేకర్స్ తాజాగా మంగళవారం థియేట్రికల్ ట్రైలర్‌ను విడుదల చేశారు. హీరో పొరుగుదేశంలో అల్లర్ల తర్వాత పాకిస్థాన్ నుంచి



భారతదేశ్యానికి వలన వచ్చిన తన తల్లి, తమ్ముడి కోసం వెతుకుతుంటాడు.. అతను తన ప్రజల హక్కుల కోసం పోరాటానికి పవర్‌ఫుల్ వ్యక్తులకు వ్యతిరేకరంగా వెళ్తాడు. తల్లి తుపాకీతో కథానాయకుడిని కాల్చి చంపటంతో ట్రైలర్ పూర్తయింది. కాగా సినిమా బ్యాక్‌డ్రాప్‌ను మార్చి దర్శకుడు వివి వినాయక్ చత్రపతిని యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కించారు. యాక్షన్ ధమాకా దార్ ట్రైలర్ మాస్‌కు పండుగలా ఉంది. టైటిల్ రోల్‌లో శ్రీనివాస్ బెల్లంకొండ రగ్డ్ అండ్ మాస్‌గా కన్పించారు.. తన పాత్రని చాలా యీజ్‌తో చేశారు. ఎమోషన్ సీన్స్‌లోఅద్భుతంగా నటించారు. నుష్రత్ భరుచ్చా హీరయిన్ పాత్రలో గ్లామరస్‌గా కన్పించింది. పెన్ స్టూడియోస్ పతాకంపై డాక్టర్ జయంతిలాల్ గడా ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. పెనన మరుధర్ సినీ ఎంటర్‌టైన్‌మెంట్‌కు ధవల్ జయంతిలాల్ గడా , అక్షయ్ జయంతిలాల్ గడా ఈచిత్రాన్ని ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేయబోతున్నారు.

## ఆర్య-గౌతమ్ కార్తీక్ 'మిస్టర్ ఎక్స్'



ప్రిన్స్ పిక్చర్స్ ఆర్య, గౌతమ్ కార్తీక్ ప్రధాన పాత్రల్లో మిస్టర్ ఎక్స్ అనే కొత్త ప్రాజెక్టును అధికారికంగా ప్రకటించారు. అనౌన్స్‌మెంట్‌తో విడుదలైన ఫస్ట్‌లుక్ పోస్టర్, మోషన్ పోస్టర్లకు మంచిస్పందన వస్తోంది. ఆర్య హీరోగా నటిస్తున్న ఈచిత్రంలో గౌతమ్ కార్తీక్ విలన్‌గా నటిస్తున్నారు. ఈచిత్రానికి ఎఫ్‌ఐఆర్ సినిమా ఫేం మను ఆనంద్ రచన, దర్శకత్వం వహిస్తున్నారు. ఇది యాక్షన్ ప్యాక్డ్ ఎంటర్‌టైనర్‌గా ఉంటుంది.. ఈ చిత్రంలో ఉగాండా, సెర్బియాలో చిత్రీకరించబడే హై ఆక్టేన్ యాక్షన్ సన్నివేశాలుంటాయి.. ప్రిన్స్ పిక్చర్స్ ఎస్ లక్ష్మణ్‌కుమార్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలను త్వరలో తెలియజేస్తామని మేకర్స్ తెలిపారు. ఈచిత్రాన్ని తెలుగు, తమిళ కన్నడ, మలయాళ, హిందాఈ భాషల్లో విడుదల చేయనున్నారు.

## 'యాద్గిరి అండ్ సన్స్' ట్రైలర్

శ్రీ వెంకటేశ్వరక్రియేటివ్ వర్క్స్ పతాకంపై అనిరుధ్, యశస్విని జంటగా భిక్షపతి రాజు పందిరి దర్శకత్వంలో చంద్రకళ పందిరి నిర్మించిన రియల్ ఇన్సిడెంట్ బేస్డ్‌స్టోరీ యాద్గిరి అండ్ సన్స్.. అన్ని హంగులు పూర్తిచేసుకుని మే 5న ప్రేక్షకులముందుకు రాబోతోంది.. తాజాగా ప్రీరిలీజ్ వేడుకను హైదరాబాద్‌లోఘనంగా నిర్వహించారు.. బీమ్లానాయక్ దర్శకుడు సగర్ కె.చంద్ర ఈచిత్రం




ట్రైలర్‌ను విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు.. ట్రైలర్ చూశానని, చాలా ఇన్నోవేటివ్‌గా ఉందన్నారు. ఏంటి ఇందులో కథ అని దర్శకుడిని అడిగి తెలుసుకున్నానని తెలిపారు. రియల్ ఇన్సిడెంట్స్‌తో ఇలాంటి సినిమాను రూపొందంచటం గ్రేట్ అన్నారు. చాలా మంచి అటెంప్ట్ చేశారన్నారు. మంచి కంటెంట్‌ను సపోర్ట్‌చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అనిరుద్ ,రోహిత్ చాలా బాగా చేశారన్నారు.. ఈచిత్రం విజయవంతం కావాలని కోరుకుంటున్నానని అన్నారు. కార్యక్రమంలో హీరో అనిరుధ్, విలన్‌గా చేసిన రోహిత్, సంగీత దర్శకుడు విజయ్ కురాకుల, దర్శకుడు భిక్షపతిరాజు మాట్లాడారు.

## 'అంతం కాదిది ఆరంభం'



క్రసెంట్ సినిమాస్, కృష్ణ ప్రొడక్షన్స్ సంయుక్తంగా నూతన దర్శకుడు ఇషాన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం అంతం కాదిది ఆరంభం... పవర్‌ఫుల్ టైటిల్‌తో ఈచిత్రాన్ని ప్రభు పాల్‌రాజ్, సిరాజ్ నిర్మిస్తున్నారు. తాజాగా ఈచిత్రం టైటిల్ లుక్ పోస్టర్‌ను టాలెంటెడ్ యాక్టర్ జెడి చక్రవర్తి విడుదలచేసి యూనిట్‌కు శుభాకాంక్షలు తెలిపారు. కొత్త టీం అంతా కలిసి చేసిన ఈచిత్రం మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నానని అన్నారు. ఈసందర్భంగా నిర్మాతలు మాటాడుతూ, త్వరలో ఈచిత్రానికి సంబంధించి ఇతర వివరాలను తెలియజేస్తామన్నారు. ఇషాన్, ప్రణాళి, రాకెట్ రాఘవ, ప్రవీణ్, కరాటే కల్యాణి, గీతాసింగ్,నాగమహేష్ తదితరులు నటిస్తున్నారు.





# ఊబకాయాన్ని తరిమేస్తుంది..

అన్ని కాలాల్లో, అన్ని చోట్లా దొరికే పండంటే.. అరటిపండే కదూ! అందుకే మండే ఎండల్లోనూ దీనికి కొరత ఉండదు. దీని ఖరీదు కూడా అందరికీ అందుబాటులో ఉంటుంది. పైగా ఇదెంతో ఆరోగ్యకరమైంది. ముఖ్యంగా మన ఆడవాళ్లు అలక్ష్యం చేయడానికి వీల్లేనిది. ఇంతకీ ఇందులో మేలు చేసే గుణాలేమున్నాయి. ఎందుకు తినాలి అనేగా మీ సందేహం! ఆరోగ్య నిపుణులు ఏం చెబుతున్నారంటే...

- అరటిపండులో పిండిపదార్థాలు, పీచు, విటమిన్లు, రైబోఫ్లేవిన్, ఫోలేట్, నియాసిన్, కాపర్, పొటాషియం, మాంగనీస్, సోడియం, కాల్షియం, భాస్వరం, మెగ్నీషియంలు ఉన్నందున మంచి పోషకాహారం.
- రక్తంలో చక్కెర స్థాయిని క్రమబద్ధం చేస్తుంది. జీర్ణ ప్రక్రియను మెరుగుపరుస్తుంది.
- గుండె, మూత్రపిండాలు, ఎముకలను ఆరోగ్యంగా ఉంచుతుంది. కొన్ని రకాల అలర్జీలను తగ్గిస్తుంది. శరీరం ఐరన్‌ను గ్రహించడంలో ఇది తోడ్పడుతుంది.
- అరటిపండులోని యాంటీఆక్సిడెంట్లు అనారోగ్యాలను దరిచేరనివ్వవు. ఈ పండుని తింటే త్వరగా ఆకలి తీరినట్లుంటుంది. దీంతో అధిక ఆహారం తీసుకోవడం, ఊబకాయం రావడం లాంటి అవస్థలకు చోటుండదు. అరటిలోని పోషకాలు ఎర్ర రక్త కణాలను వృద్ధిపరుస్తాయి. రక్తపోటును అదుపులో ఉంచడమే కాదు కంటి చూపు మెరుగుపరుస్తాయి.
- శరీరంలో హానికరమైన రసాయనాలను తొలగిస్తుంది.
- ఈ పండు త్వరగా అరిగి, తక్షణ శక్తినీ ఇస్తుంది. రోజుకొక అరిపండు తింటే వేసవి తాపం నుంచి బయటపడొచ్చు. కస్టర్డ్, ఫ్రైట్ సలాడ్ రూపాల్లో మరింత రుచిగా ఉంటుంది. ❑

# అతి కొద్ది కాలంలోనే అచిర కీర్తి..

**చేతిరాతతోనే ప్రత్యేకత సాధించింది. అలాగని ఆమెవి ముత్యాల్లాంటి అక్షరాలో, మెరుపుల్లాంటి వాక్యాలో కాదు. అక్షరాలను తిరగేసి రాయడంతో దిట్ట అనిపించుకుని, అనేక అవార్డులూ అందుకుంది మామిడి రమ్య. అతి కొద్ది కాలంలోనే అచిర కీర్తి ఎలా సాధ్యమైందో ఆమె మాటల్లోనే..**



మాది అల్లూరి సీతారామరాజు జిల్లా పెదవలస గ్రామం. అమ్మ మీనాక్షి. నాన్న మోహన్‌రావు కిరాణాకొట్టు నడుపుతారు. మేం నలుగురు ఆడపిల్లలమైనా నిర్లక్ష్యం చేయకుండా అందరినీ చదివించారు. స్కూల్లో సరదాగా స్నేహితులు, కుటుంబసభ్యుల పేర్లు తిరగరాసి అద్దంలో చూపిస్తే అంతా మెచ్చుకునేవాళ్లు. కానీ అదే గుర్తింపు తెస్తుందని అప్పుడు తెలీదు. చదువైపోయేదాకా మిర్రర్ రైటింగ్ జోలికి వెల్లలేదు. గతేడాది డిప్లొమా అయ్యాక ఏదైనా భిన్నంగా చేయాలనుకుని మా టీచర్‌ను కలిశాను. ఆయన మిర్రర్ రైటింగ్‌ను ప్రస్తావించడంతో గూగుల్లో వెతికాను. వివిధ భాషల్లో వేగంగా తిరగ రాసేవారికి జాతీయ, అంతర్జాతీయ గుర్తింపు వస్తుందని తెలిసింది. అది నాకు చేతనైన విద్యే. దాన్ని ప్రొఫెషనల్‌గా ఎలా మార్చుకోవాలో శోధించాను. అందాకా తెలుగు, ఆంగ్లాలు మాత్రమే రాసే నేను అంతర్జాలం సాయంతో హిందీ, గుజరాతీ, తమిళం, మలయాళం, నేపాలీ తదితర భాషలు నేర్చుకున్నాను. వాటన్నిటినీ, అంకెలనూ కూడా తిరగేసి రాయడంలో పట్టు సాధించాను. అనేక భాషల్లో ప్రావీణ్యం.. నా ప్రతిభకు బాగానే గుర్తింపు వచ్చింది. వందేమాతర గీతాన్ని తెలుగులో 90 క్షణాల్లో తిరగేసి రాసినందుకు, ఆంగ్లంలో తెలుగు, ఇంగ్లీష్, హిందీ, తమిళ, మలయాళ భాషల్లో వందేమాతర గీతాల మిర్ర్ రైటింగ్‌కు పురస్కారాలు వచ్చాయి. తెలుగులో రామయాణం, ఆంగ్లంలో అంబేడ్కర్ చరిత్ర, హిందీలో రంజాన్ పండుగ చరిత్ర, తమిళ, మలయాళ, నేపాలీ, గుజరాతీ తదితర భాషల్లో వందేమాతర గీతాన్ని రాసినందుకు ఇంటర్నేషనల్ ఎక్సలెన్సీ అవార్డు లభించింది. గతేడాది డిసెంబరులో కలాం వరల్డ్ రికార్డు కూడా వచ్చింది. ఒకే ఏడాది 5 ప్రతిష్ఠాత్మక అవార్డులు అందుకున్నందుకు నాకంటే ఎక్కువ అమ్మానాన్నలు సంతోషించారు. మరింత ప్రగతి సాధించేందుకు మరో 40 బాషలు నేర్చుకుంటున్నాను.



**గిన్నిస్‌బుక్‌లో స్థానం సాధిస్తా...** ఏదైనా దక్కించుకోవాలంటే నిత్యశోధన, పట్టుదల ఉండాలని టీచర్లు చెప్పేవారు. అందుకే మిర్రర్ రైటింగ్‌లో కష్టపడి సాధన చేశాను. అమ్మానాన్నలకు మంచి పేరు తేవాలని పట్టుదలతో శ్రమించాను. జాతీయ, అంతర్జాతీయ గుర్తింపు ఆనందాన్నిస్తోంది. కానీ ఆర్థిక వనరులు లేక ఇబ్బంది పడుతున్నాను. విదేశాల నుంచి వచ్చే అవార్డులను విడిపించుకోవడానికి డెలివరీ చార్జీలకే వేలకొద్దీ ఖర్చవుతోంది. ఆర్థిక ప్రోత్సాహం లభిస్తే గిన్నిస్‌బుక్‌లో కూడా స్థానం సంపాదించగలననే నమ్మకం నాకుంది. ❑

# వేసవిలో జాగ్రత్తలు అవసరం

గర్భం దాల్చిన మహిళల శరీరంలో వచ్చే మార్పుల వారికి కొంత ఇబ్బంది కలిగిస్తాయి. వేసవిలో ఎండలు గర్భిణులను మరింత అసౌకర్యానికి గురిచేస్తాయి. అయితే 'ఆహారం నుంచి దుస్తుల వరకు కొన్ని జాగ్రత్తలు పాటిస్తే వేసవిలోనూ హుషారుగా ఉండొచ్చు.



**హైడ్రేషన్:** రోజుకు కనీసం మూడు లీటర్ల నీళ్లు తాగాలి. కొబ్బరి నీళ్లు లేదా తాజా పండ్ల రసాలు తాగుతూ ఉండాలి. ఒంట్లో నీటి శాతం తగ్గకుండా చూసుకుంటే ఎండ వేడి నుంచి ఉపశమనం లభిస్తుంది.

**ఆహారం:** ఆకుకూరలు, మొలకెత్తిన విత్తనాలతో చేసిన సలాడ్స్, పండ్లు ఆహారంలో ఎక్కువగా ఉండేలా చూసుకోవాలి. పెరుగు, మజ్జిగ కూడా చల్లదనాన్ని ఇస్తాయి. ఎక్కువగా నూనె, నెయ్యి, మసాలా, ఉప్పు ఉన్న ఆహారాన్ని చాలా వరకు తగ్గించాలి.

**వ్యాయామం:** తేలికైన వ్యాయామాలు చేయాలి. ఎక్కువ సమయం నిల్చోవడం, కూర్చోవడం వల్ల కాళ్ల మీద ఒత్తిడి పడుతుంది. అప్పుడు కాళ్లను కొంచెం ఎత్తులో ఉంచాలి.

**దుస్తులు, చెప్పులు:** వదులుగా, తెలుపు రంగులో ఉన్న దుస్తులు ధరించాలి. గర్భం దాల్చిన తరువాత పాదాలు వాపులు వస్తుంటాయి. పాదాలకు సౌకర్యంగా ఉండే చెప్పులు వేసుకుంటే ఏ ఇబ్బంది ఉండదు.

**నిద్ర:** బయట ఎండలు ఎక్కువగా ఉండే ఈ సమయంలో మధ్యాహ్నం కూడా కనీసం అరగంట నిద్రపోయేలా ప్రణాళిక వేసుకోవాలి. ❑

# మ్యాంగో కుల్ఫీ



**కావలసినవి :** పాలు–500 ఎంఎల్, కండెన్స్‌డ్ మిల్క్– 100 ఎంఎల్, మామిడిపండు గుజ్జు – 100గ్రా, పంచదార–50గ్రా, కోవా–50గ్రా.

**తయారీ విధానం :** స్టవ్ ఒక పాత్రను పెట్టి పాలు పోసి, పంచదార వేసి కలుపుకోవాలి. తరువాత కోవా వేసి చిన్నమంటపై ఉడికించాలి. స్టవ్‌పై నుంచి దింపి చల్లారిన తరువాత అందులో మామిడిపండు గుజ్జు వేసి బ్లెండ్ చేయాలి. ఈ మిశ్రమాన్ని కుల్ఫీ మౌల్డ్‌లో పోసుకోవాలి. 6 నుంచి 8 గంటపాటు డీప్ ఫ్రిజ్‌లో పెట్టాలి. చల్లచల్లని మ్యాంగో కుల్ఫీని సర్వ్ చేసుకోవాలి. ❑

# పిల్లల స్విమ్మింగ్ ఫూల్ శుభ్రపరుస్తున్నారా?

స్విమ్మింగ్ ఫూల్ తరహాలోనే కొంతమంది పిల్లల కోసం కిడ్డీపూల్‌ని ఉపయోగిస్తుంటారు. వేసవికాలంలో పిల్లలు వేడి నుంచి తట్టుకోవడానికి రకరకాల ఆటలు ఆడుకొని సేదతీరడానికి ఇది ఉపయోగపడుతుంది. ఈ క్రమంలో నీటిలో బ్యాక్టీరియా, పాచి పెరగకుండా ఫూల్స్ ని శుభ్రం చేయడం చాలా అవసరం. లేదంటే ఇవి పిల్లల ఆరోగ్యంపై దుష్ప్రభావాన్ని చూపుతాయి. ఫూల్ శుభ్రం చేయకపోతే అందులో ఉండే క్రిములు, బ్యాక్టీరియా, నీటిలో ఉండే పాచి, చెత్త, దోమ గుడ్లు.. మొదలైనవి పిల్లల ఆరోగ్యానికి హాని కలుగజేస్తాయి. అంతేకాకుండా చంటిపిల్లలు విసర్జించే వాటివల్ల కిడ్డీపూల్ అపరిశుభ్రంగా తయారవువుతంది. కాబట్టి పూల్‌ని క్రమ తప్పకుండా శుభ్రం చేయాలి.



**బ్లీచ్‌తో క్రిములు నాశనం ...**

కిడ్డీపూల్‌ని బ్లీచ్, బోరాక్స్‌తో శుభ్రం చేయవచ్చు. బ్లీచ్ దుస్తులపై ఉండే జిడ్డు మరకల్ని పోగొట్టి వాటిని తెల్లగా చేస్తుంది. దీన్ని బాత్‌రూమ్స్, కిచెన్‌ని కడగడానికి కూడా ఉపయోగిస్తారు. బ్లీచ్‌లో బలమైన బ్యాక్టీరిసైడల్ ధర్మాలుంటాయి. ఇవి కిడ్డీపూల్‌లో ఉండే హానికరమైన క్రిములను నాశనం చేస్తాయి. అవసరమైతే క్లోరిన్, ఆల్గేసైడ్ మొదలైనవి కలపచ్చు. ప్రతివారం కిడ్డీపూల్ శుభ్రపరచి, ఎండబెట్టి, తిరిగి నీరు నింపాలి. పెద్ద కిడ్డీపూల్స్‌ల్లో అయితే.. నీరు నింపడానికి వాటి అవసరాన్ని బట్టి ఒక పంపు, ఫిల్డర్‌ను ఏర్పాటు చేయవచ్చు. ❑



# బిడియాన్ని తగ్గించేయండిలా..

కొంత మంది పిల్లలు గడపదాటి బయటికి వెళ్లడానికి జంకుతారు. భయంతో బిగుసుకుపోతారు. ఎవరితోనైనా మాట్లాడాల్సి వస్తే బిడియం. స్కూల్లో స్టేజీపై ప్రదర్శనలంటే ఇక అంతే సంగతులు. ఈ భయాన్ని చిన్నప్పుడే పోగొట్టి ధైర్యాన్ని నింపకపోతే పెద్దయ్యాక కూఐడా ఇలానే ఉండొచ్చని హెచ్చరిస్తున్నారు నిపుణులు.



- ముందుగా పిల్లల్లోని చిన్న చిన్న భయాల్ని అర్థం చేసుకోవాలి. ఏ సమస్య వచ్చినా.. వెంట మీరున్నారనే భద్రత కల్పించాలి. ఇంట్లోవారితో, చుట్టుపక్కలవారితోనూ స్వేచ్ఛగా మాట్లాడే పరిస్థితుల్ని కల్పించాలి.
- ఏ చిన్న పని చేసినా కొందరు విమర్శిస్తూనే ఉంటారు. మీ పిల్లల విషయంలో ఆ తీరుకి దూరంగా ఉండండి. ఇలా చేయి, అలా మాట్లాడు అంటూ సలహాలు ఇచ్చేయకండి. అలానే, ఏదైనా పనిలో విఫలమైతే నీవల్ల కాదన నిరుత్సాపరచకండి. ఎందుకంటే ఆలోచనలూ, ఆచరణలకూ కొంత స్వేచ్ఛ ఇచ్చినప్పుడే వారు భయాల్ని పోగొట్టుకుని చక్కగా వ్యక్తీకరించగలరు. లేదంటే అన్నింటిపైనా నిరాసక్త పెంచుకునే ప్రమాదం ఉంది.
- పిల్లలకు సానుకూలంగా ఆలోచించడం నేర్పాలి. నేను చేయలేనేమో, నాకు రాదేమో అన్న భయాల్ని దూరం చేయడానికి వీలైనంత ఎక్కువగా సాధన చేయించాలి. తమపై తమకు నమ్మకాన్ని పెంచాలి. ఒకవేళ ఓడిపోయినా తప్పేంలేదనీ, అది మరోసారి.. విజయానికి దగ్గర చేస్తుందనీ ధైర్యాన్ని నింపాలి. ❑

**చెలి చిట్కా**

వయసు పైబడే కొద్దీ చర్మం ముడతపడుతుంది. కొంతమంది వయసు కన్నా పెద్దగా కనిపిస్తారు. కరిగించిన చాక్లెట్‌లో రెండు, మూడు చుక్కల లావెండర్ ఆయిల్, పెసరపెండి కలిపి పేస్ట్ చేసి చర్మంపై రక్తప్రసరణ జరిగేలా మసాజ్ చేయాలి. దీంతో చర్మం నిర్జీవంగా కాంతివంతంగా ఉంటుంది. ❑

# నాగమహాశయులు

శ్రీరామకృష్ణ పరమహంసకు ఎంతో సన్నితంగా వున్న వారు నాగమహాశయులు. నీన్ను గూర్చి, నిజమైన భక్తి మనిషిని ఎలా మార్చివేస్తుందో చుశావా, ఇలాంటి మరోవ్యక్తిని చూడలేం అని అంటాడు వివేకానందస్వామి. నాగమహాశయులు జీవితంలోని ఒక సంఘటనను చూద్దాం. ఒకసారి ఆయన ఎక్కడికో వెళుతున్నాడు. త్రోవప్రక్కన ఒకడు బుట్టనిండా చేపలు తెచ్చి, రండి, రండి, తాజాచేపలు, మంచిరకం చేపలు, సజీవంగా వున్న చేపలు, అని అరుస్తున్నాడు. ఆ చేపలను చూసి నాగమహాశయులకు దుఃఖం కల్గింది. ఎలాగైనా వాటిని కాపాడాలనుకొన్నాడు. ఇంకా ఎవరూ ఇతరులు వాటిని కొనకముందే గబ గబ ఆ చేపలమ్మే వ్యక్తి కడకువెళ్ళి అన్ని చేపలనూ నేనుకొంటాను. మొత్తం ఆ బుట్ట చేపల ఖరీదు ఎంతో చెప్ప వయ్యా! అన్నాడు. ఆ వ్యక్తి ఎంతో చెప్పాడు. నాగ మహాశయుడు తన జేబులోనుంచి పైకాన్ని తీసి ఆ వ్యాపారికిచ్చాడు. అంత సులభంగా అన్ని చేపలు అమ్ముడు పోయినందుకు వానికి ఎంతో సంతోషం కల్గింది. అంతకంటే ఎక్కువ సంతోషం నాగమహాశయులకు కల్గింది.



అక్కడ చుట్టూవున్న వారందరికీ ఎంతో ఆశ్చర్యం కల్గింది. ఇన్ని చేపలను కొని ఈయన ఏమి చేసుకొంటడబ్బ! అన్నిటిని తిండాడా? ఇంకా ఎక్కువ లాభానికి అమ్ముకొంటాడా? ఏమి చేస్తాడో చూద్దాం అనుకొన్నారు. నాగమహాశయులు ఆ చేపల బుట్టను తన తలపై పెట్టుకొని నడవటం మొదలుపెట్టాడు. జనులు అతని వెనకే వెళ్ళారు. నాగమహాశయులు నది దగ్గరకు వెళ్ళి బుట్టలోని చేపల్ని అన్నిటిని నదిలోకి కుమ్మరించాడు. అందరికీ అతని అమాయకత్వంచూసి నవ్వు వచ్చింది. అతన్ని హేళన చేస్తున్న వారినందరినీ చూస్తూ, వారి మధ్యలో నుంచి నాగమహాశయులు ఆనందంగా వెళ్ళి పోయారు.

ఈ సంఘటన ఒక్కటే చాలు నాగమహాశయుల హృదయం ఎలాంటిదో తెల్పటానికి. భక్తి అంటే పూజలు, పునస్కారాలు చేయటం కాదు, కరుణతో నిండిన హృదయం కల్గి ఉండటం, జ్ఞాన మంటే శ్లోకాలు వల్లించటం కాదు, ప్రాణుల న్నిటిలో పరమాత్మను దర్శించటం.

**- రాచమడుగు శ్రీనివాసులు.**

# వెజ్ కోఫ్తా బిర్యానీ

**కావలసిన పదార్థాలు :...** కోఫ్తా కోసం, పనీరు తురుము – కప్పు, ఆలుగడ్డలు, రెండు (ఉడికించినవి), అల్లం వెల్లుల్లి పేస్టు – అర స్పూను, పిచ్చి మిర్చి – ఒకటి, కారం పొడి – అర స్పూను, గరం మసాలా – అర స్పూను, శెనగ పిండి – పావు స్పూను, ఉప్పు, నూనె, నీళ్లు – తగినంత

**కర్రీ కోసం :** నెయ్యి–రెండు స్పూను, ఉల్లి – ఒకటి, అల్లం, వెల్లుల్లి పేస్టు – స్పూను, టిమాటో – ఒకటి, పెరుగు– కప్పు, పుదీనా, కొత్తిమీర తరుగు– రెండు స్పూన్లు, ఉప్పు, నీళ్లు – తగినంత.

**అన్నం కోసం :** బాస్మతి బియ్యం – కప్పున్నర , నీళ్లు – ఎనిమిది కప్పులు, బిర్యానీ ఆకులు, దాల్చిన చెక్క–రెండు, జీరా–స్పూను, లవంగాలు–అయిదు, నూనె–తగినంత, కుంకుమ పువ్వు నీళ్లు – స్పూను.

**తయారు చేసే విధానం :** బాస్మతి బియ్యాన్ని ఇరవై నిమిషాల పాటు నానబెట్టాలి. ఓ మందపాటి పాన్‌లో ఎనిమిది గ్లాసుల నీళ్లు పోసి, దాల్చిన చెక్క, బిర్యానీ ఆకులు, జీలకర్ర, లవంగాలు, యాలకులు వేసి వేడిచేయాలి. నీళ్ల వేడి కాగానే బాస్మతి బియ్యం, స్పూను నూనె వేసి బాగా కలిపి మూత పెట్టి పది నిమిషాలు ఉడికించాలి. ఓ మోస్తరు ఉడికిన బియ్యాన్ని జల్లెడ గట్టి, చల్లనీళ్లతో కడగాలి. ఓ పెద్ద పాన్‌లో నెయ్యి వేసి బిర్యానీ ఆకు, యాలకులు, దాల్చిన చెక్క, లవంగాలు, జీలకర్ర చిటపటలాడించాలి. ఇందులో ఉల్లి, మిర్చి ముక్కలు, అల్లంవెల్లుల్లి పేస్టు వేసి కలపాలి. ఉల్లి రంగు మారాక, టొమాటో ముక్కలు వేసి కాస్త మగ్గించాలి. కారం, బిర్యానీ మసాలా, ఉప్పు వేసి తక్కువ మంట మీద ఉడికించాలి. పెరుగు కూడా జత చేయాలి. పుదీనా, కొత్తిమీర తరుగు, నీళ్ల వేయాలి. కాస్త దగ్గరకి అయ్యాక కోఫ్తా బాల్స్ ని వేసి రెండు నిమిషాలు ఉడికించిస్టవ్ కట్టేయాలి. ఓ వెడల్పాటి పాన్ అడుగున పూర్తిగా కోఫ్తా కర్రీని వేసి కాస్త పక్కకు తీసిపెట్టాలి. దీని మీద ఉడికించిన బాస్మతి అన్నంవేయాలి. దీని పైన మిగిలన కోఫ్తా కర్రీవేసి ఆపై మరో పొరగా బాస్మతి అన్నం వేసి పైన పుదీనా, కొత్తిమీర, వేయించిన ఉల్లిముక్కలు, బిర్యానీ మసాలా, కుంకుమ పువ్వు నీళ్లు, ఓ అర గ్లాస్ మంచి నీళ్లు వేసి మూత పెట్టాలి. తక్కువ మంట మీద పావుగంట ఉడికిస్తే వెజ్ కోఫ్తా బిర్యానీ రెడీ. ❑



# దీంతో ఒత్తిడి దూరం..



**బరువు తగ్గాలనుకునే** వారికి చూయింగ్ గమ్ ఎంతగానో ఉపయోగపడుతుందట. ఆకలిగా ఉన్న వారు చూయింగ్‌గమ్‌ను తింటే ఆకలి చచ్చిపోతుందట. ఈ విషయం ఇటీవల నిర్వహిం చిన ఓ అధ్యయనంలో తేలింది. చూయింగ్ గమ్‌ను తినడం వల్ల ఒత్తిడి తగ్గుతుందన్న విషయం గతంలో నిర్వహిం చిన పలు పరిశోధనల్లో స్పష్టమైంది. టెన్షన్, ఆందోళన, ఒత్తిడిగా ఉన్న సయం లో చూయింగ్‌గమ్‌ను తింటే వెం టనే ఆ పరిస్థితి నుంచి బయట పడవచ్చని పరిశోధకులు అంటు న్నారు. చూయింగ్ గమ్‌లను తినడం వల్ల మెదడు పనితీరు పెరుగుతుందనీ, ఏకాగ్రతగా పనిచేస్తారని 2004లో చేసిన పరిశో ధనల్లో వెల్ల డైంది. అలాగే ఆకలిగా ఉన్న సమ యంలో చూయింగ్ గమ్‌ను తింటే ఆకలి చచ్చి పోతుందట. అందువల్ల ఆహారం తక్కువగా తీసు కుంటారు. ఫలితంగా శరీరానికి అందే క్యాలరీలు కూడా తగ్గుతాయి. దీంతో అధిక బరువు తగ్గుతారు కాకపోతే ఈ విషయం మీద ఇంకా పరిశోధనల్లో వెల్లడైంది. అలా గు ఆకలిగా ఉన్న సమయంలో చూయింగ్ గమ్ తింటే ఆకలి చచ్చిపోతుందట. అందు వల్ల ఆహారం తక్కువగా తీసుకుంటారు. ఫలితంగా శరీరానికి అందే క్యాలరీలు కూడా తగ్గుతాయి. దీంతో అధిక బరువు తగ్గుతారు.కాకపోతే ఈ విషయం మీద ఇంకా పరిశో ధనలు నిర్వహించాల్సి ఉందని పరిశోధ కులు చెబుతున్నారు. ❑

ఆట

# టెస్ట్ ర్యాంకింగ్స్‌లో నంబర్‌వన్ టీమిండియా



**న్యూఢిల్లీ:** ఐసిసి తాజాగా ప్రకటించిన టెస్ట్ ర్యాంకింగ్స్‌లో టీమిండియా నంబర్‌వన్‌స్థానంలోనిలిచింది. ఆస్ట్రేలియాను వెనక్కినెట్టిన భారత్‌అగ్రస్థానం సొంతంచేసుకుంది. మంగళవారం ఐసిసి ప్రకటించిన ర్యాంకింగ్స్ ప్రకారం రోహిత్‌సేన ఖాతాలో 121 రేటింగ్‌పాయింట్లు ఉండగా ప్యాట్‌కమిన్స్ టీమ్ 116 పాయింట్లతో రెండోస్థానానికి పడిపోయింది. ఇటీవల ముగిసిన బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీలో భారత్ 2:1 తేడాతో ఆస్ట్రేలియాపై గెలుపొందిన సంగతి తెలిసిందే. ఈ విజయంతో రోహిత్‌సేన డబ్ల్యుటిసి ఫైనల్‌కు అర్హత సాధించడంతోపాటు ఆసీస్‌ను వెనక్కినెట్టి టెస్ట్‌ల్లో నంబర్‌వన్‌గా నిలిచింది. 2021:23 వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ సైకిల్‌లో ఆస్ట్రేలియా తొలిస్థానంలో ఉండగా భారత్ రెండోస్థానంలో నిలిచింది. దీనితో వరుసగా రెండోసారి డబ్ల్యుటిసి ఫైనల్‌కు టీమిండియా అర్హత సాధించింది. తొలితి డబ్ల్యుటిసి ఫైనల్‌లో కోహ్లినాయకత్వంలోని భారత్‌న్యూజిలాండ్‌చేతిలతో ఓడిన సంగతి తెలిసిందే. జూన్ ఏడు 11 తేదీలమధ్య లండన్‌లోని ఓవల్ వేదికగా డబ్ల్యుటిసి ఫైనల్ జరగనున్నది. ఈ మ్యాచ్‌లో గెలిస్తే 2013 తర్వాత తొలిసారిగా ఐసిసిట్రోఫీని భారత్‌సొంతంచేసుకుంటుంది. తాజాగా ఐసిసి విడుదలచేసిన ర్యాంకింగ్స్‌లో టి20ల్లోనూ టీమిండియానే అగ్రస్థానంలో ఉంది. భారత్ ఖాతాలో 267 రేటింగ్ పాయింట్లు ఉండగా 2021లో టి20 ప్రపంచకప్ గెలిచిన ఇంగ్లండ్‌ఖాతాలో 259 పాయింట్లు ఉన్నాయి. ఇకవన్డేర్యాంకింగ్స్ పరంగాచూస్తే టీమిండియా మూడోస్థానంలో ఉంది. 113 పాయింట్లతో ఆస్ట్రేలియా మొదటిస్థానంలో ఉండగా రెండుమూడుస్థానాల్లో ఉన్న న్యూజిలాండ్‌భారత్ ఖాతాల్లోను 113 పాయింట్లే ఉన్నాయి. ఆటగాళ్లపరంగాచూస్తే నంబర్‌వన్ టి20 బ్యాటర్‌గా సూర్యకుమార్‌యాదవ్ ఉంటే నంబర్‌వన్ టెస్ట్ బౌలర్‌గా రవిచంద్రన్ అశ్విన్, నంబర్‌వన్ టెస్ట్ ఆల్‌రౌండర్ రవీంద్రజడేజాలున్నారు. టెస్ట్ ఆల్‌రౌండర్ల జాబితాలో జడేజా తర్వాతస్థానంలో అశ్విన్ ఉండగా నాలుగోస్థానంలో అక్షర్‌పటేల్ ఉన్నాడు. ఐసిసి టెస్ట్ బ్యాటర్ల ర్యాంకింగ్స్‌లో టాప్10లో నలుగురు ఆసీస్ ఆటగాళ్లున్నారు. లబుషానే నంబర్‌వన్‌లో ఉంటే స్టీవ్‌స్మిత్‌మూడోస్థానంలోను, ట్రావిస్ హెడ్ ఆరోస్థానంలోను, ఉస్మాన్‌ఖవాజా ఏడోస్థానంలోను ఉన్నారు. భారత్‌నుంచి రిషబ్‌పంత్‌మాత్రమే టాప్10లో ఉండగా రోహిత్ 12వ స్థానంలోను, కోహ్లి 13వ స్థానంలోను ఉన్నారు. టెస్ట్ స్పెషలిస్ట్ ఛతేశ్వర్‌పుజారా 25వ స్థానంలోను, జడేజా 39వ స్థానంలోను ఉన్నారు. రహానే 47, గిల్ 48వ స్థానాల్లో నిలిచారు.

## డేవిడ్ విల్లేకు కేదార్ జాదవ్ రీప్లేస్‌మెంట్!



**బెంగళూరు:** గాయం కారణంగా ఐపిఎల్‌నుంచి నిష్క్రమించి ఇగ్లండ్‌కు వెళ్లిపోయిన డేవిడ్ విల్లేస్థానంలో ఆర్సీబీ రీప్లేస్‌మెంట్‌గా కేదార్‌జాదవ్‌ను జట్టులోకి తీసుకుంది. టీమిండియా ఆల్‌రౌండర్ కేదార్‌జాదవ్‌ను తీసుకున్నట్లు ఆర్సీబీ ప్రకటించింది. బెంగళూరు తరపున 17 మ్యాచ్‌ల్లో కేదార్ ఆడిన అనుభవం ఉంది. 2016, 2017సీజన్‌లలో ఆర్సీబీకే ఆడాడు. 2010లో ఐపిఎల్‌లోకి అడుగుపెట్టిన కేదార్ జాదవ్ సీఎస్కే, ఢిల్లీకేపిటల్స్, కొచ్చి టస్కర్స్, సన్‌రైజర్స్ జట్లకు ఆడాడు. 2022 వేలంలో జాదవ్‌ను ఫ్రాంచైజీలు పట్టించుకోలేదు. అన్‌సోల్డ్‌గా మిగిలాడు. విల్లేస్థానంలో కేదార్‌ను ఆర్సీబీ తీసుకోవడం తెలివైన నిర్ణయం. మిడిలార్డర్ బలహీనంగా ఉన్న స్థానాన్ని కేదార్ భర్తీచేస్తాడని అంచనా.



## కోహ్లి గంభీర్‌ల వాగ్వాదానికి సిరాజ్ బీజం!

**లక్నో:** ఐపిఎల్ 16వ సీజన్‌లో లక్నోసూపర్‌జెయింట్స్ ఆర్సీబీలమధ్య జరిగిన మ్యాచ్ వార్తల్లో నిలిచింది. సోమవారం మ్యాచ్‌తర్వాత అర్ధరాత్రినుంచి కోహ్లి గంభీర్‌ల వాగ్వాదం క్రికెట్‌ను కుదిపేస్తోంది. ఏ ఇద్దరు మాట్లాడుకున్నా ఈ అంశమే ప్రస్తావనకు వస్తోంది. నవీన్ ఉల్‌హక్ కారణంగా కోహ్లి గంభీర్‌లు గొడవపడ్డారన్న సంగతి అందరికి తెలిసిందే. అయితే అసలు ఈ గొడవకు మూలకారణం వేరే ఉంది. మహ్మద్‌సిరాజ్‌పేరు ముందు బయటికి వచ్చింది. మ్యాచ్‌లో ఘర్షణ సిరాజ్‌తోనే ప్రారంభం అయింది. లక్నో బ్యాటింగ్ 17వ ఓవర్‌లో ఈపోరు ప్రారంభం అయింది. క్రీజులో అమిత్‌మిశ్రా, నవీన్‌ఉల్‌హక్‌ఉన్నారు. 16 ఓవర్లు ముగిసి ఎనిమిది వికెట్లనష్టానికి 79 పరుగులుచేసింది. 17వ ఓవర్‌వేసేందుకు మహ్మద్ సిరాజ్ వచ్చాడు. ఓవర్ తొలి ఐదు బంతుల్లో సిరాజ్ ఎనిమిది పరుగులిచ్చాడు. చివరి బంతికి ఫ్రీ హిట్ అయింది. ఫ్రీహిట్‌ను ఎదుర్కొనడంలో నవీన్ విఫలం కావడంతో అది డాట్‌బాల్ అయింది.ఆ సిరాజ్ బంతిని అందుకుని నవీన్‌వైపువిసిరాడు. అంతేకాకుండా నవీన్‌క్రీజులో ఉన్నా బంతిని వికెట్‌కి విసిరాడు. ఇక్కడే నవీన్‌సిరాజ్‌లమధ్య వాగ్వాదం జరిగింది. అసలు ఇక్కడే బీజం పడింది. తర్వాత కోహ్లిజోక్యంచేసుకోడంతో గొడవ పెద్దదయింది. మధ్యలో మిశ్రా వచ్చి కోహ్లిని శాంతిపచేసే ప్రయత్నంచేసాడు. కానీ కోహ్లి మిశ్రాపై విరుచుకుపడ్డాడు. తర్వాత అంపైర్లకు వివరిస్తుండగా కోహ్లి సహనం కోల్పోయాడు. చివరలో కోహ్లి తన షూచూపిన నవీన్‌కి చూపించాడు. తర్వాతనుంచి ఇక రాద్ధాంతం అయింది. దీన్నిబట్టి గొడవకు సూత్రధారి సిరాజ్ అని తేల్చేసారు.

## వారిద్దరికీ భారీ జరిమానా!

**లక్నో:** ఆర్సీబీ లక్నో జట్లమధ్య జరిగినమ్యాచ్‌లోచోటుచేసుకున్న ఘటనలు క్రికెట్ అభిమానులను షాక్‌కు గురిచేసాయి. ముందురోజు రాత్రి మ్యాచ్‌ముగిసాక కోహ్లి లక్నో మెంటార్ గౌతమ్ గంభీర్ మధ్య తీవ్ర వాగ్వాదంజరిగింది. మైదానంలోనే ఇద్దరూ ఘర్షణపడగా ఇరుజట్ల ఆటగాళ్లు సిబ్బంది వారిని విడదీశారు. ఘటనకుగాను కోహ్లి గంభీర్‌కు భారీ జరిమానా పడింది. ఐపిఎల్‌ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించినందుకు ఐపిఎల్ ఇద్దరికీ మ్యాచ్‌ఫీజులో 100శాతం కోతవిధించింది. ఇద్దరూ ఐపిఎల్ నియమావళి 2.21 అధికరణంకింద రెండోస్థాయి తప్పిదానికి పాల్పడ్డారని ఐపిఎల్ ఒక ప్రకటన విడుదలచేసింది. ఇదిలావుండగా లక్నో బౌలర్ నవీన్ ఉల్ హాక్‌కు కూడా జరిమానా విధించింది. లెవల్‌వన్ తప్పిదానికి పాల్పడినందుకుగాను నవీన్‌కు మ్యాచ్‌ఫీజులో 50శాతం కోతవిధించారు. అసలు మ్యాచ్‌లో కోహ్లి గంభీర్‌లమధ్య వాగ్వాదానికి కారణం ఒకటే. గతనెల 10న బెంగళూరు జట్టును సొంతగడ్డపై లక్నోజట్టు ఓడించినపుడు స్టేడియంలో బెంగళూరు ఫ్యాన్స్ వైపుచూస్తూ లక్నో మెంటర్ గంభీర్ నోటికి తాళాలు వేసుకోవాలనిసంజ్ఞలుచేసాడు. అదిమనసులోపెట్టుకున్న కోహ్లి లక్నో గడ్డపై ఎల్‌ఎస్‌జితో గెలుపు బాటలో సాగుతుండగా రెచ్చిపోయాడు. క్రునాల్‌పాండ్య అందుకున్నప్పుడు గంభీర్‌లా చేయకూడదని సూచిస్తూ ముద్దుపెడుతున్నట్లు సంజ్ఞచేసాడేకాక వికెట్‌పడ్డప్రతిసారి సంబరాలను పతాకస్థాయికి తీసుకెళ్లాడు. మ్యాచ్ ముగిసాక కోహ్లి గంభీర్‌లమధ్య తీవ్ర వాగ్వాదం జరగ్గా ఇరుజట్ల ఆటగాళ్లు సిబ్బంది వారిని విడదీసారు. అనంతరం రాహుల్‌వచ్చి కోహ్లితోమాట్లాడాడు.

## కోహ్లితో ఆఫ్గన్ క్రికెటర్ సై అంటే సై!

**ముంబయి:** విరాట్ కోహ్లితో సైఅంటే సై అంటున్న ఈ ఆఫ్ఘన్ క్రికెటర్ నిన్నమొన్నటివరకూ ఎవ్వరికీ తెలియదు. నవీన్ ఉల్ హక్ లక్నోలో జరిగిన మ్యాచ్‌లో కోహ్లితో సై అనడంతో ఇపుడు వెలుగులోకి వచ్చాడు. కోహ్లి నవీన్‌లమధ్య గ్రౌండ్‌లో రెండుసార్లు వాగ్వాదంచోటు చేసుకుంది. లక్నో బ్యాటింగ్‌చేస్తుండగా ఇన్నింగ్స్ 17వ ఓవర్‌లో తొలిసారి ఇద్దరూ ఒకరికొకరుఎదురుపడి మరోకరు సూటిగాచూసుకున్నారు. ఇన్నింగ్స్ 17వ ఓవర్‌లో తొలిసారి ఇద్దరూ ఒకరి కళ్లలోకి మరొకరు సూటిగాచూసుకున్నారు. ఆర్సీబీ గెలిచాక ఆటగాళ్లు షేక్‌హ్యాండ్ ఇచ్చుకునే టైమ్‌లో మరోసారి ఇద్దరిమధ్య గొడవజరిగింది. తర్వాత కెఎల్‌రాహుల్ కోహ్లితో మాట్లాడుతూ ఇటురా మాట్లాడదాం అని నవీన్‌ను పిలవగా ఆతడు తల అడ్డంగా ఊపుతూ వాటర్ బాటిల్‌తో అక్కడినుంచి వెళ్లిపోయాడు. మైదానం వీడిన తర్వాత నవీన్ ఇన్‌స్టాలో కోహ్లిపై సెటైర్లువేసాడు. నీకేది అర్హత ఉందో దాన్నే పొందుతావ్ అలాగే ఉంటుంది అలాగే సాగుతుంది అని నవీన్ తన స్టోరీలో రాసాడు. సలహా తీసుకోడానికి ఎదుటి వ్యక్తులను గౌరవించాలి అది నేనెప్పుడూ సిద్ధం క్రికెట్ జెంటిల్మన్‌గేమ్. ఎవరైనా మీరంతా నాకాలి కింద ఉన్నారు అక్కడే ఉంటారంటే నాగురించేకాకుండా నావాళ్లగురించి మాట్లాడుతుంటే గౌరవం ఇచ్చిపుచ్చుకోవాలని అంటూ అంతకుముందు ఇన్‌స్టాస్టోరీపెట్టినవీన్ తర్వాత డిలీట్‌చేసాడు. మరోవైపు కోహ్లి ఫ్యాన్స్ నవీన్‌పై ఆగ్రహం వ్యక్తంచేస్తూ మా అన్న చేసిన సెంచరీలంత లేదు నీ అనుభవం అంటూ పోస్టులు పెడుతున్నారు.

## మూడుసార్లు గోల్డెన్ డకౌట్ ఫిల్‌సాల్ట్‌కే సొంతం!



**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 16వ సీజన్‌లో ఢిల్లీ కేపిటల్స్‌కు ఏదీ కలిసిరావడం లేదు టాస్ గెలిచి మొదట బౌలింగ్‌ఎంచుకున్నా బ్యాటింగ్ ఎంచుకున్నా ఫలితం ప్రతికూలంగానే వస్తోంది. మంగళవారం గుజరాత్ టైటాన్స్ మ్యాచ్‌లో ఢిల్లీకేపిటల్స్‌కు అనూహ్యషాక్ తగిలింది. ఓపెనర్ ఫిల్ సాల్ట్ ఇన్నింగ్స్ తొలితి బంతికే ఔట్ అయ్యాడు. షమీ వేసిన ఇన్నింగ్స్ తొలితి ఓవర్ తొలి బంతిని కవర్స్‌దిశగా ఆడాడు. అక్కడే ఉన్న మిల్లర్ డైవ్‌చేసి అద్భుతంగా క్యాచ్‌తీసుకున్నాడు. దీనితో సాల్ట్ గోల్డెన్ డకౌట్ అయ్యాడు. ఈక్రమంలో సాల్ట్ సీజన్‌లో అత్యంత చెత్తరికార్డునమోదుచేసాడు. ఇన్నింగ్స్ తొలిబంతికే గోల్డెన్ డకౌట్ అయిన మూడో ఆటగాడిగానిలిచాడు. అంతకుముందుఎస్‌ఆర్‌హెచ్‌తోమ్యాచ్‌లో ప్రబ్‌సిమ్రన్‌సింగ్; రాజస్థాన్‌రాయల్స్‌తోమ్యాచ్‌లో కోహ్లి గోల్డెన్ డకౌట్‌గా వెనుదిరిగారు. కాగా ఫిల్‌సాల్ట్ తాను ఆడిన చివరి ఐదు మ్యాచ్‌ల్లో మూడు సార్లు గోల్డెన్‌డక్ అయ్యాడు. బంగ్లాదేశ్‌తో ఒక అంతర్జాతీయ టి20 ఒకటికాగా ఎస్‌ఆర్‌హెచ్‌తో రెండోసారి గోల్డెన్‌డక్ కాగా మూడోసారి గుజరాత్‌తోజరిగిన మ్యాచ్‌లో గోల్డెన్ డక్‌ఔట్ అయ్యాడు. ఇంత దారుణంగా ఆడుతున్నా ఆతనికి అవకాశాలెందుకుఇస్తున్నారని ఫ్యాన్స్ మండిపడుతూ ఇలాంటిప్లేయర్ మనకు అవసరమా అని పేర్కొన్నాడు.

# వాణిజ్యం

## సెన్సెక్స్, నిఫ్టీలకు ఆర్థిక ఫలితాల బూస్ట్

**లాభాల్లో ముగిసిన ఈక్విటీ మార్కెట్లు**

**ముంబై, మే 2:** స్టాక్ మార్కెట్ల కీలక సూచీలు స్వల్పలాభాలతో ముగిసాయి. నిఫ్టీ 18,150 స్థాయికి దిగువన ముగిసింది. మెటల్, ఆయిల్ అండ్ గ్యాస్, ఐటి సూచీలు ముందుకు కదిలాయి. ఫార్మా, ఎఫ్‌ఎంసిజి, రియాల్టీ స్టాక్స్ క్షీణించాయి. మార్కెట్లు ముగిసే నాటికి గణాంకాల ప్రకారం ఎస్‌అండ్‌పి బిఎస్‌ఇ సెన్సెక్స్ ఎనిమిదో సారి కూడా లాభాల్లోనే ముగిసింది. 242.27 పాయింట్లు లాభపడి 61,354.71 పాయింట్ల వద్ద స్థిరపడింది. నిఫ్టీ 50 సూచి 82.65 పాయింట్లు ఎగువన అంటే 18,147.50 పాయింట్ల వద్ద స్థిరపడింది. ఇక బిఎస్‌ఇ మిడ్‌క్యాప్ సూచి 0.74శాతం స్మాల్‌క్యాప్ సూచి 0.63శాతం క్షీణించింది. మార్కెట్ల ధోరణులు కొంత పటిష్టంగానే కనిపించాయి. బిఎస్‌ఇలో 2117 షేర్లు పెరిగితే 1515 షేర్లు క్షీణించాయి. మరో 184 కంపెనీల షేర్లు స్థిరంగా కొనసాగాయి. ఎన్‌ఎస్‌ఇలో భారత్ వోలటాలిటీ సూచి విక్స్ 8.67శాతం పెరిగి 11.90శాతానికి పెరిగింది. ఒఎన్‌జిసి 3.43శాతం పెరిగింది. ఆయిల్ ఇండియా 1.16శాతం పెరిగితే రిలయన్స్ ఇండస్ట్రీస్ 0.82శాతం పెరిగింది. ప్రభుత్వం ముడిచమురుపై టన్నుకు 4100కు తగ్గించడంతో కొంతమేర షేర్లు పెరిగాయి. ప్రభుత్వం విడ్‌ఫాల్ పన్ను పెట్రోలు, డీజిల్, ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్‌నుపూర్తిగా తొలగిస్తున్నట్లు ప్రకటించింది. ఇక బ్యాంకింగ్ రంగంలో కోటక్ మహీంద్రా బ్యాంకు 1.02శాతం క్షీణించింది. అల్ట్రాటెక్ సిమెంట్ 1.28శాతం క్షీణించింది. అదానీ గ్రీన్ ఎనర్జీ 2.78శాతం, ఎస్‌బిఐ కార్డ్స్ పేమెంట్స్ సర్వీసెస్ 1.32శాతం చొప్పున పెరిగాయి. రైల్ వికాస్ నిగమ్ 10శాతం ఎగువన స్థిరపడింది. ఐడిఎఫ్‌సి బ్యాంకు 3.65శాతం పెరిగింది. ఐడిబిఐ బ్యాంకు కూడా 0.40 శాతం చొప్పున పెరిగాయి. ఎల్‌అండ్‌టి ఫైనాన్స్ హోల్డింగ్స్ 0.24శాతం లాభపడింది. గ్లోబల్ మార్కెట్ల పరంగాచూస్తే యూరోప్ మార్కెట్లు క్షీణిస్తే ఆసియా మార్కెట్లు మంగళవారం లాభాల్లో ముగిసాయి. ఇన్వెస్టర్లు అమెరికా ఫెడ్‌రిజర్వు తాజా మానిటరీ పాలసీ సమావేశం వివరాల కోసం ఎదురుచూసారు. యూరోజోన్‌లో ద్రవ్యోల్బణం గతనెలలో ఏడు శాతంగా ఉంది.



## ఉద్యోగులకు బదులుగా కృత్రిమ మేధ: ఐబిఎం!

**ముంబై, మే 2:** ఇన్నాళ్లుగా టెక్కీలు కట్టుకున్న కలల మేడలు కూలిపోయే సమయం ఆసన్నమైనట్లు కనిపిస్తోంది. తక్కువ కాలంలో ఎక్కువ సంపాదించొచ్చుని ఈ రంగంపై యువత ఎక్కువగా ఇన్నాళ్లు మొగ్గుచూపుతూవ్వరు. కానీ ఇప్పుడు వారి కలలను ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆవిరి చేస్తోంది. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఉన్న టెక్ కంపెనీలు ఎక్కువగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగానికి మారుతున్నాయి. దీంతో సాంప్రదాయ టెక్ ఉద్యోగాలకు ఎసరు తప్పదని తెలుస్తోంది. మరోవైపు కంపెనీలు తమ ఖర్చులను తగ్గించుకునేందుకు కూడా ఈ ఆప్షన్లను ఎంచుకుంటున్నాయి. ఈ క్రమంలో అమెరికా టెక్ దిగ్గజం ఐబిఎం సంచలన నిర్ణయం తీసుకుంది. రానున్న సంవత్సరాల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో భర్తీ చేయవచ్చని భావిస్తున్న ఉద్యోగాల కోసం నియామకాలను నిలిపివేయాలని చూస్తోంది. ఈ ఉద్యోగాల నియామకాలను నిలిపివేయాలని భావిస్తున్నట్లు ఐబిఎం సిఇఒ వెల్లడించారు. ఇందులో భాగంగా హ్యూమన్ రిసోర్సెస్ వంటి బ్యాక్-ఆఫీస్ ఫంక్షన్లలో రిక్రూట్‌మెంట్స్ నిలిపివేయడం లేదా నెమ్మదిస్తాయని ఆయన వెల్లడించారు. నాన్ కస్టమర్ ఫేసింగ్ రోల్స్ కింద దాదాపు 26వేల మంది పనిచేస్తున్నట్లు సిఇఒ వెల్లడించారు. రానున్న ఐదేళ్ల కాలంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఆటోమేషన్ ద్వారా దాదాపు 7,800 ఉద్యోగాలు పోతాయని చెప్పకనే చెప్పారు. ప్రస్తుతం ఐబిఎం సంస్థ 2,60,000 మంది ఉద్యోగులను కలిగి ఉంది. గత యేడాది కంటే ఇప్పుడు టాలెంటెడ్ ఉద్యోగుల లభ్యత మార్కెట్లో సులభతరమైందని కూడా ఆయన వెల్లడించారు.



## 7% పెరిగిన ఇళ్ల ధరలు!

**న్యూఢిల్లీ, మే 2:** దేశంలోని ప్రధాన నగరాల్లో ఇళ్ల ధరలు క్రమంగా పెరుగుతున్నాయి. ముడిసరుకులు, కార్మికుల ఖర్చులు అధికం కావడం, కొవిడ్ తర్వాత ఇళ్ల కొనుగోళ్లకు ఊపందుకున్న డిమాండ్, ప్రభుత్వం ఈ యేడాది మార్చిలో ప్రభుత్వ సబ్సిడీ పథకాలను నిలిపివేయడం వంటి కారణాలతో ఈ యేడాది తొలి త్రైమాసికంలో ప్రధాన మార్కెట్లలోని ఇళ్ల ధరలు సగటున 7 శాతం పెరిగాయని ఒక నివేదిక తెలిపింది. అత్యధికంగా బెంగళూరులో ప్రాపర్టీల సగటు ధర పెరుగుదల గతేడాది కంటే 10శాతం పెరిగిందని, దీని తర్వాత పుణెలో 8శాతం, అహ్మదాబాద్‌లో 7శాతం పెరిగాయి. ఇప్పటికీ స్థిరాస్తి రంగం దీర్ఘకాలిక అత్యుత్తమ రాబడిని అందించే పెట్టుబడి సాధనంగా ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో ధరలు మరింత పెరిగే అవకాశం ఉన్నందున, పెట్టుబడిదారులు, సొంత ఇళ్లను కొనేవారు మంచి సమయంగా భావించడం వల్లే ధరలు పుంజుకుంటున్నాయని కూడా ఆ నివేదిక తెలిపింది. తాజాగా ఆర్‌బిఐ కీలక వడ్డీరేట్ల పెంపు విషయంలో విరామం తీసుక్నుప్పటికీ, ద్రవ్యోల్బణం ఆందోళనకర స్థాయిలోనే ఉంది.తదుపరి సమావేశంలో ఆర్‌బిఐ మళ్లీ వడ్డీరేట్లు పెంచవచ్చు. దానివల్ల పెరిగే రుణ ఖర్చుల కారణంగా వినియోగదారులకు గృహ రుణాలు మరింత భారం కానున్నాయి. యేడాది ప్రాతిపదికన మిగిలిన ప్రధాన నగరాలైన ఢిల్లీ-ఎన్‌సిఆర్, కోల్‌కతాల్లో సగటున 6శాతం పెరిగాయని నివేదిక పేర్కొంది.



## రూ.14 లక్షల కోట్లకు పైబడిన యుపిఐ లావాదేవీలు!

**న్యూఢిల్లీ, మే 2:** యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యుపిఐ) లావాదేవీలు ఏప్రిల్‌లో రికార్డుస్థాయిలో 890 కోట్లకు చేరాయని నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పిసిఐ) వెల్లడించింది. ఈ లావాదేవీల విలువ రూ.14.07 లక్షల కోట్లని తెలిపింది. అంతకుముందు మార్చిలో విలువపరంగా రూ.14.05 లక్షల కోట్లు, సంఖ్యాపరంగా 870 కోట్లుగా నమోదయ్యాయి. వార్షిక ప్రాతిపదికన 2022, ఏప్రిల్‌తోత పోలిస్తే లావాదేవీలు సంఖ్యాపరంగా 59శాతం, విలువ పరంగా 44శాతం పెరిగాయి. గతేడా ది ఇదే నెలలో 558 కోట్ల లావా దేవీలు జరగ్గా, విలువపరంగా రూ.9.8 లక్షల కోట్లుగా ఉన్నాయి. ఏడాది చివర్లో లావాదేవీలు ఊపందుకోవడం, ముఖ్యంగా పెట్టుబడులు, చిన్న మొత్తం కొనుగోళ్లు, ఆన్‌లైన్ చెల్లింపులు ఊపందుకోవడం వంటి అంశాలు యుపిఐ లావాదేవీల వృద్ధికి కారణమని ఎన్‌పిసిఐ వెల్లడించింది. గతంలో కంటే ఏప్రిల్ నెలలో డిజిటల్ చెల్లింపులుపెరిగినప్పటికీ, 2022 మార్చి కంటే ఐఎంపిఎస్ సేవలు స్వల్పంగా తగ్గాయి. గతేడాది మార్చిలో 49.7 కోట్ల లావాదేవీలతో రూ.5.46 లక్షల కోట్ల ఐఎంపిఎస్ చెల్లింపులు జరిగాయి. గత నెలలో 49.6 కోట్ల లావాదేవీలతో రూ.5.21 లక్షల కోట్ల ఐఎంపిఎస్ చెల్లింపులు నమోదైనట్లు ఎన్‌పిసిఐ పేర్కొంది.




## యుఎఇకి భారత్ ఎగుమతులు రూ.4 లక్షల కోట్లు!

**న్యూఢిల్లీ, మే 2:** రానున్న రోజుల్లో భారత్-యుఎఇ మధ్య వాణిజ్యం మరింత బలోపేతమవుతుందని ప్రభుత్వ ఉన్నతాధికారి తెలిపారు. యుఎఇకి భారత ఎగుమతులు 2026-27 కల్లా 31.3 బిలియన్ డాలర్ల అంటే సుమారు రూ.2.56 లక్షల కోట్ల నుంచి 50బిలియన్ డాలర్లు అంటే రూ.4.08 లక్షల కోట్లకు చేరుకుంటాయని వాణిజ్య కార్యదర్శి సునీల్ బర్త్వాల్ చెప్పారు. ఇరు దేశాల మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం ద్వారా ఇది సాధ్యమేనని ఆయన పేర్కొన్నారు. గతేడాది మే 1న వాణిజ్య ఒప్పందం అమల్లోకి వచ్చినతర్వాత భారత్, యుఎఇల మధ్య వాణిజ్యం గణనీయంగా వృద్ధి చెందిందని సునీల్ స్పష్టం చేశారు. ఈయేడాది మార్చితో ముగిసిన 2022-23 ఆర్థిక సంవత్సరంలో భారత్ నుంచి యుఎఇకి ఎగుమతులు 11.8 శాతం పెరిగి రూ.2.5 లక్షల కోట్లకు చేరుకుంది. అలాగే దిగుమతులు 18.8 శాతం వృద్ధి చెంది రూ.4.35 లక్షల కోట్లుగా నమోదయ్యాయి. 2022లో అమలైన భారత్-యుఎఇ మధ్య వాణిజ్య ఒప్పందం ఈవృద్ధిని అత్యంత ప్రభావితంచేసిందని వెల్లడించారు.

## ఆర్థిక మాంద్యం తప్పదు: ఎలాన్‌మస్క్

**వాషింగ్టన్, మే 2:** అగ్రరాజ్యం అమెరికాలో వరుస బ్యాంకుల సంక్షోభం ప్రపంచాన్ని మరింత గడ్డు పరిస్థితుల్లోకి నెట్టివేస్తుందని నిపుణులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. నిన్న, మొన్నటి వరకు ఆయా దిగ్గజ కంపెనీలు ఖర్చులు తగ్గించుకోవడానికి లేఆఫ్‌లు అంటూ ఉద్యోగులను తొలగిస్తూ మాంద్య సంకేతాలు పంపించాయి. కానీ ఇప్పుడు దాని కంటే ముందు అంతర్జాతీయంగా బ్యాంకింగ్ రంగం తీవ్ర ఒడుదుడుకులకు లోనుకానున్నట్లు కూడా సమాచారం. బిలియనీర్ ఎలాన్ మస్క్ ఆర్థిక మాంద్యం గురించి చేసిన ట్వీట్ ప్రస్తుతం వైరల్‌గా మారింది. యుఎస్ ఫెడరల్ రిజర్వ్ మరింతగా వడ్డీరెట్లు పెంచుతుండడం తీవ్రమైన మాంద్యంను ప్రేరేపిస్తుందన్నారు. అందుకు సంకేతాలు కూడా కనిపిస్తున్నాయని ట్వీట్ చేశారు. దీనిపై యుఎస్ ట్రెజరీ మాజీ సెక్రటరీ లారెన్స్ సమ్మర్ స్పందించారు. ద్రవ్యోల్బణాన్ని అరికట్టడానికి ఫడ్ ఇదే చర్యలను కొనసాగిస్తే, మందగమనం వచ్చేఅవకాశం ఉందని పేర్కొన్నారు. వచ్చే యేడాదిలోపు ఎప్పుడైనా ఈ పరిస్థితి ఎదుర్కోవచ్చని భావిస్తున్నట్లు చెప్పారు. అందుకు 70శాతం ఛాన్స్ ఉందని వెల్లడించారు. "ఫెడ్ డేటా చాలా వెనుకబడి ఉంది. తేలికపాటి మాంద్యం ఇప్పటికే కొనసాగుతోంది. ఇది కేవలం ఒక్క సిలికాన్ వ్యాలీ బ్యాంకు కుప్పకూలడంతో మాత్రమే ఆగిపోదు. పరిశ్రమ దిగ్గజం క్రెడిట్ సూయిస్ కూడా సంక్షోభంలోకి జారుకుంది. దేశవ్యాప్తంగా పరిస్థితులు వేగంగా మారిపోతున్నాయి. మరిన్ని ఆర్థిక సంస్థలకు ముందు పొంచి ఉంది. ఇంకా రేట్లను పెంచడం తీవ్ర మాంద్యాన్ని ప్రేరేపిస్తుంది. నా మాటలను గుర్తుంచుకోండి" అని సమ్మర్ ట్వీట్‌కు ప్రతిగా మస్క్ స్పందించారు. ప్రస్తుత పరిస్థితులకు సంబంధించిన డేటా కాకుండా ఇప్పటికే ముగిసిన సమాచారాన్ని ఫెడ్ వినియోగించడం సరికాదని మస్క్ అభిప్రాయపడ్డారు. రేట్ల పెంపును నిర్ణయించడానికి ఫెడ్ ఉపయోగించే లెక్కలు కూడా ఇదే తరహాలోనివి. అంటే మార్చి నుంచి వచ్చే డేటా ఆధారంగా మేలో వడ్డీ రేట్లను ఫెడ్ పెంచాలని నిర్ణయించుకుంటే, ప్రస్తుత మార్కెట్ పరిస్థితుల కంటే చాలా వెనుకబడి ఉన్నారని మస్క్ చెప్పినది నిజమే.



## ఆటోమేషన్‌తో తగ్గనున్న కొలువులు: డబ్ల్యూఇఎఫ్!

**న్యూఢిల్లీ, మే 2:** శతాబ్దానికి ఒకసారి వచ్చే మహమ్మారి, ఆటోమేషన్ వంటి పరిణామాల కారణంగా రానున్న ఉద్యోగాల తీరు గణనీయంగా మార్పులకు లోనవుతోందని ఓ నివేదిక అభిప్రాయపడింది. రాబోయే ఐదేళ్ల వరకు ఈ మార్పు కొనసాగుతుందని వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ (డబ్ల్యూఇఎఫ్) తెలిపింది. ఫ్యూచర్ ఆఫ్ జాబ్స్ రిపోర్ట్-2023 పేరుతో రూపొందించిన నివేదిక ప్రకారం, వేగంగా జరుగుతున్న ఈ మార్పుల వల్ల మొత్తం ఉద్యోగాల కల్పన తగ్గనుంది. వచ్చే ఐదేళ్లలో ప్రపంచవ్యాప్తంగా 23 శాతం ఉద్యోగాలు మారనున్నాయి. భారత్‌లో ఇది 22 శాతంగా ఉంటుందని నివేదిక వెల్లడించింది. 2023-2027 మధ్య కాలంలోసుమారు 6.9కోట్ల కొత్త ఉద్యోగాల సృష్టి జరగనుండగా, అదే సమయంలో ఇప్పుడున్న ఉద్యోగాల్లో 8.3కోట్ల ఉద్యోగాలు కనుమరుగవుతాయనిఅంచనా. ప్రధానంగా ఉద్యోగాల మార్పునకు గ్రీన్ ఎనర్జీ, ఎఐ, మెషిన్‌లెర్నింగ్, సరఫరా వ్యవస్థ స్థానికీకరణ, పర్యావరణ, సామాజిక, పాలనపరమైన అంశాలు దోహదపడనున్నాయి. మరోవైపు ద్రవ్యోల్బణం, ఆర్థిక వృద్ధి నెమ్మదించడం, సరఫరా సమస్యలు ప్రధానంగా ఉండనున్నాయి. అత్యాధునిక సాంకేతికత, డిజిటలీకరణ ద్వారా ఎఐ, మెషిన్ లెర్నింగ్, డేటా విభాగాల్లో ఉద్యోగాలకు అవకాశాలు ఎక్కువగా ఉండనున్నాయి. దీనివల్ల దీర్ఘకాలంలో ఉద్యోగాల కల్పన మరింత మెరుగ్గా ఉంటుందని నివేదిక పేర్కొంది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.